G R E A T E R H Y D E R A B A D

సాక్షి 24|7 హైదరాబాద్

సోమవారం 1-1-2018

న్యూ జోష్..

కొత్త సంవత్సరానికి సిటీలో గ్రాండ్ వెల్‌కమ్



బషీర్‌బాగ్ వద్ద న్యూ ఇయర్ సందడి

చిరాన్ ఫోర్ట్ క్లబ్‌లో డ్యాన్స్ జోరు

ఆదివారం వీకెండ్.. మంత్ ఎండ్.. ఇయర్ ఎండ్. ఇంకేముంది సిటీ హుషారెత్తింది. 2018... కొత్త సంవత్సరానికి నగరం గ్రాండ్‌గా వెల్‌కమ్ చెప్పింది. అర్ధరాత్రి వేళ.. ఆకాశమంత ఉత్సాహం వెల్లివిరిసింది. రాత్రి 12 గంటలు కావడంతోనే ఒక్కసారిగా యువతీ యువకులు కేరింతలు కొట్టారు. కొత్త సంవత్సర వేడుకలు సంబరంగా జరుపుకొన్నారు.

- వివరాలు, చిత్రాలు లోపలి పేజీల్లో ▸

- సాక్షి, సిటీబ్యూరో



చిత్తూరు జిల్లా ముదివేడులో జగన్‌తోపాటు పాదయాత్ర చేస్తున్న అభిమానులు

కష్టాలకు దూరంగా.... సంతోషాలకు దగ్గరలో...



వైఎస్.జగన్‌తో పాటు పాదయాత్ర చేస్తున్న చిన్నారులు

2014 మే నుంచి మూడున్నరేళ్లు ఆంధ్రప్రదేశ్ కష్టాల బాటలో నడిచింది. 2019 మే కల్లా సంతోషాలను దక్కించుకుంటుంది. ప్రజా సంకల్ప యాత్రలో కష్టాల కన్నీళ్లను తుడుస్తూ 2017కు ఇది చివరి అడుగు. రాబోతున్న రాజన్న రాజ్యానికి మరో అడుగు.



రామిగానివారిపల్లెలో చిన్నారికి టాటా చెబుతున్న వైఎస్.జగన్



ఎర్రసానిపల్లె శివారులో వైఎస్.జగన్‌తో కలిసి నడుస్తున్న విద్యార్థినులు

మరింత స్వచ్ఛంగా : జీహెచ్ఎంసీ కమిషనర్



సాక్షి, సిటీబ్యూరో: 2018లో హైదరాబాద్‌ను మరింత స్వచ్ఛ నగరంగా తీర్చిదిద్దేందుకు, పర్యాటక నగరంగా అభివృద్ధి చేసేందుకు, సంస్కృతీ సంప్రదాయాలకు తగిన ప్రాచుర్యం కల్పిస్తూ, అన్ని రంగాల్లోనూ సేవలు మరింత మెరుగయ్యేందుకు కృషి చేస్తాం. అందరి సహకారంతో, మరింత సరళంగా, మరింత వేగంగా పౌర సేవలందిస్తాం. ఐటీని మరింతగా వినియోగించుకొని ప్రజలకు మెరుగైన సేవలందిస్తాం. ఇంజినీరింగ్ పనుల్లో అంచనాల నుంచి బిల్లుల చెల్లింపు వరకు ఆన్‌లైన్‌ను వినియోగించుకుంటాం. రెడ్‌టేపిజం లేకుండా, పారదర్శకంగా, మరింత సమర్థవంతంగా ప్రజా సమస్యల్ని పరిష్కరిస్తాం.

ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తూ వారి సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామని గ్రేటర్ అధికారులు పేర్కొన్నారు. నూతన సంవత్సరం సందర్భంగా వారు ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. జీహెచ్ఎంసీ, జలమండలి, పోలీస్ కమిషనర్, జిల్లా కలెక్టర్ తదితరులు నూతన సంవత్సరంలో సాధించాల్సిన లక్ష్యాలను నిర్దేశించుకున్నారు.

హైదరాబాద్‌ను నంబర్ వన్‌గా తీర్చిదిద్దుదాం



సాక్షి, సిటీబ్యూరో: కొత్త సంవత్సరంలో హైదరాబాద్ జిల్లాను ఆదర్శంగా, నంబర్ వన్‌గా తీర్చిదిద్దేందుకు ప్రజలు. ఉద్యోగులు సహకరించాలని జిల్లా కలెక్టర్ యోగితా రాణా ఆకాంక్షించారు. నూతన సంవత్సరంలో మరింత సమర్థవంతమైన పాలన అందిస్తానని చెప్పారు. ప్రజలకు, ఉద్యోగులకు నూతన సంవత్సరాల శుభాకాంక్షలు తెలిపారు.

యోగితా రాణా, హైదరాబాద్ జిల్లా కలెక్టర్



నాణ్యమైన సేవలే లక్ష్యం



ఈ ఏడాది ప్రజలకు మరింత మెరుగైన, నాణ్యమైన సేవల్ని అందించడమే లక్ష్యంగా నిర్దేశించుకున్నా. ఫ్రెండ్లీ పోలీసింగ్‌కు అసలైన అర్థం పోలీసులపై ప్రజలకు నమ్మకం పెంచడం, పోలీసుల నుంచి ప్రజలకు సమర్థమైన సేవలు అందడం. ఇందులో భాగంగానే ఫిర్యాదుదారులకు బాసటగా ఉండేందుకు సెంట్రల్ మానిటరింగ్ సెల్ (సీఎంసీ) ఏర్పాటు చేశాం. ఎన్నికల సమయం దగ్గర పడుతుంటంతో నిరసనలు పెరిగే ఆస్కారాలు ఉన్నాయి. ఎలాంటి సందర్భంలోనైనా ట్రాఫిక్ సహా అన్ని కోణాల్లోనూ సామాన్యులకు వీలైనంత తక్కువ ఇబ్బందులు ఎదురయ్యేలా పటిష్ట చర్యలు తీసుకుంటాం. సాంకేతిక పరిజ్ఞానం, మానవ వనరుల్ని సద్వినియోగం చేసుకుంటూ పని చేస్తాం.

– వీవీ శ్రీనివాసరావు, నగర ఇన్‌చార్జ్ కొత్వాల్



30 లక్షల మంది దాహార్తి తీరుస్తాం



ఔటర్‌రింగ్ రోడ్డుకు లోపలున్న 190 గ్రామాల పరిధిలో 180 స్టోరేజి రిజర్వాయర్ల నిర్మాణంతోపాటు 1732 కి.మీ మార్గంలో పైపులైన్లు ఏర్పాటుచేయడం ద్వారా ఆయా గ్రామాల్లో నివిస్తున్న 30 లక్షలమంది దాహార్తిని తీరుస్తాం. ఔటర్‌చుట్టూ 48 కి.మీమార్గంలో గోదావరి రింగ్‌మెయిన్ పనులను పూర్తిచేయడం ద్వారా ఘనపూర్–పటాన్‌చెరు వరకు గోదావరి జలాల సరఫరాకు మార్గం సుగమం చేస్తాం. చారిత్రక మూసీ నదిని ప్రక్షాళన చేపట్టేందుకు నాలుగుచోట్ల భారీ మురుగు శుద్ధికేంద్రాలను నిర్మిస్తాం. మహానగరానికి మురుగు అవస్థలు లేకుండా చూసేందుకు సీవరేజి మాస్టర్‌ప్లాన్ అమలుకు శ్రీకారం చుడతాం.

దానకిశోర్, జలమండలి ఎండీ

రెండోదశ మెట్రోకు శ్రీకారం



అమీర్‌పేట్ – హైటెక్ సిటీ, ఎల్బీనగర్ – అమీర్‌పేట్, జేబీఎస్ – ఎంజీబీఎస్ మార్గంలో 36 కి.మీ. మార్గంలో మెట్రో ప్రాజెక్టును పూర్తిచేస్తాం. ప్రభుత్వ ఆదేశాల మేరకు మెట్రో రెండోదశకు శ్రీకారం చుట్టనున్నాము.

ఎన్వీఎస్‌రెడ్డి, హైదరాబాద్ మెట్రోరైలు మేనేజింగ్ డైరెక్టర్

సంగీత- నృత్య కళాశాలల్ని బలోపేతం చేస్తాం



రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సంగీత – నృత్య కళాశాలు బలోపేతం చేసేందుకు ప్రత్యేక కార్యాచరణతో ముందుకు వెళతాం. జానపద – సంగీత, నాటక , లలితకళా అకాడమీలు ఏర్పాటు చేస్తాం. పేర్ని నృత్యాన్ని ఇతర శాస్త్రీయ కళారూపాలు, యువ నాటక రంగాన్ని ప్రోత్సహించేందుకు చర్యలు తీసుకుంటాం. పైడి జయరాజ్ ప్రివ్యూ థియేటర్‌లో ఇతర దేశాల చలన చిత్రప్రదర్శనలు నిర్వహిస్తాం.

మామిడి హరికృష్ణ, భాషా సాంస్కృతిక శాఖ డైరెక్టర్

కళాకారులు సంతోషంగా ఉండాలి



2018లో కళాకారులు పూర్తిగా సంతృప్తిలో ఉండేలా చర్యలు తీసుకుంటాం. కవులు, కళాకారులు, సాహితీవేత్తలు, ప్రజలు సంతృప్తిగా జీవించేలా ప్రభుత్వ పాలన కొనసాగుతుంది. ప్రపంచ తెలుగు మహాసభల్ని మురిపించేలా చర్యలు 2018 కార్యక్రమాలు ఉంటాయి. 2018ని సాంస్కృతిక నామ సంవత్సరంగా పెట్టుకొంటున్నట్లు తెలిపారు. సంస్కృతిక సంబంధించిన వాటిని స్థిరీకరిస్తాం.

డాక్టర్ కేవీ రమణాచారి, ప్రభుత్వ సలహాదారు

ఆధునిక సౌకర్యాలతో ఉత్తమ వైద్యం




కోటి ఆశలతో..కొంగొత్త ఆశయాలతో ముందుకు సాగాలని ప్రభుత్వ ఆస్పత్రులు భావిస్తున్నాయి. గతాన్ని నెమరు వేసుకుంటూ భవిష్యత్తుకు బాటలు వేసుకుంటున్నాయి. వైద్యరంగంలో అందివచ్చిన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఎప్పటికప్పుడు అందిపుచ్చుకుంటూ మరింత మెరుగైన వైద్యసేవలు అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నాయి. 2017కు గుడ్ బై చెప్పుతూ.. కోటి ఆశలతో కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతున్నాయి. మరికొద్ది గంటల్లో కొత్త ఏడాదిలోకి అడుగుపెడుతున్న వేళ తెలంగాణ వైద్య విద్యా సంచాలకులు సహా ఉస్మానియా, గాంధీ జనరల్ ఆస్పత్రుల సూపరింటెండెంట్లు లక్ష్యాలను నిర్దేశించుకున్నారు. ఆ వివరాలు వారి మాటల్లోనే...

– సాక్షి, సిటీబ్యూరో

ఆరు మాడ్యులర్ థియేటర్ల ఏర్పాటే లక్ష్యం





కొత్త సంవత్సరంలో రోగులకు మరింత మెరుగైన వైద్యసేవలు అందించి గాంధీ ప్రతిష్టను మరింత పెంచాలని లక్ష్యంగా నిర్ణయించాం. ఇందులో భాగంగా జనవరి 20వ సంతాన సాఫల్య కేంద్రాన్ని ప్రారంభించాలని సంకల్పించాం. కాలేయ మార్పిడి చికిత్సలతో పాటు అత్యాధునిక సౌకర్యాలతో ఆరు మాడ్యులర్ ఆపరేషన్ థియేటర్లను అందుబాటులోకి తీసుకొస్తాం. గాంధీ ఆస్పత్రిని ట్రామాకేర్ నోడల్ సెంటర్‌గా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు సిద్ధం చేశాం. హార్ట్, పాంక్రి యాస్ మార్పిడి చికిత్సలు నిర్వహించేందుకు అవసరమైన వసతులను అందుబాటులోకి తెస్తాం. ఖాళీ పోస్టులను భర్తీ చేసి ఆస్పత్రిలో మానవ వనరుల కొరతను పూర్తిగా తీర్చుతాం.

– డాక్టర్ శ్రావణ్‌కుమార్, సూపరింటెండెంట్, గాంధీ ఆస్పత్రి

టీచింగ్ ఆస్పత్రుల్లో పడకల పెంపే లక్ష్యం



సిద్దిపేట మెడికల్ కాలేజీల్లో అడ్మిషన్లు ప్రారంభించాలి. నల్లగొండ, సూర్యపేట కొత్త వైద్య కళాశాలకు ఏర్పాటుకు సన్నాహాలు ప్రారంభిస్తాం. గాంధీ ఆస్పత్రిలో మరింత నాణ్యమైన వైద్యసేవలు అందించేందుకు కృషి చేస్తాం. అవయవ మార్పిడి కేంద్రంగా తీర్చిదిద్దాలని నిర్ణయించాం. 8000 పడకలను 12000 పెంచాలని నిర్ణయించాం. అదనంగా 4000 పడకలు అందుబాటులోకి వస్తాయి.

– డాక్టర్ రమేష్‌రెడ్డి, వైద్య విద్యా సంచాలకుడు

పారిశుద్ధ్యం మెరుగే ప్రథమ కర్తవ్యం



ఉస్మానియా జనరల్ ఆస్పత్రిలో క్యాజువాలిటీని పూర్తిగా ఆధునీకరించి అందుబాటులోకి తెస్తాం. రూ.8కోట్లతో అత్యాదునిక వైద్య పరికరాలు సమకూర్చాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. పారిశుద్ధ్యం మెరుగు పర్చడమే ప్రథమ కర్తవ్యం. ఓపీ, ఐపీ వార్డులు సహా అన్ని విభాగాలను పరిశుభ్రంగా ఉంచి, ఇన్‌ఫెక్షన్ రేటును తగ్గిస్తాం. సీసీ కెమెరాలను అ మర్చి, నిఘాను మరింత పటిష్టపరుస్తాం. కొత్త భవనం ప్రతిపాదనలను వేగవంతం చేస్తాం.

– డాక్టర్ నాగేందర్, సూపరింటెండెంట్, ఉస్మానియా ఆసుపత్రి



ప్రమాద రహితమే మన లక్ష్యం

రవాణా అధికారి, రహదారి భద్రతా నిపుణులు డాక్టర్ పుప్పాల శ్రీనివాస్



సాక్షి, సిటీబ్యూరో: కొత్త ఏడాది వచ్చేసింది. ప్రతి ఒక్కరూ ఏటా కొన్ని లక్ష్యాలను ఏర్పాటు చేసుకొని ముందుకెళ్తారు. జీవితంలో కెరీర్ పట్ల శ్రద్ధ ఉన్నట్లుగానే రహదారి భద్రత పట్ల కూడా ఎంతో శ్రద్ధ, రోడ్డు నిబంధనల పట్ల స్పష్టమైన అవగాహన అవసరమని చెబుతున్నారు రహదారి భద్రతా నిపుణులు, మేడ్చల్ జిల్లా రవాణా అధికారి డాక్టర్ పుప్పాల శ్రీనివాస్. హైదరాబాద్‌తో పాటు అనేక ప్రాంతాల్లో రవాణా అధికారిగా బాధ్యతలు నిర్వహిస్తూనే అమెరికా, బ్రిటన్, సింగపూర్, మలేషియా, ఫ్రాన్స్, జర్మనీ, బెల్జియం,అరబ్ఎమిరేట్స్, దుబాయ్, తదితర దేశాల్లో రోడ్డు భద్రతపై ప్రత్యేక అధ్యయనం చేశారు. సదస్సులు, చర్చాగోష్టులలో పాల్గొన్నారు. తెలంగాణ అంతటా 2018 నుంచి 2027 వరకు రోడ్డు భద్రతపై అనుసరించవలసిన వ్యూహాత్మక విధానంపై తెలంగాణ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్స్ అసోసియేషన్, రోడ్డు భద్రతా క్లబ్‌తో కలిసి ప్రత్యేక నివేదికను రూపొందించారు. ఇప్పుడు జరుగుతున్న ప్రమాదాలను కనీసం 50 శాతానికి తగ్గించేందుకు, క్రమంగా రోడ్డు ప్రమాద మృతులను సున్నాస్థాయికి తీసుకొచ్చేందుకు అనుసరించవలసిన వ్యూహాలను, అమలు చేయవలసిన కార్యాచరణను ప్రభుత్వానికి నివేదించారు. కొత్త ఏడాదిలోకి అడుగుపెడుతున్న సందర్భంగా ఆ విశేషాలు...

అప్రమత్తతే అసలు రక్ష...

మిగతా దేశాలకు, మనకు ఉన్న తేడా అవగాహన లోపమే. అమెరికా వంటి దేశాల్లో జంక్షన్‌ల వద్ద సిగ్నల్స్ లేకపోయినా, ట్రాఫిక్ పోలీసులు విధుల్లో ఉన్నా లేకున్నా 'ముందు వచ్చిన వాళ్లు ముందు వెళ్లాలనే' నిబంధన కచ్చితంగా పాటిస్తారు. కానీ ఇక్కడ అలా కాదు. ఇష్టారాజ్యంగా వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయి.

ఎన్‌ఫోర్స్‌మెంట్ ఉండాలి...

అమెరికా, బ్రిటన్ వంటి చోట్ల నిబంధనలు ఉల్లంఘిస్తే కొద్ది క్షణాల్లోనే చట్టపరమైన చర్యలను ఎదుర్కోవలసి ఉంటుంది. దీంతో సీటు బెల్టు, హెల్మెట్, నిబంధనలు అక్కడ వంద శాతం అమలవుతున్నాయి. ఇక్కడ కూడా 24 గంటల పాటు ఉండే ఎన్‌ఫోర్స్‌మెంట్ అవసరం. ఇంటలిజెంట్ ట్రాన్స్‌పోర్టు సిస్టమ్ (ఐటీఎస్)ద్వారా ఇది అమలు కావాలి. మన దగ్గర రోడ్డు భద్రతా మండలి చాలా బలహీనంగా ఉంది. స్వతంత్రంగా, సత్వరమే చర్యలు చేపట్టేవిధంగా అన్ని విభాగాల సమన్వయంతో పని చేసే స్వతంత్ర రోడ్డు భద్రతా వ్యవస్థను తక్షణమే ఏర్పాటు చేయాలి.

సామాజిక ఉద్యమం...

రోడ్డు భద్రత ఒక సామాజిక ఉద్యమం. వ్యక్తులు, వ్యవస్థలు, స్వచ్ఛంద సంస్థలు, విద్యాసంస్థలు అందరూ సమిష్టిగా నిర్వహించవలసిన బాధ్యత. స్కూల్‌స్థాయి నుంచే రోడ్డు భద్రతా నిబంధనల పట్ల అవగాహన కల్పిస్తే ప్రమాదాలు తగ్గుముఖం పడుతాయి.

తెలంగాణ ప్రజల బతుకులు మారాలి

మంత్రి ఈటల రాజేందర్

మేడ్చల్‌రూరల్: కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో ప్రజల బతుకులు మారాలని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి ఈటల రాజేందర్ అన్నారు. ఆదివారం మేడ్చల్ మండలం పూడూర్ గ్రామంలో రూ.10 లక్షల ఎంపీ నిధులతో నిర్మిస్తున్న ముదిరాజ్ సంఘ భవనానికి మల్కాజిగిరి ఎంపీ మల్లారెడ్డి, మేడ్చల్ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డిలతో కలిసి మంత్రి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజలకు నూతన సంవత్సర కానుకగా వ్యవసాయానికి 24గంటల నాణ్యమైన కరెంట్‌ను అందిస్తున్నామన్నారు. బీడువారిన భూములన్నీ కాళేశ్వరం ప్రాజెక్టు నీటితో సస్యశ్యామలం అయ్యే పరిస్థితులు దగ్గరలోనే ఉన్నాయని చెప్పారు. ప్రజలు తమ శ్రమను, చెమటను గుళ్లూ గోపురాల కోసం ఖర్చు చేయవద్దని మంత్రి సూచించారు. గ్రామ దేవతల గుళ్లు కట్టుకోవడానికి ప్రభుత్వం రూ.12లక్షలు ఇవ్వనుందని తెలిపారు. ముదిరాజ్ సంఘం భవనానికి ఎంపీ రూ.10లక్షలు ఇవ్వడం సంతోషకరమని, ఇంకా నిధులు అవసరమైతే తాను, ఎమ్మెల్యే ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. అనంతరం ఎంపీ మల్లారెడ్డి, ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డిలు ప్రసంగించారు. ఎంపీపీలు విజయలక్ష్మి, చంద్రశేఖర్ యాదవ్, జెడ్పీటీసీ శైలజ, జిల్లా గ్రంథాలయాల చైర్మన్ భాస్కర్‌యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ సత్యనారాయణ, సర్పంచ్ స్రవంతి వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి ఈటల రాజేందర్

ఎలక్ట్రో హోమియోపతి ఉత్తమం

నాంపల్లి: ఎలక్ట్రో హోమియోపతి వైద్యంలో ఎటువంటి దుష్ఫలితాలు ఉండవని తెలంగాణ ఎలక్ట్రో హోమియోపతి కౌన్సిల్ అధ్యక్షులు డాక్టర్ చెమన్ సింగ్ అన్నారు. ఆదివారం నాంపల్లి పబ్లిక్‌గార్డెన్స్‌లోని తెలుగు విశ్వవిద్యాలయంలోని కళా మందిరం ఆడిటోరియంలోఎలక్ట్రో హోమియో వైద్యుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ చెమన్ సింగ్ మాట్లాడుతూ... ఎలక్ట్రో హోమియో వైద్యం అనేక రోగాలకు విముక్తిని కల్పిస్తుందన్నారు. దేశంలో ఈ వైద్యంపై ఎలాంటి నిషేధం లేదన్నారు. త్వరలోనే ప్రభుత్వం నుంచి ఈ వైద్యానికి పూర్తిస్థాయి గుర్తింపు ఇవ్వడానికి సన్నాహాలు చేస్తోందని చెప్పారు. ఢిల్లీలో జనవరి 9న ఎక్స్‌ఫర్ట్ కమిటీ ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ఎలక్ట్రో హోమియోపతిని విస్తృత పరచడానికి వైద్యుల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం నుంచి తోడ్పాటును కోరనున్నట్లు పేర్కొన్నారు. కౌన్సిల్ కార్యదర్శి డాక్టర్ పి.ఎస్.సాగర్, డాక్టర్ యాదగిరి, డాక్టర్ శ్రీహరి, డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సబ్‌ప్లాన్ నిధుల గోల్‌మాల్‌పై సీబీఐ విచారణ జరిపించాలి

సుందరయ్యవిజ్ఞానకేంద్రం:

ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధుల గోల్‌మాల్‌పై సీబీఐతో సమగ్ర విచారణ జరిపించాలని దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షుడు వడ్లమూరి కృష్ణ స్వరూప్ డిమాండ్ చేశారు. ఆదివారం సాయంత్రం బాగ్‌లింగంపల్లిలో విలేకరులతో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో 3 ఏళ్ల కాలంలో రూ.22 వేల కోట్ల సబ్‌ప్లాన్ నిధులను మంత్రి వర్గం దారి మళ్లించిందని, టీఆర్ఎస్ నిర్వహించే బహిరంగ సభలు, మిషన్ కాకతీయ, భగీరథ పనులు, ప్రపంచ తెలుగు మహాసభలు, బతుకమ్మ కార్యక్రమాలకు దళితుల నిధులను ప్రభుత్వం వాడుకుందని ఆరోపించారు. ఈ విషయంపై దళిత ప్రజాప్రతినిధులు నోరు మెదపకుండా కేసీఆర్‌కు రాజకీయ పాలేర్లుగా మారి ద్రోహం చేస్తున్నారని విమర్శించారు. 6 నెలలకోసారి సీఎం అధ్యక్షతన జరగాల్సిన సబ్‌ప్లాన్ మానిటరింగ్ ఎందుకు జరగటం లేదని ప్రశ్నించారు. నిధుల ఖర్చుపై శ్వేతపత్రం విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సమావేశంలో ఆ పార్టీ తెలంగాణ కార్యదర్శి వడ్డి శ్రీనివాసరావు, చేపూరి రాజు తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో మహాయజ్ఞం

మేడ్చల్ రూరల్: మండలంలోని కండ్లకోయ పరిధిలోని సాయిగీతా ఆశ్రమంలో ఆదివారం సర్వదోష నివారణ మహాయజ్ఞం (సామూహికంగా కొబ్బరికాయలు కొట్టే కార్యక్రమం) భక్తి శ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. వేలాదిగా తరలివచ్చిన భక్తులకు సాయికుమార్ బాబా దివ్య సందేశం అందించారు. ఈ సందర్భంగా సాయికుమార్ బాబా మాట్లాడుతూ.. కొబ్బరికాయను ప్రతి ఒక్కరూ కొడతారు కానీ దాని విశిష్టత తెలిపేందుకే తాను సామూహిక కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆశ్రమంలోని 540 వృక్షాల మధ్య టెంకాయలు కొట్టడంతో కల్పవృక్ష ఫలం అందుతుందని, మనిషిలో ఉన్న భారాలు మాయమై ఫలాలు సిద్ధిస్తాయని వివరించారు. అనంతరం భక్తులు సామూహికంగా కొబ్బరికాయలు కొట్టారు. మంగళహారతులు ఇచ్చారు.

పాల్గొన్న ఎంపీలు దత్తాత్రేయ, మల్లారెడ్డి..

సర్వదోష నివారణ మహాయజ్ఞంలో ఎంపీలు బండారు దత్తాత్రేయ, మల్లారెడ్డి, ముదిరాజ్ సంఘం రాష్ట్ర నాయకులు చినంగి వెంకటేశం, టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, కండ్లకోయ సర్పంచ్ నరేందర్‌రెడ్డి తదితర ప్రముఖులు టెంకాయలు కొట్టారు.



భక్తులకు దివ్య సందేశం ఇస్తున్న సాయికుమార్ బాబా, చిత్రంలో దత్తాత్రేయ

వైభవంగా ప్రకాశ్ ఉత్సవ్



కంటోన్మెంట్ : సిక్కుల చివరి, పదో మతగురువు గురుగోవింద్ సింగ్ జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని సికింద్రాబాద్ కీస్ హైస్కూలు ప్రాంగణంలో నిర్వహించిన ప్రకాశ్ ఉత్సవ్ వైభవంగా ముగిసింది. వేలాది మంది సిక్కులు గీతాలాపనలు, ప్రార్థనలు చేశారు. విశాల్ దివాన్ పేరిట నిర్వహించిన ర్యాలీ శోభాయమానంగా సాగింది. ఈ సందర్భంగా భక్తులకు గురు కా లంగర్ ఆధ్వర్యంలో ఉచిత భోజనాలు అందించారు. ప్రముఖ కథాకార్ గియాని రంజిత్ సింగ్, రాగీ జాత భాయి అర్జన్ సింగ్ వంటి ప్రముఖుల కీర్తనలు అలరించాయి. గురుద్వారా సాహెబ్ సికింద్రాబాద్ (జీఎస్ఎస్) ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ఉత్సవాల్లో జీఎస్ఎస్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్ బల్దేవ్ సింగ్‌భగ్గా, ఎస్. అవతార్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా అయ్యప్ప మహాపడి పూజ

హాజరైన సినీ నటుడు సుమన్

గౌతంనగర్: మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని సంజయ్ నగర్‌లో మేకల రాము యాదవ్ నివాసంలో శనివారం రాత్రి కన్నెస్వామి అయ్యప్ప మహాపడి పూజ భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి సినీ నటులు సుమన్, శ్రీధర్, కపిల్‌రాజ్‌లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ దైవ చింతనతో మెలగాలన్నారు. ఆధ్యాత్మిక భావంతో జీవించాలన్నారు. ఈ సందర్భంగా గుడివాడ భక్త బృందం ఆధ్వర్యంలో ఆలపించిన అయ్యప్ప భక్తి గీతాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో కార్పొరేటర్ శిరీషారెడ్డి, టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నక్క ప్రభాకర్‌గౌడ్, వికే. మహేష్‌లతోపాటు సుమారు 8 వేల మంది అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.



పూజలు చేస్తున్న సుమన్, శ్రీధర్, కపిల్‌రాజ్



■ Ph.D. Admissions @ Career Point, Entrance Exam on 7th Jan 2018, Contact # 222, Down Town Mall, Lakidikapul, Besides Lotus Hospital, Hyderabad, call 8179947056. [KA-8786]

COACHING

■ ఆర్మీ, AOC, Ammunition డిపోలో సివిల్ జాబ్స్ - 1000 Post, SSC CHSL - 4000 Post, SI/ Constable Coaching ఇవ్వబడును. సర్దార్ పటేల్ డిఫెన్స్ అకాడమీ. 8374029739. [H-694893]



ARCHITECTS & ENGINEERS

■ HMDA/ GHMC/ DTCP... Building Plans & Designs, Layout Permis sions, online Submissions/ Appro vals, LRS/ BRS, TS-IPASS. 90307 45554. [H-695914]

FLAT FOR SALE

■ విజయవాడ, బెంజిసర్కిల్‌కి 5 కి.మీ. దూరంలో 2 B/R ఫ్లాట్స్ అతి తక్కువ ధర లో లిఫ్ట్, కారు పార్కింగ్, అన్ని సౌకర్యాల తో అమ్మకం. సంప్ర ✆ 92464 60822 [B-717]

■ Flat for Immediate Sale Amogha Apartment, Brahmanwadi, Double Bed room, 3rd Floor, 1154 Sq.Ft, 24 hrs Water, Backup 2 min Walkable Distance to Begumpet Rail & Metro Railway Station. Rs.37 Lakhs. 9848456780/ 9701456780 [H-684015]

HOUSE FOR SALE

■ INDP. 30 L & Duplex హౌస్ HMDA హయత్‌నగర్ హైవే గేటెడ్ కమ్యూనిటీ అన్ని వసతులు లోన్స్ భీమ్ రెడ్డి. 8885060741, 8885060742. [HA-17067]

LAND FOR SALE

■ 6 ఎకరాల ల్యాండ్. ఫ్రీ జోన్, 20km దూరంలో శంషాబాద్, మెయిన్‌రోడ్ @ హైతాబాద్ Village, 24 Lakhs, 1 ఎకరం. ఫోన్: 9959343172/8686556636 [HA-4298]

PLOT FOR SALE

■ వరంగల్ హైవే ఫేసింగ్ L.P.No. 96/2016 గేటెడ్ లే-అవుట్‌లో బ్యాంక్‌లోన్ సదుపాయంతో ఇండ్ల స్థలాలు. సంప్ర: 7702113618 [HA-749]

■ రాజేంద్రనగర్ రింగ్‌రోడ్ (హిమయత్ సాగర్)కు 24 మినిట్స్ డ్రైవ్‌లో మరియు శంషాబాద్ టౌన్ (బస్ స్టాండ్)కు 20 మినిట్స్ డ్రైవ్‌లో లోకల్ బస్సుల సౌకర్యంతో ఇండ్లకు దగ్గరలో రెసిడెన్షియల్ ప్లాట్స్ కలవు. 100 గజాలు-1,50,000/- (EMI- కలదు) స్పాట్ రిజి॥ సైట్ విజిట్ ఫ్రీ. డైరెక్ట్ కంపెనీ ఆఫర్. Maathrubhoomi Housing Pvt. Ltd. ఫోన్: 8374445619. [HA-0085]

■ Adibatla HMDA అప్రూవ్ All డెవలప్డ్ ప్లాట్లు Near TCS, CTS, TATA ఏరోస్పేస్, BDL, Exit no-12, వండర్‌లా. 9618882020. [HA-921]

■ భువనగిరి బైపాస్‌కి 1/2 KM చేరువలో నీలగిరి థియేటర్ ప్రక్కన Prime లోకేషన్ లో HMDA అప్రూవ్ లే-అవుట్ నందు బ్యాంక్ లోన్ సదుపాయంతో ప్లాట్లు. ఫోన్: 9396882299, 9177151699. [HA-728]

■ అప్పా జంక్షన్ @ చిలుకూరు విలేజ్ ప్రక్కన 200 ఎకరాలు వెంచర్‌లో 80/40 Ft. 10 సం॥ల మామిడి మొక్కలు రిసార్ట్‌తో ఫామ్ ప్లాట్స్ కలవు. 9642366789. [HA-1752]

■ ఇల్లు కట్టుకోవడానికి 60గ॥. 69 వేలకే Nr. ఎయిర్‌పోర్ట్ @ షాద్‌నగర్, Nr. సువర్ణభూమి 70% కే. రిజి॥ & మిగతా లోన్. ఫోన్: 9542877779. [HA-729]

■ యాదాద్రి, సురేంద్రపురి వెనుక 1 KM, యాదాద్రి టెంపుల్‌కి 2KM, యాదాద్రి MMTS కి 1KM & WGL హైవేకి 0.5 KM గే॥ కమ్యూ॥ ప్లాట్స్ గ॥ రూ. 3999/- ఫిక్స్. 9949973873. [HA-695200]

■ గృహ నిర్మాణానికి అనుకూలం 100 గ॥ 99 వేలకే Nr. ఎయిర్‌పోర్ట్ @ షాద్‌నగర్ 50% కే. రిజి॥ & 50% వాయిదాలు, ఆఫర్ 10 కస్టమర్లకు. ఫోన్: 9542967615. [HA-730]

■ గండి మైసమ్మ 'X' రోడ్ వద్ద, ORR లోపల న్యూ HMDA అప్రూవ్ వెంచర్‌లో ఇంటి స్థలాలు with LP No: 0046/HMDA/ 2017. చ॥గ॥ రూ. 13,700/- లకే. బ్యాంక్ లోన్స్ & స్పాట్ రిజి॥. 9951381533. [H-695754]

■ ఆంధ్ర రాజధానికి వెళ్లే రోడ్డులో ప్రముఖ ప్రాజెక్టు ప్రక్కన అభివృద్ధి చెందుతున్న ప్రాంతంలో తక్కువ ధరలో ప్లాట్స్ చ॥గ॥ 3900/-, 2,900/- Hyd నుండి కారు సైట్ ట్రిప్ కలదు. ఫోన్: 8465024607 [HA-15069]

■ శంషాబాద్‌కు దగ్గర 200 చ॥గ॥ ప్లాటు 3,00,000/- మాత్రమే. EMI 30X7000 RTC Bus రోడ్ ఫేసింగ్ డైరెక్ట్ కంపెనీ ఆఫర్ M.S.ఎస్టేట్. ఫోన్: 9949190981. [HA-5447]

■ షాద్‌నగర్ టౌన్‌లో 100 గజాలు 1,50,000/- మాత్రమే, (నెలకు 5 వేలు EMI) ఫ్రీ రిజి॥ & సైట్ విజిట్ ఫ్రీ. Maathrubhoomi Housing Pvt. Ltd. ఫోన్: 8185936389. [H-684301]

■ శంషాబాద్ దగ్గరలో 100 చ॥గ॥ 1,25,000/- మాత్రమే గేటెడ్ కమ్యూనిటీ క్లియర్ టైటిల్ స్పాట్ రిజిస్ట్రేషన్ సెక్యూరిటీ EMI కలదు. ఫోన్: 8340900084. [HA-10506]

■ HMDA లేఅవుట్‌లో ప్లాట్స్ కోసం చూస్తున్నారా? అయితే HMDA గేటెడ్ కమ్యూనిటీ వెంచర్‌లో 200 ఇండ్ల మధ్యలో ఓపెన్ ప్లాట్స్ భానూర్ @ కొల్లూర్. ఫోన్: 9963100200. [HA-2099]

■ విజయవాడ, బెంజిసర్కిల్‌కి కేవలం 6 కి.మీ. దూరంలో అవనిగడ్డ బైపాస్ రోడ్, ఇన్నర్ రింగ్ రోడ్ దగ్గర ప్లాట్లు. చ॥గ॥ రూ. 4900/-, 7900/- మీ సొంతం. ✆ 95057 22843 [B-715]

■ నూతన రాజధాని, కంచికచర్ల దగ్గరలో NH-9, బి.టి. రోడ్ ప్రక్కన, AP CRDA No. 74/2016 అప్రూవల్ ప్లాట్స్, చ॥గ॥ రూ. 1900/-, 2900/-,4500/-,6500. ✆ 96031 45395 [B-713]

■ HMDA Plots @ PATI / Kolluru, 12 Mnts. Drive from Gachibowli Finacial Dist. on ORR Growth Corridor, Bank Loan Avail. Call for Free Site Visit: 9014598369 [HA-722]

■ Development / DFBOT/ BOT 1500 Sq.Yds. Nr. Tarnaka, Mettuguda Residential Area, 2 Side Road N/E Facing for Financially Sound Developers 2 Cr R/Adv. Brokers Excuse. Ph: 9885721035. [HA-51387]

TO-LET

■ Well Equiped Designed Ready to Start Play School at D.K.Reddy Ameerpet is for lease/Rent. Cont: 9985187777, 6281122497 [H-696446]

WANTED

■ స్థలములు కావలెను. Wanted Lands సంప్ర॥ 7060155247, 8449459755 [G-607]



AGRICULTURE

■ తలకొండపల్లి మండలం, గ్రామం, రంగారెడ్డి జిల్లా 9 ఎకరాల వ్యవసాయ భూమికి నీళ్ళ వసతి కలదు, అమ్మకము కలదు. సంప్ర: 9030378044 [H-694888]

ASTROLOGY

■ BABA JALAL SHAH వ్యాపార నష్టం, ఉద్యోగం, సంతానం, విద్య, విదేశీయానం, స్త్రీ/పురుషుల ఏ విధమైన సమస్యలు ఉన్నా వెంటనే పరిష్కారం. ఫోన్: 8968738377. [HA-6635]

FOR SALE

■ LED టీవీలు కొనబడును. శంషాబాద్ వద్ద 200Syd స్థలం గృహనిర్మాణానికి కలదు. వెంటనే అమ్మబడును. గజం: 2800 రూ. Ph: 8074924327, 7095770956. [H-695586]

■ మెట్రో ఎలక్ట్రానిక్స్ LED, LCD, TV'S, I Phones, Smart Phones, Fridges Brand New తక్కువ % తో కొనబడును. అమ్మబడును. ఫోన్: 8885588055 [H-695815]

■ రుద్ర ఎలక్ట్రానిక్స్. LED, LCD, TV'S, Smart Phones, Laptops, AC, Fridge Brand New అమ్మబడును, కొనబడు ను. Ph:9642592872, 8008833050 [H-695923]

BUSINESS SERVICE



BUSINESS OFFER

■ మీ బంగారం బ్యాంకుల్లో గాని ఏ ఇతర సంస్థల్లో ఉన్నా మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. ఫోన్: 9550961658. [H-695763]

■ నిరుద్యోగులకు శుభవార్త! మీ సామర్థ్యం మీద మీకు నమ్మకం ఉందా Eazy Spot.com App. Lising ద్వారా డబ్బు సంపాదించుకునే అవకాశం కొరకు సంప్ర: 9100889946, 9100889947. [H-694894]

■ బ్యాంకులు/ సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి. ఫోన్: 9885888335. [H-695765]

■ మీ బంగారం తాకట్టు ఉన్నవో మా డబ్బు తో విడిపించి తిరిగి డబ్బు సదుపాయం కలదు & ఈ రోజు ఉన్న ఆన్‌లైన్ ధరకు కొనబడును. వెంటనే డబ్బు చెల్లించబడును. ఫోన్: 9133914499, 9133914455. [H-684204]

■ సువర్ణావకాశం: తాకట్టులో ఉన్న మీ పాత బంగారు నగలు మా డబ్బుతో విడిపించి అధిక ధర చెల్లించబడును. DSNR. ఫోన్: 9550075465. [H-695322]

■ బ్యాంకుల్లో / సంస్థల నుండి తాకట్టు లో ఉన్న మీ బంగారాన్ని విడిపించి మార్కెట్ ధరకు కొనబడును సంప్ర దించండి. ఫోన్:8501962695 [H-695920]

■ అగర్‌బత్తి/ ప్లొరిదా/ టికిలీ ప్యాకింగ్ చేస్తూ రోజూ అధిక ఆదాయం స్త్రీ/పు॥ సంపా దించుకోవచ్చు. (హోం డెలివరి), దస్తీ నాంపల్లి. 9030444383, 9704086431. [H-695517]

■ ప్రముఖ భారతీయ కంపెనీలో పార్ట్/ ఫుల్‌టైం పెట్టుబడి లేని అద్భుత వ్యాపార అవకాశం. నో సేల్స్, నో టార్గెట్స్, నో క్వాలిఫికేషన్స్. Age: 21+. Cell: 9849078221, 9160758570, 9392185310. [W-688260]

■ మీ బంగారం బ్యాంకుల్లో గాని, ఏ ఇతర షాప్స్ ఏ ఇతర ఫైనాన్స్‌లలో తాకట్టులో ఉన్నా మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. ఫోన్: 8008244760. [HA-51445]

CHITS & DEPOSITS

■ కపిల్ చిట్స్‌లో 1 నుండి 25 లక్షల వరకు న్యూ చిట్స్ కలవు మరియు పెండింగ్ చిట్స్ ఇప్పించబడును & Open Plots కలవు. సంప్ర: ఉపేందర్‌రెడ్డి-9705713305 [H-684402]

■ మీరు చిట్స్ వేయాలనుకుంటున్నారా? గవర్నమెంట్ షూరిటీ లేకుండా చీటి ఇవ్వబడును. ఓపెన్ యాక్షన్ మా వద్ద 1 లక్ష నుండి 5 లక్షల చీట్స్ కలవు. ఫోన్: 8121109109, 9848323439. [H-684452]

■ కపిల్ & శ్రీరామ చిట్స్ 1L-50L వరకు చిట్స్. న్యూ & వేకెంట్ చిట్స్. 5L-50L వరకు వేసిన వారికి 2,000/- వర్త్ గిఫ్ట్ కలదు. బిజినెస్ & మార్టిగేజ్ లోన్స్. 9948208005/8523823075 [H-695245]

CHANGE OF NAME

■ I, MAHJABEEN W/o. MOHAMMED ABDUL NADEEM, R/o. 9-5-20 Anjaiah Nagar, Monovikas Nagar Post, Old Bowenpally, Secunderabad, Hydera bad-09. have changed my name to MAHJABEEN SULTANA. [HA-11013]

LOST

■ I, Hereby inform all that my Land Registration Documents No.150/2007, link Documents No.9644/2004, 10294/2004 of Sub Registrar, Champapet, Ranga Reddy District is Missing/ Lost. If found Please Contact A.Narendar Reddy. 8179929277 [HA-51442]

■ I, Hereby inform all that my Land Registration Documents No.1121/1982, of SRO Jadcherla, Mahboobnagar District and link Documents No.386/1979, 385/1979, 399/1979 of SRO Shadnagar, Ranga Reddy District is Lost. If found Please Contact A.Rukmanga Reddy. 9989632010. [HA-51441]

TOURS & TRAVELS

■ మార్చి 8 కర్ణాటక యాత్ర- 7500/-, ఏప్రిల్ 6 నేపాల్ టూర్ -12,500/-, మే 24 కేరళ యాత్ర - 7,900/-, జూన్ 11-రామేశ్వరం యాత్ర - 6,800. వసతి+ భోజనం. 7702108471, 9440734701. [HA-6638]

■ జనవరి 19న గోవానిటీ+కర్ణాటక 20క్షేత్రాల ACయాత్ర, జనవరి30న శిరిడీ+5జ్యోతిర్లింగా లతో 21క్షేత్రాల యాత్ర, ఫిబ్రవరి8న రామేశ్వరం+30క్షేత్రాలు లక్ష్మీటూర్స్ 98662 46466 [B-579398]



■ ఎలక్ట్రీషియన్స్ (ITI), ప్లంబర్స్, ఎలక్ట్రికల్ సూపర్ వైజర్స్ మరియు హౌస్ కీపింగ్, సూపర్ వైజర్స్ వెంటనే కావలెను. ఫోన్: 9885656245, 8886001793, 42206245 [H-695819]

■ ఇంట్లో ఉంటూ వృద్ధుల, రోగుల సేవ చేయుటకు మరియు పిల్లల పోషణకు స్త్రీ/ పురుషులు కావలెను. మంచి జీతం+ భోజనం+ వసతి ఉచితం. సంప్ర: 8367662301. [H-695432]

■ సెక్యూరిటీ, సూపర్‌వైజర్స్, గార్డ్స్ కావలెను. పనిచేయు స్థలము, సికింద్రాబాద్, హైటెక్ సిటీ, సాఫ్ట్‌వేర్ కంపెనీలో 8 Hrs. Duty, 26 Days. 9701900766, 7799709746. [HA-4651]

■ ఇంట్లోఉండి ఇంటిపని వంటపని చేయుటకు & చిన్న పిల్లలను చూసుకొనుటకు ఆడపనిమనిషి కావలెను. జీతం: 7వే-8వేలు ఇంటర్వ్యూ ఉన్న రామంతపూర్‌కు వచ్చి కాల్ చెయ్యండి. Ph: 9010000536, 9700833449. [H-695099]

■ ఉద్యోగ అవకాశం. ప్రముఖ కంపెనీలో Job చేయుటకు యువకులు కావలెను. ఫిక్స్‌డ్ సాలరీ 12,000/- + ఇన్సెంటివ్స్ (నో టార్గెట్) Q: 10th/ఇంటర్/డిగ్రీ పాస్/ఫెయిల్. కన్సల్టెన్సీ కాదు. A: 18-30, ప్రెషర్స్‌కు 2 నెలలు ట్రైనింగ్ ఇచ్చి ఫిక్స్‌డ్ సాలరీ ఇవ్వబడును. Ph: 7893393129. [H-695096]

■ కొండాపూర్ ప్రముఖ హోటల్‌లో టిఫిన్ సెంటర్‌లో Aged క్యాషియర్స్, అనుభవంగల సూ॥వైజర్, Valet Parking డ్రైవర్స్, Tata AC డ్రైవర్స్, స్టీవార్డ్స్, స్టాఫ్ బాయ్స్, Lady రిసెప్షనిస్ట్ కావలెను. 9666934949 [H-684202]

■ TV 24x7 TV ఛానల్‌లో యాంకర్స్, న్యూస్ రీడర్స్, రిపోర్టర్స్, వీడియో ఎడిటర్స్ కావలెను. 30 రోజుల ట్రైనింగ్ 100% జాబ్. ఫోన్: 8978315155, 9553308421. [H-684203]

■ Hand Writing వర్క్‌చేయుటకు స్త్రీ/పు॥ కావలెను. మీ పూర్తి Details Type చేయండి. మంచి జీతం కలదు. ఫోన్: 9492827042. [H-695368]

■ UBER Bike Taxi : మీ 2 వీలర్‌ని ట్యాక్సీగా నడుపుతూ గంటకి రూ. 100/- సంపాదించండి. వెంటనే 040-39594004 పై కాల్ చేయండి. [H-679934]

■ హైదరాబాద్‌లోని 5 స్టార్ హోటల్స్ పనిచేయుటకు క్యాటరింగ్ బాయ్స్ కావలెను. డైలీ పేమెంట్, పార్ట్ టైం ఫుల్ టైం. (31st డబుల్ పేమెంట్) మంత్లీ జీ: 15,000/-. రూం+ మీల్స్ ఫ్రీ. 8885200700. [H-695250]

■ MNC బ్యాంక్స్ DSA & BPO లలో M/F స్టాఫ్ కావలెను. Q:10th to PG, జీ॥16K to 20K+ Inc. అన్ని ఏరియాలకు కావలెను. 9000734626, 9951312464. [H-695764]

■ అన్వేషి టీవి ఛానెల్‌కు కెమెరామెన్స్, యాంకర్స్, రిపోర్టర్స్, న్యూస్ రీడర్స్, వీడియో ఎడిటర్స్, మార్కెటింగ్ & క్యాష్ కలెక్షన్ బాయ్స్, (with Bike)/ డ్రైవర్స్, హెల్పర్స్. జీ: 8-20,000/- + కమీషన్. ఫోన్: 9966864077. [H-684257]

■ మల్టీప్లెక్స్, షాపింగ్ మాల్స్‌లో సేల్స్ బాయ్స్ & Ltd. కంపెనీలో పనిచేయుటకు హెల్పర్స్, సూపర్ వైజర్స్, ప్యాకింగ్ బాయ్స్ కా॥. జీ: 9-16వేలు, ఫ్రీ రూం, మీల్స్, ESI, PF. ఫోన్:7993971744. [HA-17064]

■ L.B. నగర్‌లో మా సంస్థలో పనిచేయుటకు ఆసక్తిగల మహిళా అభ్యర్థులు కావలెను. వ: 18-40సం॥, Q: 10th-డిగ్రీ, పార్ట్/ ఫుల్ టైం. జీ: 7-10వేలు. ఫోన్:9618117892, 9966278281. [H-695481]

■ ప్రముఖ స్టార్ హోటల్స్‌కు హౌస్ కీపింగ్ బాయ్స్ & కిచెన్‌క్లీనింగ్ బాయ్స్ వెంటనే కా॥ జీ॥ 9500/- 8 గం॥ 26 రో॥ రూం+భో॥ కల్పించ బడును. ఫోన్: 7093153181, 9573531688 [HA-8771]

■ అర్జెంటుగా సెక్యూరిటీగార్డ్స్ ఫీల్డ్ ఆఫీసర్స్ కావలెను. ఏరియా రవీంద్ర భారతి, LB స్టేడియం, బషీర్‌బాగ్, మరియు Hyd, Sec. జీ॥ మంత్లీ 10th లోపు ఇవ్వబడును. ఒరిజినల్స్‌తో సంప్ర॥ 9703200789 [H-695249]

■ స్టార్ హోటల్స్‌కి బాయ్స్/గర్ల్స్ డైలీ పేమెంట్. పార్ట్‌టైం: 300, ఫుల్ టైం: 600, కం॥లో హెల్పర్స్, సె॥గార్డ్స్, టెలికాలర్స్, హౌస్ కీపింగ్. జీ॥ 8000-18000/- రూం+మీల్స్ ఫ్రీ. Ph: 9603149512. [H-695248]

■ మార్కెటింగ్ రంగంలో అనుభవం కలిగినవారు (Male) కావలెను. ఫిక్స్‌డ్ సాలరీ 15,000/- + కమీషన్ (నో టార్గెట్) Q: 10th/ ఇంటర్/ డిగ్రీ/ MBA పాస్/ఫెయిల్, A:20-30Yrs. సంప్ర: 7993757846. [HA-0086]

■ క్యాటరింగ్ బాయ్స్ అర్జెంటుగా కావలెను. ఫంక్షన్ హాల్స్ & స్టార్ హోటల్స్‌లో పనిచేయుటకు పార్ట్ టైం 270/-, ఫుల్ టైం: 550/- డైలీ స్పాట్ పేమెంట్స్ రూం+ ఫుడ్ ఫ్రీ. (కన్సల్టెన్సీ కాదు) 9154097615 [H-695634]

■ స్పాట్ జాయినింగ్ Sal: 12,000 to 20,000/- ప్రైవేట్ బ్యాంక్ ఏజెన్సీలలో 300 ఖాళీ పోస్టులకై తెలుగు మాట్లాడే M/F స్టాఫ్ కావలెను. ఆల్ ఏరియాస్ P/F టైం. Q: 10 to P.G., Age: 18 to 35. ఫోన్: 9515313987. [H-684454]

■ ప్రముఖ కం.లో సెక్యూరిటీ గార్డ్స్ (M/F) లేడీ గార్డ్స్, ASO ఫీల్డ్ ఆఫీసర్స్, హౌస్ కీపింగ్, (M/F) టెలికాలర్స్, రిసెప్షనిస్ట్ కావలెను. 7660097618, 7660081954. [HA-51386]

■ 5 సం॥ల HMV లైసెన్స్ కలిగి అనుభవము గల డ్రైవర్లు కావలెను & హెవీ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి అనుభవం బట్టి జీతభత్యం. సంప్ర: ఇండస్ యూనివర్సల్ స్కూల్. యాప్రాల్. 9000551051. [H-684010]

■ ప్లాస్టిక్ వస్తువులు తయారుచేయుటకు కావలెను. నెలకు అధిక సంపాదన. 5 సం॥ అగ్రిమెంటు. R.J. ఎంటర్ ప్రైజెస్ -82978 57211 [R-1300]

■ Wanted Marketing Executives: Qly: SSC & Above Age: 19 Years above, G: M/F Sal: Rs.20K+Incentive+ Commission. Ph: 8341395703, 9703679201. [HA-918]

■ Wanted (M/F) Delevery Executives, Helpers, Promoters for Balanagar Location Salary: 9,500-11,000 + ESI, PF+ ఎడిటర్, Qly: 7th- Degree. Bike Not: Must. Ph:8978665578. [H-695430]

■ Part/ Full Time ! Opportunity for All, Work 2-3 Hrs. with MNC, Trainings Provided, Limited & Serious People. Required for Appoint. Ph:09550760066. [HA-173]

■ Wanted Candidates for Baggage Loding & Cleaning to work with Menzies Bobba Ground Handling Service Age: 20 to 35 Yrs. Should hold Passport & Year of Issuance Should be After 2014. Walk in Interviews on 1-1-18. Ph: 9248123092 (No Brokers, Cont. Direct) [HA-4282]

■ Secunderabad, Urgently Required Female Telecallers (50). Age below 30, Fixed Salary: 8,000/- + Attractive Incentives. 7093806007, 9346580020. [HA-1789]

■ Wanted Welders, Pannal Fabricator & Helpers (1-5 Years Exp.) Preffered by L.B.Nagar Area People. 9248092235, 9248092236. [H-695324]

■ Wanted Telecallers for Leading Telecome Process 10th Pass at Diamond Point, Bowenpally. Ph: 9985779455. [H-694037]

■ Urgently required Telecallers (Female) for Telecom Sector at Dilsukhnagar. Freshers Contact Ph: 8897066137. [HA-2180]

■ Wanted ITI Electricians to work in Software Company min 1yr Experience Age below 25 yrs. Cont: 9848154699. [H-695524]

■ Wanted Marketing Executives, Sal: 10,000+Fres/Exp. Contact: 12PM-6PM, Metro Oil Company, 1st Floor, R.K.Towers, Bahadurpura X-Road, Hyd. [HA-51440]

■ Wanted 1 Yr, Experienced "SEO" Executive "Unisun Marketing" Walk-in Indian overseas Bank Bldg, KPHB, Nr.Temple Bus Stop, Kukatpally, Con: 9000300752 [H-684351]

FACULTY TEACHERS

■ Required Experienced Qualified Social & English Teacher for Higher Classes Salary: 10K-15K at Old Safilguda SRKVN School. 9866368594. [H-684013]

■ Wanted Teachers for H.S. Physics, Telugu, Social, Biology, Middle School, English, Maths, Social, Primary E.V.S and P.E.T for a Reputed Organization at Miyapur. Contact: 9396788827/24. [HA-11870]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్‌చేసే వాటితో ఈ వార్తాపత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

సాక్షి
హైదరాబాద్
సోమవారం | జనవరి | 1 | 2018
మేడ్చల్

లక్ష్మీనరసింహస్వామికి విశేష పూజలు


స్వామివారి పల్లకీ సేవలో పాల్గొన్న భక్తులు



కీసర: చీర్యాల గ్రామంలోని శ్రీ లక్ష్మీనరసింహ స్వామిని ఆదివారం పెద్ద ఎత్తున భక్తులు దర్శించుకున్నారు. సెలవుదినం కావడంతో ఉదయం నుండే పెద్ద ఎత్తున భక్తులు దేవాలయానికి తరలివచ్చారు. స్వామిసన్నిధిలో నిర్వహించిన శ్రీవారి కళ్యాణోత్సం, స్వర్ణపుష్పార్చన తదితర పూజల్లో, సాయంత్రం స్వామివారి పల్లకీసేవలో భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు. ఆలయ చైర్మన్ మల్లారపు లక్ష్మీనారాయణ, ధర్మకర్త శ్రీహరిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



జిల్లాను అగ్రగామిగా నిలుపుదాం

ప్రజలకు న్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలిపిన కలెక్టర్ ఎంవీరెడ్డి



సాక్షి,మేడ్చల్ జిల్లా: నూతన సంవత్సరం సందర్భంగా జిల్లా ప్రజలకు మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ ఎంవీరెడ్డి ఒక ప్రకటనలో శుభాకాంక్షలు తెలిపారు. 2018 సంవత్సరంలో ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉద్యోగులు, సిబ్బందికి మంచి జరగాలనికలెక్టర్ ఆకాంక్షిస్తూ.. శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించేందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజల దరికి చేర్చాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రంలోనే మేడ్చల్–మల్కాజిగిరి జిల్లాను అగ్రగామిగా నిలిపేందుకు ప్రతి ఒక్కరూ నిబద్ధతతో కృషి చేయాలన్నారు. నూతన సంవత్సరంలో అందరూ ఆరోగ్యం, ఐశ్వర్యాలతో సుఖసంపదలు, సంతోషాలతో జీవనం సాగాలని కలెక్టర్ ఎంవీరెడ్డి ఆకాంక్షించారు.



గ్రామాల్లో పన్ను వసూళ్లకు ప్రత్యేక డ్రైవ్


రాంపల్లి గ్రామంలో ప్రత్యేక డ్రైవ్

కీసర: గ్రామాల్లో పన్నుల వసూళ్ల నిమిత్తం ఆదివారం నిర్వహించిన ప్రత్యేక డ్రైవ్‌కు ప్రజల నుండి మంచి స్పందన లభించిందని ఈఓపీఆర్‌డీ తెలిపారు. ఆదివారం నాగారం, దమ్మాయిగూడా, రాంపల్లి తదితర గ్రామాల్లో పంచాయతీ కార్యాలయ సిబ్బంది గ్రామంలో ఆయా కాలనీల్లో పర్యటించి ఇంటి పన్నులు, న ల్లాబిల్లులను వసూలు చేశారు. ప్రతి ఆదివారం ఇదే విధంగా ప్రత్యేక డ్రైవ్ చేపట్టి గ్రామాల్లో నూటికి నూరు శాతం పన్నులను వసూలు చేయనున్నట్లు తెలిపారు.

న్యూ ఇయర్ సందడి...


జోరుగా కేకుల విక్రయాలు

ఘట్‌కేసర్‌టౌన్: న్యూ ఇయర్ వేడుకల సందర్భంగా పట్టణంలోని దుకాణాలు ఆదివారం కిటకిటలాడాయి. బస్‌టెర్మినల్ ఎదురుగా, అంబేద్కర్ కూడలిలో ఉన్న దుకాణాల్లో కేకుల విక్రయాలు జోరుగా సాగాయి.

మరిన్ని జోన్ వార్తలు 14వ పేజీలో













108 వాహనంలో ప్రసవం



శామీర్‌పేట్: 108 వాహనంలో మహిళ ప్రసవించిన సంఘటన శామీర్‌పేట మండల పరిధిలో చోటు చేసుకుంది. కొల్తూర్ గ్రామానికి చెందిన స్వప్నకు శనివారం పురిటి నొప్పులు రావడంతో కుటుంబసభ్యులు 108 వాహనానికి ఫోన్ చేయగా వెంటనే అక్కడికి చేరుకున్న సిబ్బంది స్వప్నను ఆస్పత్రికి తరలిస్తుండగా నొప్పులు ఎక్కవ కావడంతో వాహనంలోనే బిడ్డకు జన్మనిచ్చింది. 108 సిబ్బంది రాజశేఖర్, మోహన్‌రెడ్డిలకు స్వప్న కృతజ్ఞతలు తెలిపారు.



























నైజీరియన్ ముఠా అరెస్టు

రూ.16 లక్షల విలువైన డ్రగ్స్, కారు స్వాధీనం



వివరాలు వెల్లడిస్తున్న సీపీ మహేష్ భగవత్. చిత్రంలో నిందితులు



డ్రగ్స్‌ను పరిశీలిస్తున్న సీపీ

నాగోలు: నూతన సంవత్సర వేడుకల నేపథ్యంలో డ్రగ్స్ సరఫరాకు యత్నిస్తున్న నైజీరియన్ ముఠాను రాచకొండ ఎస్ఓటీ, జవహర్‌నగర్ పోలీసులు అరెస్ట్ చేసి రూ.16 లక్షల విలువైన కొకైన్, హెరాయిన్, గంజాయి, అల్ప్రాజోలం, ఆమ్‌పెటమిన్, కారు, ల్యాప్‌టాప్‌లు, సెల్‌ఫోన్లు, పాస్‌పోర్ట్‌లను స్వాధీనం చేసుకున్నారు. ఆదివారం ఎల్‌బీనగర్ సీపీ క్యాంపు కార్యాలయంలో రాచకొండ కమిషనర్ మహేష్ భగవత్ వివరాలు వెల్లడించారు.... నైజీరియాకు చెందిన అగుబిజిబుఏ చిదియెబూబ్ చుక్విమ సైఫాబాద్ పీజీ కళాశాలలో బీఎస్సీలో చదువుతూ యాప్రాల్‌లో స్నేహితులతో కలిసి ఉంటున్నాడు. అదే దేశానికి చెందిన సండే ప్రిసిల్లిఆ వలచి ఉజున్వా ఆర్‌బీ వీఆర్ఆర్ మహిళా కళాశాలలో బీఫార్మసీ చదువుతోంది. స్నేహితుల ద్వారా వీరు టోలిచౌకికి చెందిన పాత నేరస్తుడు బెంజిమెన్ నుంచి డ్రగ్స్ కొనుగోలు చేసి న్యూ ఇయర్ పార్టీ కోసం నగరంలోని పలు ప్రాంతాలకు సరఫరా చేసేందుకు సన్నాహాలు చేపట్టారు. దీనిపై సమాచారం అందడంతో రాచకొండ ఎస్ఓటీ పోలీసులు, జవహర్‌నగర్ పోలీసులు యాప్రాల్ మారుతీ గార్డెన్స్ సమీపంలో స్విఫ్ట్‌కారును ఆపి తనిఖీలు చేయగా డ్రగ్స్ పట్టుబడ్డాయి. వారి నుంచి 16 గ్రాముల కొకైన్, 23 గ్రాముల హెరాయిన్, 40 గ్రాముల అల్ప్రాజోలం, 15 గ్రాముల ఆమ్‌పెటమిన్, జీహెచ్‌పీ స్టెరాయిడ్ బాటిల్, కేజీ గంజాయి, ఐదు సెల్‌ఫోన్‌లు, రెండు ల్యాప్‌టాప్‌లు, ఒక స్విఫ్ట్‌కారు, పాస్‌పోర్ట్‌లను స్వాధీనం చేసుకుని నిందితులను రిమాండ్‌కు తరలించారు. వీరి స్నేహితుల పాస్‌పోర్ట్‌లను కూడా స్వాధీనం చేసుకుని విచారణ చేపట్టారు. నైజీరియన్ ముఠాను పట్టుకున్న ఎస్ఓటీ, జవహర్‌నగర్ పోలీసులకు సీపీ రివార్డు అందజేశారు. సమావేశంలో జాయింట్ సీపీ తరుణ్‌జోషి, మల్కాజిగిరి డీసీపీ ఉమామహేశ్వరశర్మ, ఎస్ఓటీ అడిషనల్ డీసీపీ సయ్యద్ రఫీక్, ఎల్‌బీనగర్ జోన్ ఎస్ఓటీ సీఐ పి.వెంకటేశ్వర్లు, జవహర్‌నగర్ సీఐ వి.వి.చలపతి, ఎస్ఐ ఎం.కాశీవిశ్వనాథ్, సురేష్‌బాబు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

పని చేస్తున్న సంస్థకే టోకరా

- రూ.15 లక్షల విలువైన వస్త్రాలు మాయం

బంజారాహిల్స్ : పని చేస్తున్న సంస్థకు టోకరా వేసి లక్షలాది రూపాయల విలువ చేసే విలువైన బ్రాండెడ్ వస్త్రాలను ఎత్తుకెళ్లిన ఉద్యోగులపై బంజారాహిల్స్ పోలీసులు కేసు నమోదు చేశారు. వివరాల్లోకి వెళ్తే... బంజారాహిల్స్ రోడ్ నెం.1లో కోణిష్ దుస్తుల షోరూంలో సేల్స్ అసోసియేట్ గా పని చేస్తున్న మహ్మద్ రఫియుద్దిన్, సేల్స్ ఎగ్జిక్యూటివ్ అమర్‌నాథ్, మాజీ ఉద్యోగి మొజిమ్ముల్, సయ్యద్ ముజాహిద్ అలియాస్ అర్బాజ్, రిషి, శ్యాం తదితరులు స్టోర్ లోనుంచి రహస్యంగా ఖరీదైన వస్త్రాలు తస్కరించి అమ్ముకునేవారు. ఇటీవల స్టోర్‌కు వచ్చిన ఓ కస్టమర్ మాటల మధ్యలో మహ్మద్ రఫియుద్దిన్‌కు బ్యాలెన్స్ డబ్బులు ఇవ్వాల్సి ఉందని స్టోర్ బ్రాండ్ మేనేజర్ చంద్రప్రకాష్ దివనానికి చెప్పడంతో అనుమానం వచ్చింది. దీనిపై విచారించగా స్టోర్ మాజీ ఉద్యోగులతో కలిసి చాలా కాలంగా స్టాక్‌ను మాయం చేస్తున్నట్లు గుర్తించా రు. ఆడిటింగ్ చేయించగా సుమారు రూ.15 లక్షల విలువైన వస్త్రాలు మాయమైనట్లు గుర్తించారు. చంద్రప్రకాష్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నేరుగా సీఎంసీకి ఫిర్యాదు చేయండి

ఏసీపీ ఆధ్వర్యంలో సెంట్రల్ మానిటరింగ్ సెల్ ఏర్పాటు

సాక్షి, సిటీబ్యూరో: పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసినా ఎఫ్ఐఆర్ రిజిస్ట్రేషన్ చేయడం లేదా...ఒకవేళ కేసు నమోదు చేసినా విచారణ చేయకుండా కాలయాపన చేస్తున్నారా...ఇటువంటి వెతల నుంచి బాధితులకు విముక్తి కల్పించేందుకు నగర పోలీసు కమిషనరేట్‌లో సెంట్రల్ మానిటరింగ్‌సెల్ (సీఎంసీ)ను ఏర్పాటుచేశారు. ఏసీపీ శ్రీనివాస్ కుమార్ ఆధ్వర్యంలో నాంపల్లిలోని సెంట్రల్ క్రైమ్ స్టేషన్ డిటెక్టివ్ డిపార్ట్‌మెంట్ ప్రాంగణంలో సీఎంసీ కార్యకలాపాలు నిర్వహిస్తుందని నగర పోలీసు కమిషనర్ శ్రీనివాస రావు ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు. సంబంధిత ఠాణాలో న్యాయం జరగకుండా ఇబ్బందులు పడుతున్న వారి కోసం ఈ సెల్ పనిచేస్తుందన్నారు. ' తొలుత తమ పరిధిలోని ఠాణాకు వెళ్లి ఫిర్యాదు చేసి రసీదు పొందాలి. ఆ ఫిర్యాదుపై ఎటువంటి చర్యలు తీసుకోకపోయినా... నిర్ణీత సమయంలో ఎఫ్ఐఆర్ నమోదు చేయకపోయినా..కేసు నమోదుచేసి ఎటువంటి విచారణ చేయకపోయినా సీఎంసీని సంప్రదించవచ్చు. అన్ని పని దినాల్లో సాయంత్రం ఐదు గంటల వరకు పనిచేస్తుంది. 9490157512, 040 23260720, 040 27852041 నంబర్లలో సంప్రదించవచ్చ'ని తెలిపారు. ఫిర్యాదుతో పోలీసు స్టేషన్‌కు వెళ్లినా కేసు నమోదుచేయడం లేదనే ఆరోపణలు వస్తుండడంతో ఈ సెల్‌ను ఏర్పాటుచేశారు.

తాగి నడిపితే తాట తీస్తాం

నాగోలు: నూతన సంవత్సర వేడుకల సందర్భంగా రాచకొండ కమిషనరేట్ పరిధిలో ఎలాంటి ప్రమాదాలు జరుగకుండా ప్రత్యేక చర్యలు తీసుకున్నామని రాచకొండ కమిషనర్ మహేష్ భగవత్ పేర్కొన్నారు. ఆదివారం రాచకొండ సీపీ క్యాంపు కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ గత సంవత్సరం మాదిరిగానే ఈ ఏడాది కూడా జీరోడెత్ ఇయర్‌గా చేసేందుకు బందోబస్తు కట్టుదిట్టం చేశామన్నారు. నిబంధనలు అతిక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, మద్యం సేవించిన వారిని బార్లు, రెస్టారెంట్‌ల యజమానులు ఇంటికి చేర్చేందుకు వాహనాలు ఏర్పాటు చేయాలని సూచించారు. సమావేశంలో జాయింట్ సీపీ తరుణ్ జోషి, ట్రాఫిక్ డీసీపీ రమేష్‌నాయుడు, డీసీపీలు వెంకటేశ్వర్‌రావు, ఉమామహేశ్వరశర్మ, రఫీక్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

నకిలీ చెక్కుతో నగదు బదిలీకి యత్నం

- నిందితుల రిమాండ్



వివరాలు వెల్లడిస్తున్న డీసీపీ ఉమామహేశ్వరశర్మ

ఉప్పల్: నకిలీ చెక్కుతో భారీ మొత్తంలో నగదు బదిలీ చేసేందుకు యత్నిస్తున్న ముగ్గురు వ్యక్తులను ఆదివారం పోలీసులు అదుపులోకి తీసుకొని రిమాండ్‌కు తరలించారు. డీసీపీ ఉమామహేశ్వరశర్మ కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. హన్మకొండ ఖాజీపేటకు చెందిన కోలాత రాక్ దుర్గా గోపీనాథ్ హైటెక్ సిటీ జెన్‌ప్యాక్ కంపెనీలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగిగా పని చేస్తూ కూకట్‌పల్లి ఎంఐజీ కాలనీలో ఉంటున్నాడు. అతను హన్మకొండ ప్రాంతానికి చెందిన కల్లా సంపత్‌కుమార్, పెద్దిరాజు శ్రీనివాసరాజు, మరో ఐదుగురితో కలిసి డిసెంబర్ 28న హబ్సిగూడ ఐసీఐసీఐ బ్యాంకు వెళ్లి చెక్కు (నెంబర్–710199) ఇచ్చి రూ.8 కోట్లను బెంగుళూరుకు చెందిన హెర్బల్ లైఫ్ ఇంటర్నేషనల్ ప్రైవేట్ లిమిటెడ్ ఖాతా నుండి సీహెచ్.శ్యామ్ సుందర్ అకౌంట్ నెంబర్ (004705003435)కు ట్రాన్స్‌ఫర్ చేయాల్సిందిగా డిపాజిట్ స్లిప్ రాసి చెక్కుతో సహా అందచేశారు. దీనిపై అనుమానం వచ్చిన బ్యాంకు సిబ్బంది సదరు కంపెనీకి చెందిన అకౌంట్ దారునికి ఫోన్ చేసి చెక్కు నకిలీది తెలుసుకున్నారు.బ్యాంకు మేనేజర్ శ్యామ్‌కుమార్ నాచారం పోలీసులకు సమాచారం అందించాడు. ఈ లోగా నిందితుల్లో ఆరుగురు పరిపోగా పామిరెడ్డి రవికృష్ణ పోలీసులకు చిక్కాడు. సురేష్, శ్యామ్ సుందర్, వీరేష్, సంపత్‌కుమార్, రవిభవానీ యాదవ్, శ్రావణ్‌కుమార్ పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. వీరి నుంచి నకిలీ చెక్కును స్వాధీనం చేసుకున్నారు. హెర్బల్ లైఫ్ ఇంటర్నేషనల్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ నుంచి గతంలో కూడా నగదు డ్రా చేసిన సంఘటనలు ఉన్నట్లు తెలిపారు. నిందితులను రిమాండ్‌కు తరలించారు. సమావేశంలో ఏసీపీ సందీప్‌రావు, సీఐ విఠల్‌రెడ్డి, ఎస్ఐ రమేష్ పాల్గొన్నారు.

సినీ నటుడి ఇంట్లో చోరీ

బంజారాహిల్స్ : తాను ఇంట్లో లేని సమయంలో తన భార్యనంటూ చెప్పుకుని అపార్ట్‌మెంట్‌లోకి వచ్చిన ఓ మహిళ తన ఫ్లాట్‌లోని నగదుతో పాటు ఖరీదైన సామాన్లు, బంగారు నగలు ఎత్తుకెళ్లిందని సినీ నటుడు ఇచ్చిన ఫిర్యాదుతో బంజారాహిల్స్ పోలీసులు కేసు నమోదు చేశారు. వివరాల్లోకి వెళితే..... అనంతపురం జిల్లాకు చెందిన సినీ నటుడు విజయ్‌శెట్టి పారామౌంట్‌కాలనీ ఫాతిమా ప్లాజాలో అద్దెకు ఉండేవాడు. అతను లేని సమయంలో అతడి మేనల్లుడు చంద్రశేఖర్ అపార్ట్‌మెంట్‌లో నివాసం ఉంటున్నాడు. గత నాలుగు నెలల నుంచి అద్దె చెల్లించడం లేదంటూ ఇంటి యజమాని పూర్ణచందర్‌రెడ్డి గత ఆగస్టులో ఫ్లాట్ తాళాలు తీసుకున్నాడు. ఇదే విషయాన్ని విజయ్‌శెట్టికి చెప్పగా వెంటనే తాళాలు వెనక్కి తీసుకోవాలని చెప్పాడు. కొద్ది రోజుల క్రితం ఇంటికి వెళ్లిన చంద్రశేఖర్‌ను అక్కడే ఉన్న మంజుల అనే మహిళ తాను విజయ్ భార్యనని తాళాలు ఇచ్చేది లేదంటూ పంపించేసింది. మూడు రోజుల తర్వాత ఇంట్లోని డాక్యుమెంట్లు, బంగారు ఆభరణాలు, ఏసీలు, రూ.2.80 లక్షల నగదుతో పాటు ఇంట్లోని ఫర్నీచర్ తన అనుమతి లేకుండా తీసుకెళ్లిందని వాటిని తిరిగి ఇవ్వడం లేదంటూ విజయ్‌శెట్టి ఫిర్యాదు చేశాడు. పోలీసులు పూర్ణచందర్‌రెడ్డి, మంజుల తదితరులపై కేసు నమోదు చేసి వారి కోసం గాలింపు చేపట్టారు.

'కేసీఆర్‌కు రోజులు దగ్గర పడ్డాయి'



మాట్లాడుతున్న మాజీ మంత్రి రవీంద్రనాయక్

సైదాబాద్: లంబాడీలు, ఆదివాసీల మధ్య చిచ్చు పెడుతున్న ముఖ్యమంత్రి కేసీఆర్‌కు రోజులు దగ్గరపడ్డాయని మాజీ మంత్రి రవీంద్రనాయక్ అన్నారు. ఆదివారం సింగరేణి కాలనీలోని సీపీఐ కార్యాలయంలో శంకర్‌నాయక్ అధ్యక్షతన లంబాడీలు, ఆదివాసీల రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగాన్ని ధిక్కరించి లంబాడీలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని కుట్ర పన్నుతున్నారని, వారి ఆటలను సాగనివ్వబోమని హెచ్చరించారు. ఆదివాసీలు, లంబాడీలను షెడ్యూల్డ్ తెగలుగా రాజ్యాంగం గుర్తించిందన్నారు. . సమైక్య పాలనలో లంబాడీలకు 6 శాతం రిజర్వేషన్లు రావల్సి ఉండగా 3 శాతం మాత్రమే అమలయ్యాయన్నారు. తెలంగాణలో గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్లు, తండాలను గ్రామపంచాయతీలుగా చేస్తామన్న ముఖ్యమంత్రి హామీ ఇప్పటి వరకు అమలుకు నోచుకోలేదన్నారు. రిజర్వేషన్ల అంశంపై మాట్లాడకుండా లంబాడీలు, ఆదివాసీల మధ్య ప్రభుత్వం చిచ్చు పెడుతుందని ఆరోపించారు. తెలంగాణ ప్రజలకు బర్లు, గొర్లు, చేపలు అవసరం లేదని, నిధులు, నీళ్లు, నియామకాలు కావాలన్నారు. శంకర్‌నాయక్ మాట్లాడుతూ... ఒక తల్లి బిడ్డల్ని వేరు చేసేందుకు ప్రభుత్వం కుట్ర చేస్తుందని, విడిపోవాలనే అభిప్రాయం తమకు లేదన్నారు. కార్యక్రమంలో సూర్యనాయక్, గణేష్‌నాయక్, రాజునాయక్, రూప్‌సింగ్, దశరథ్, పాండు, అశోక్‌రాథోడ్, మంగ్తలు పాల్గొన్నారు.

ప్రభుత్వ జోక్యంతోనే సైన్స్ కాంగ్రెస్ తరలింపు



మాట్లాడుతున్న డాక్టర్ కాశీం

ఉస్మానియా యూనివర్సిటీ: రాష్ట్ర ప్రభుత్వం జోక్యంతోనే ఓయూలో జరగాల్సిన జాతీయ సైన్స్ కాంగ్రెస్ తరలి పోయిందని పలువురు వక్తలు పేర్కొన్నారు. ఆదివారం ఓయూ క్యాంపస్ ఆర్ట్స్ కళాశాల న్యూసెమినార్ హాల్‌లో ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ, పీడీఎస్‌యూ, టీవీవీ, డీఎస్‌యూ, టీవీఎస్, ఎంఎస్ఓ, టీఎస్‌యూ, దళసా, ఎంఎస్ఎఫ్, సీఎంఎస్ ఓయూఆర్ఎస్ సంఘాల ఆధ్వర్యంలో సైన్స్ కాంగ్రెస్ తరలింపు పై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. లింగ్విస్టిక్స్ అధ్యాపకులు అన్సారీ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో విశ్రాంత అధ్యాపకులు ప్రొ.పీఎల్ విశ్వేశ్వర్‌రావు, ప్రొ.పద్మజాషా, డాక్టర్ కాశీం తదితరులు మాట్లాడుతూ ఓయూలో నిర్వహించతలపెట్టిన సైన్స్ కాంగ్రెస్ తరలి వెళ్లడం వెనుక రాష్ట్ర ప్రభుత్వ హస్తమందన్నారు. ప్రభుత్వం వర్సిటీలలో మితిమీరిన జోక్యం చేసుకుంటూ స్వయం ప్రతిపత్తిని హరించి వేస్తోందని ఆరోపించారు.






విజేతలుగా నిలిచిన అరోరా కాలేజీ, గ్లోబల్ కాలేజీ, ఎంవీఎస్ఆర్ కాలేజీ, రెయిన్‌బో ఇంటిగ్రేటెడ్ కాలేజీ జట్లు..

హోరాహోరీ..

ఉత్కంఠభరితంగా 'సాక్షి ఎరీనా వన్' క్రికెట్ పోటీలు

చాంద్రాయణగుట్ట: సాక్షి ఎరీనా వన్ క్రికెట్ టోర్నమెంట్‌లో విద్యార్థులు ఫోర్లు, సిక్స్‌లతో హోరెత్తించారు. చాంద్రాయణగుట్టలోని అరోరా ఇంజనీరింగ్, టెక్నలాజికల్ అండ్ రీసెర్చ్ అకాడమీలో మూడో రోజు ఎనిమిది జట్లు తలపడ్డాయి. గ్లోబల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ కాలేజీ–ఎంజీలా కాలేజీల మధ్య జరిగిన పోటీలో 42 పరుగుల తేడాతో గ్లోబల్ కాలేజీ విజయం సాధించింది. ఖాదర్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు. రెయిన్‌బో ఇంటిగ్రేటెడ్ కాలేజీ–శ్రీ ఇందూ ఇంజనీరింగ్ కాలేజీలకు జరిగిన మ్యాచ్‌లో రెయిన్ బో కాలేజీ నాలుగు పరుగుల తేడాతో విజయం సాధించగా, మనోజ్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు. పుల్లా రెడ్డి ఫార్మసీ కాలేజీ–అరోరా ఇంజనీరింగ్ కాలేజీల నడుమ జరిగిన మ్యాచ్‌లో అరోరా కాలేజీ 85 పరుగులతో విజయం సాధించింది. మొదట బ్యాటింగ్ చేసిన అరోరా కాలేజీ 152 పరుగుల భారీ స్కోర్ చేసింది. అభిలాష్ అనే విద్యార్థి 19 బంతుల్లో ఆరు ఫోర్లు, రెండు సిక్స్‌లతో 50 పరుగులు చేశాడు. విష్ణు వర్ధన్ గౌడ్ 11 బంతుల్లో నాలుగు ఫోర్లు, మూడు సిక్స్‌లతో 39 పరుగులు చేశారు. అభిలాష్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు. ఎంవీఎస్ఆర్ కాలేజీ–ఈతమ్స్ డిగ్రీ కాలేజీల మధ్య జరిగిన పోటీలో తొమ్మిది పరుగుల తేడాతో ఎంవీఎస్ఆర్ కాలేజీ విజయం సాధించింది. తరుణ్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు.

పోటీలతో నూతనోత్సాహం



'సాక్షి' ఆధ్వర్యంలో ఇలాంటి పోటీలు నిర్వహించడం సంతోషంగా ఉంది. నిత్యం చదువులతో బిజీగా గడిపే మాకు ఈ పోటీలు ఉత్సాహాన్ని కలిగిస్తున్నాయి. అన్ని కాలేజీల విద్యార్థులతో పరిచయాలు ఏర్పడుతున్నాయి. ఈ పోటీలకు మా కళాశాల వేదిక కావడం ఆనందంగా ఉంది. రెట్టించిన ఉత్సాహంతో ఆడి ఆఫ్ సెంచరీ సాధించాను.

–అభిలాష్, అరోరా కాలేజీ విద్యార్థి, చాంద్రాయణగుట్ట

పారదర్శకంగా నిర్వహణ



అన్ని కళాశాలలతో కలిపి ఇలాంటి పోటీలు నిర్వహించడం నూతనోత్తేజాన్ని నింపుతోంది. ఎంతో ఉత్సాహంతో ఈ పోటీలకు దరఖాస్తు చేసుకున్నాం. వికెట్ కీపర్, బ్యాట్స్‌మెన్‌గా ఉన్నా. చురుకైన వారితో కలిపి టీమ్‌ను తయారు చేసి నేను కెప్టెన్సీ చేస్తున్నాను. విశాలమైన క్రీడా మైదానంలో ఎంతో పారదర్శకంగా పోటీలు నిర్వహించారు.

– కౌశిక్, ఈతం కాలేజీ, పంజాగుట్ట

చెరువులో పడి విద్యార్థి మృతి

బోడుప్పల్: బహిర్భూమికి వెళ్లిన ఓ విద్యార్థి ప్రమాదవశాత్తు చెరువులో పడి మృతిచెందిన సంఘటన ఆదివారం మేడిపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్‌ఐ మహేందర్ కథనం మేరకు.. నారాపల్లి సురేంద్రపురి కాలనీకి చెందిన సాహిత్(10) తల్లిదండ్రులు లేకపోవడంతో బాబాయి ఇంట్లో ఉంటున్నాడు. ఆదివారం చెల్లితో కలిసి బహిర్భూమికి వెళ్లిన అతను కాళ్లు కడుక్కునేందుకు ప్రయత్నిస్తూ ప్రమాదవశాత్తు చెరువులో పడి మృతిచెందాడు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

మూడు కమిషనరేట్లలో పోలీసులకు పతకాలు

సాక్షి, సిటీబ్యూరో: హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ పోలీసు కమిషనరేట్లలో ఉత్తమ సేవలందించిన పోలీసులకు పతకాలు వరించాయి. అఫ్జల్‌గంజ్ అడిషనల్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ మాదిప్రవీణ్ కుమార్, శంషాబాద్ సెంట్రల్ క్రైమ్ స్టేషన్ ఎస్‌ఐ కొక్కాడ బాలరాజులకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సర్వోన్నత పోలీసు పతకం దక్కింది. పది మందికి ఉత్తమ సేవా పతకాలు, 30 మందికి సేవా పతకాలు లభించాయి.

చాకలి ఐలమ్మ స్ఫూర్తితో ఉద్యమిద్దాం



శ్రీలక్ష్మిని సన్మానిస్తున్న రజకసంఘం నేతలు

కవాడిగూడ: దేశ వ్యాప్తంగా 18 రాష్ట్రాలు, 3 కేంద్రపాలిత ప్రాంతాల్లో రజకులు ఎస్సీలుగా కొనసాగుతున్నారని తెలంగాణ రాష్ట్రంలోనూ రజకులను ఎస్సీ జాబితాలో చేర్చేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలని రజక ఎస్సీ సాధన సమితి కన్వీనర్ శ్రీలక్ష్మి ప్రభుత్వాన్ని అన్నారు. రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలని కోరుతూ రజక ఎస్సీ సాధన సమితి ఆధ్వర్యంలో కన్వీనర్ శ్రీలక్ష్మి రాష్ట్ర వ్యాప్తంగా 31 జిల్లాల్లో చేపట్టిన పాదయాత్ర అదివారం హైదరాబాద్ చేరుకుంది. ఈ సందర్భంగా లోయర్ ట్యాంక్‌లోని తెలంగాణ రజక(ధోబి)అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఆమెకు సభ ఏర్పాటు చేశారు. రజక(ధోభి)అభివృద్ధి సంస్థ జాతీయ అధ్యక్షులు డాక్టర్ ఎం.అంజయ్య, గ్రేటర్ చైర్మన్ నర్సింహా, సంఘం ప్రధానకార్యదర్శులు ఎన్.సత్యనారాయణ, చంద్రమోహన్, జాపల్లి రాజశేఖర్, రాజు, హరినాథ్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు. జాతీయ అధ్యక్షులు అంజయ్య మాట్లాడుతూ..సామాజికంగా, ఆర్థికంగా వెనుకపడిన రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలని అనేక దశాబ్దలుగా చాకలి ఐలమ్మ అందించిన స్ఫూర్తితో పోరాడుతున్నామని, గల్లీ నుండి ఢిల్లీ దాకా సమస్య పరిష్కారం కోసం ఉద్యమించామన్నారు. రజకులు విద్యా, సంక్షేమ పథకాలు, రి జర్వేషన్లు దక్కక దుర్భర జీవితాలు గడుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చాకలి ఐలమ్మ పేరుతో రజక సంక్షేమ భవనాన్ని నిర్మించాలని డిమాండ్ చేశారు. శ్రీలక్ష్మి మాట్లాడుతూ..రజక జాతి అన్ని రంగాల్లో వెనకపడి ఉందని, రిజర్వేషన్లు దక్కక అభివృద్ధికి నోచుకోవడం లేదన్నారు. 18రాష్ట్రాల్లో రజకుల ఎస్సీలుగా గుర్తింస్తుండగా, తెలంగాణలో బీసీలుగా పేర్కొంటూ వారికి అన్యాయం చేస్తున్నారన్నారు. ఇప్పటికైనా పాలకులు న్యాయమైన డిమాండ్‌ను ఆమలు చేయాలని కోరారు. రజకుల న్యాయబద్ధమైడిమాండ్ల సాధనకు రాష్ట్ర వ్యాప్తంగా పర్యటిస్తున్నట్లు తెలిపారు. నేటికి 7 వేల కిలోమీటర్లు పాదయాత్ర చేసినట్లు ఆమె వివరించారు. ప్రతి జిల్లాలోనూ యాత్రకు ఆపూర్వ స్వాగతం పలుకుతున్నారన్నారు. ఎస్సీ జాబితా సాధించే వరకు పోరాటం ఆపేది లేదన్నారు. పాదయాత్ర ముగింపు సందర్భంగా జనవరి 7న సరూర్‌నగర్ స్టేడియంలో ఏర్పాటు చేయనున్న భారీ భహిరంగ సభకు రజకులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు నర్సింహా, సుధాకర్, చల్లా నర్సింహా, అసిస్టెంట్ ప్రొఫెసర్ దత్తు, అశోక్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

చాత్తాద శ్రీ వైష్ణవ సంఘం కార్యవర్గం



ప్రమాణ స్వీకారం చేస్తున్న సభ్యులు

నాగోలు: రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న చాత్తాద శ్రీ వైష్ణవానికి తగిన గుర్తింపు తెస్తానని, చాత్తాద శ్రీ వైష్ణవ కులం సమస్యలను ప్రభుత్వం, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని సంఘం రాష్ట్ర అధ్యక్షులు అశ్వాపురం వేణుమాధవ్ అన్నారు. గత నెల 25న దోమలగూడ ఏవీ కళాశాలలో జరిగిన చాత్తాద శ్రీ వైష్ణవ సంఘం తెలంగాణ రాష్ట్ర ఎన్నికల్లో వేణుమాధవ్ భారీ మెజారిటీతో గెలుపొందారు. ఆదివారం కొత్తపేటలో నూతన కార్యవర్గ ప్రమాణస్వీకార కార్యక్రమాన్ని నిర్వహించారు. అధ్యక్షుడిగా అశ్వాపురం వేణుమాధవ్, ఉపాధ్యక్షుడిగా విష్ణు, ఉపాధ్యక్షురాలిగా పుష్పాంజలి, ప్రధాన కార్యదర్శిగా వెంకటేశ్వర్లు, కోశాధికారిగా కృష్ణస్వామి, కార్యనిర్వాహక కార్యదర్శిగా పరాంకుశం, మహిళా కార్యదర్శులుగా శశిప్రభ, రామాదేవి, వివాహ పరిచయ వేదిక కార్యదర్శిగా నరేందర్, సాంప్రదాయ కార్యదర్శిగా ఉపేంద్రస్వామి, ప్రచార కార్యదర్శిగా కృష్ణ, యువజన క్రీడా కార్యదర్శిగా రాజేష్ ప్రమాణస్వీకారం చేశారు. కార్యక్రమంలో జాతీయ నాయకులు గోపీనాథ్‌రామానుజం, వెంకటేశ్వర్లు, కృష్ణమూర్తి, రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుంచి చాత్తాద శ్రీవైష్ణవ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు. అనంతరం నూతన కార్యవర్గ సభ్యులను ఘనంగా సత్కరించారు.

GREETINGS

■ ఏడుకొండల వాడా వెంకట రమణ గోవిందా!! స్వామియే శరణం అయ్యప్పా!! సర్వేజనా సుఖినో భవంతు ఆరోగ్య మస్తు, ఐశ్వర్యమస్తు అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు. ఇట్లు దాసరి సురేష్, అనిత, కిరణ్‌హనీష్, రిషిరాజ్. 9912220899. [H-695369]

■ నూతన సంవత్సర శుభాకాంక్షలు, మా స్టాఫ్ మరియు మిత్రులకు, శ్రేయోభిలాషులకు UM Security Servicesవారి నూతన సంవత్సర శుభాకాంక్షలు. 7207205071 [H-694932]

■ "శ్రీ వైష్ణవి దేవి జ్యోతిష్యాలయం" మా కస్టమర్లకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు. పంజాగుట్ట. Hyd. Ph: 9908547010. [H-694934]

■ న్యూలెస్ HR మేనేజర్ సొల్యూషన్ ప్రై॥ లి॥ వారి నూతన సంవత్సర శుభాకాంక్షలు. డెలివరీ బాయ్స్, ప్రమోటర్స్, బాలానగర్ ఏరియాలో పని చే॥ కా॥. జీ॥ 9వేలు-11వేలు. సం॥ 8978665578. [H-695431]

■ మోడి ప్రాపర్టీస్ వారి నూతన సంవత్సర శుభాకాంక్షలు. నాగారం, బంజారాహిల్స్, యాప్రాల్, నాచారం, చేవేళ్ళ ఏరియాలలో ప్లాట్లు కలవు. సంప్ర॥ 9502288588. [H-695431]

■ వైష్ణవి బేకరి వారి నూతన సంవత్సర శుభాకాంక్షలు. ఎన్కెపల్లి మా వద్ద బర్త్‌డే కేక్స్ మరియు శుభకార్యాలకు అవి సప్లై చేయబడును మరియు కాన్వేజ్ ప్రెస్ లభించును. సంప్ర॥ 9701314848. [H-695431]

■ New Year-2018 we are entering 3rd yr in your service. తక్కువ కాలంలో మీ డబ్బు రెట్టింపు/డబుల్ చేసుకోండి. లేక ప్రతి నెల మంచి లాభం పొందండి. సెక్యూరిటీ కలదు. 9705671867. [H-696443]

■ "R.S. Happy Oldage Home" మా కస్టమర్లకు శ్రేయోభిలాషులకు 'నూతన సంవత్సర' శుభాకాంక్షలు. Ph: 9490134401. [H-695323]

■ "MRS Solution's" All Type of Jobs Providing మా కస్టమర్లకు నూతన సంవత్సర శుభాకాంక్షలు. Ph: 7331129572, 7331129574. [H-695323]

■ "Hashtag IT Solution's" Hasthinapuram. మా కస్టమర్లకు మా Employesకి నూతన సంవత్సర శుభాకాంక్షలు. 040-24060490, 8500430690 [H-695323]

■ "శ్రీదుర్గ రియల్ ఎస్టేట్"వారి నూతన సంవత్సర శుభాకాంక్షలు, ఇబ్రహీంపట్నం, తుర్కయాంజాల్, ఆదిబట్ల ఏరియాల్లో ప్లాట్లు కొన బడును/అమ్మబడును. సంప్ర: 9542261387. [H-695323]

■ నూతన సంవత్సర శుభాకాంక్షలు. యాదాద్రిలో 999 రూ॥లు, పోచారంలో 7500/- రూ॥లకే గజం. అతి తక్కువ ధరలకే ప్లాట్లు అమ్మబడును. రవికుమార్. 9640037600. [H-695860]

■ "సాయికృష్ణ గ్రూప్"వారి నూతన సంవత్సర శుభాకాంక్షలు. 5 స్టార్ హోటల్స్‌లో క్యాటరింగ్ బాయ్స్ కావలెను. జీ: 8000-12000 రూం+భోజనం, బస్‌పాస్ ఫ్రీ Age: 18-25, రూం లేనివారికి మాత్రమే. 9553205592. [H-684214]

■ Haritha Bhoomi డెవలపర్స్ వారి తరపున కస్టమర్లకు, మిత్రులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు. Plots @ 2.25L. షాద్‌నగర్, శంషాబాద్. R.R.Dist. (EMI Also) 70 ఏకర్స్ వెంచర్. 8008885009. [H-695712]

■ "Everest Ice Cream" కస్టమర్లకు, మిత్రులకు & శ్రేయోభిలాషులకు 2018 నూతన సంవత్సర శుభాకాంక్షలు. కూకట్‌పల్లి, బాలాజీ నగర్. Cont: 9032332444, 9032330555. [H-694100]

■ శ్రీలక్ష్మి తెలంగాణ పిండి వంటలు వారి నూతన సంవత్సర శుభాకాంక్షలు. పల్లిగారెలు, పిండివంటలు పెళ్ళిళ్ళకు సారె సకినాలు ఆర్డర్‌పై చేయబడును. తిలక్‌నగర్ హాస్పిటల్ ఎదురు సందులో తిలక్‌నగర్. 9392656368. [H-695585]

■ శ్రీ తిరుమల బిజినెస్ & డెవలపర్స్ వారి కస్టమర్లకు నూతన సంవత్సర శుభా కాంక్షలు. Plats, Houses for Sale. T.Vijay Reddy. 9701002177. [H-695861]

■ మా పార్లర్‌నందు అన్ని సర్వీస్‌లపై ప్యాకేజి ఆఫర్స్ కలదు. బాడీ మసాజ్‌పై 40% ఆఫర్ కలదు & రీజినబుల్ Price లో హోం సర్వీస్ కలదు. సంప్ర: 9866205721, 7780412171. [H-695290]

■ నూతన సంవత్సరం సందర్భంగా Rs. 2500/- చాణుక్య అగ్రిఫామ్స్ NH-7, తిమ్మాపూర్‌నందు MMTS దగ్గర అభివృద్ధి చెందిన ప్రాంతంలో 200Sqyds ఆపైన ప్లాట్లు మామిడి, ఎర్రచందనం మొక్కలు కలవు. Ph: 7075757778. [H-696443]

■ బంధు మిత్రులకు, స్టాఫ్‌కు, ఫ్రెండ్స్‌కు శ్రేయోభిలాషులకు 2018 నూతన సంవత్సర శుభాకాంక్షలు సాయి నిఖిల్. ఫోన్: 8464004743. [H-684061]

■ ప్రముఖ లిమిటెడ్ కంపెనీలలో జాబ్ చేయుటకు యువతి యువకులు అర్జెంటుగా కావలెను. జీతం: 12,000 to 18,000 చదువు 5th to Any డిగ్రీ. అందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు. 8464004743, 8106784659. [H-684061]

■ గచ్చిబౌలి DLF ఎదురుగా వెజ్ రెస్టారెంటు కొరకు 1200 Sft. స్థలం విత్ ఫర్నీచర్‌తో కలదు మరియు టిఫిన్, జ్యూస్, చాట్, చైనీస్ కొరకు షటర్లు కలవు అందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు. 7287874346. [H-684061]

■ నూతన సంవత్సర శుభాకాంక్షలు. మా దగ్గర తిరుపూర్ కాటన్ లెగ్గింగ్స్ హోల్ సేల్ రేటుకు అమ్మబడును. దేవి ఎంటర్‌ప్రైజెస్. ఫోన్: 7674821164. [H-684061]

■ M/F యాంకర్స్, రిపోర్టర్స్, కెమెరామెన్స్ అనుభవముగల వారు సంప్రదించండి. స్పాట్ జాయినింగ్. SIS మీడియా నూతన సంవత్సర శుభాకాంక్షలు (2018). 7995921951. [H-684451]

■ మిత్రులకి శ్రేయోభిలాషులకి మా కస్టమర్లకి నూతన సంవత్సర శుభాకాంక్షలు (2018) శ్రీ బాలాజీ ఫైనాన్స్ కార్పొరేషన్ నందికోట్కూర్ వారి ద్వారా 1/- రూ. వడ్డీతో సబ్సిడీ అప్పు పొందు వివరములకు సంప్ర: 7674813578. [H-684451]

■ 'X' రాయల్ ట్రెజమ్ నర్సరీ & రియల్ ఎస్టేట్ కస్టమర్లకు, శ్రేయోభిలాషులకు బంధుమిత్రులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు. ఫోన్: 9966439394. [H-684211]

■ SS. మ్యారేజ్ బ్యూరో Specialist in మున్నూరు కాపు మరియు అన్ని కులాల సంబంధాలు చూడబడును. నూతన సంవత్సర శుభాకాంక్షలు. D.Suneetha. 9032869696, 81439001964. [H-684211]

■ New Golden Entrprises కస్టమర్లకు, బంధుమిత్రులకు, శ్రేయోభిలాషులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు. ఫోన్: 9133914499 [H-684211]

■ కృతిక్ ఫుడ్ కోర్ట్ కస్టమర్లకు 2018 నూతన సంవత్సర శుభాకాంక్షలు. ఆర్డర్స్‌కై క్యాటరింగ్ చేయబడును. Near YSR Statue, బాలాజీ నగర్, కూకట్‌పల్లి. ఫోన్:9959425367. [H-694097]

■ Oxford Hyd. Public School స్టూడెంట్స్‌కు, స్టాఫ్‌కు & పేరెంట్స్‌కు 2018 నూతన సంవత్సర శుభాకాంక్షలు. Con: Rambabu: 9849730661, Erragadda. [H-694098]

■ బ్రిలియంట్ గ్రామర్ హైస్కూల్ & జూనియర్ కాలేజి స్టాఫ్‌కు, స్టూడెంట్స్‌కు & పేరెంట్స్‌కు 2018 నూతన సంవత్సర శుభాకాంక్షలు. BHEL 'X' Roads, Ashok Nagar. Con: 9491677226. [H-694099]

■ రామకృష్ణ ఓల్డేజ్ హోం & హోం కేర్ సర్వీసెస్ వారి మా కస్టమర్లకు, వర్కర్లకు, ఉద్యోగులకు మిత్రులకు శ్రేయోభిలాషులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు. నాగోల్ హైదరాబాద్. [H-684115]

■ శ్రీ వేంకటేశ్వర రియల్ ఎస్టేట్ & డెవలపర్స్ వారి కస్టమర్లకు నూతన సం॥ శుభాకాంక్షలు. మధ్య తరగతి ప్రజలకు అందుబాటు ధరలో ప్లాట్ అమ్మబడును. K.శ్రీన్‌వాసులు: 9848909436. [H-695858]

■ నూతన సంవత్సర శుభాకాంక్షలు శ్రీ లక్ష్మీ భారతి ఓల్డేజ్ హోం. ప్రశాంత వాతావరణం రుచికరమైన భోజనం భక్తి కార్యక్రమాలు గౌరవ మర్యాదలతో మా సేవలు. 9959000012. [H-684116]

■ మా కస్టమర్లకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు నూతన సంవత్సర శుభా కాంక్షలు. భావన ఎంటర్‌ప్రైజెస్ & క్యాటరింగ్ సర్వీసెస్. DSNR కవిత. 7842572181. [H-684117]

■ మా కస్టమర్లకు ఉద్యోగులకు మిత్రులకు శ్రేయోభిలాషులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు. మణికంఠ ప్లేస్‌మెంట్ సర్వీసెస్. DSNR. 8801237500. [H-684113]

■ S.S.S. ప్యాకర్స్ & మూవర్స్ వారి కస్టమర్లకు వర్కర్లకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు. మీ భూపాల్ రెడ్డి. 9032028929. [H-684114]

■ వివేకానంద హోం కేర్ సర్వీసు. మా సంస్థ ఎదుగుదలకు తోడ్పాటునందిస్తున్న మా కస్టమర్లకు, శ్రేయోభిలాషులందరికి & సిబ్బందికి, నూతన సంవత్సర శుభాకాంక్షలు. 9100634440, 9133560606. [H-695669]

■ హ్యాపి న్యూ ఇయర్ అన్నపూర్ణ మెస్ VEG & Non VEG మరియు టిఫిన్స్ ఓల్డ్ అల్వాల్ Beside SBI Bank. ఫోన్: 9346162233. [H-695670]

■ శ్రీ మహాలక్ష్మి రియల్ ఎస్టేట్ నూతన సంవత్సర శుభాకాంక్షలు. వాసవి కాలనీ. R.K. పురం అష్టలక్ష్మి గుడి ఎదురుగా మీ S.శ్రీనివాస్ యాదవ్. 9348055999, 9848055999. [H-695673]

■ మా కస్టమర్లకు శ్రేయోభిలాషులకు మరియు మా స్టాఫ్‌కు Help at Home వారి నూతన సంవత్సర శుభాకాంక్షలు. ఫోన్: 8523819996. [H-695766]

■ నూతన సంవత్సర శుభాకాంక్షలతో... మీ బంగారం బ్యాంకుల్లో గానీ, మార్వాడి షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా. మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు. కొనబడును. 9550961658. [H-695766]

■ మా కస్టమర్లకు శ్రేయోభిలాషులకు న్యూ ఇయర్ శుభాకాంక్షలు 2018. FROM: Prop. P.SAMMI REDDY, S.D.ENGINEERS, P.No 'A' 55, IDA GANDI NAGAR, HYD-37. Ph: 9603970727/9246898949 [H-695290]

■ నూతన సంవత్సరంలో "గృహ వైద్యం"గా "ఆక్యుప్రెజర్ & ఆల్టర్నేటివ్ థెరపీస్" మరియు "పంచతత్వ & చక్రస్ బ్యాలెన్స్" నేర్చుకోండి. వివరాలకు హీలర్, లక్ష్మణస్వామి. Ph: 7799499905 [H-695290]

■ వ్యాస బెంగళూరు అనుబంధంతో యోగా ఇన్‌స్ట్రక్చర్స్ కోర్స్ (YIC) జనవరి 7న, 6వ జట్టు ప్రారంభమవుతుంది. సంప్ర: 9394460982/9440220644 [H-695292]

■ మా సంఘం సభ్యులకు & కుటుంబ సభ్యులకు పద్మాశాలి సంఘం వారి నూతన సంవత్సర శుభాకాంక్షలు మడికొండ (వరంగల్) ఇట్లు సంఘం పెద్దలు, సభ్యులు. (వెంకటేశ్వర్లు చిదురాల). [H-696330]

■ డా॥ తీగల ఆగారెడ్డి (50 సం॥ల అనుభవజ్ఞులు) నూతన సంవత్సర శుభాకాంక్షలతో స్త్రీ/పురుషులకు శుభ వార్త !. ఒక జామకాయలో అర్షమొలలు, ఫిస్టుల, ఫిషర్స్ మాయం షుగర్‌కు 100% క్యూర్. Ph: 9493576560 [H-695486]

■ SHIVA ASSOCIATES, SHIVANI ENTERPRISES-M.జ్యోతి మూర్తి తరపున మా మిత్రులకు, క్లైయింట్‌లకు. శ్రేయోభిలాషులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు. Ph: 9133079995/9849079995 [H-684153]

■ మహేశ్వరి కుకింగ్ & క్యాటరింగ్ వారి నూతన సంవత్సర శుభాకాంక్షలు. సుదర్శన్, రాజేశ్, Ph: 9908107845/ 9908767845/ 9391065265. [H-695583]

■ ప్రాథమికోన్నత పాఠశాల రామన్నగూడ, చేవేళ్ళ మండలం తరపున మా విద్యార్థిని విద్యార్థులకు గ్రామ ప్రజలకు, గ్రామ సర్పంచ్, M.P.T.C, Z.P.T.C, M.E.O గార్లకు నూతన సం॥ శుభాకాంక్షలు, teachers: శ్రీనివాస్, సుజాత, శ్రీదేవి, స్వప్న. 7013600834 [H-695522]

■ పెట్టుబడి లేకుండా మీ లైఫ్ స్టైయిల్ మార్చుకునే అవకాశం. మా కస్టమర్లకు, శ్రేయోభిలాషులకు, స్నేహితులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు. 7013073175, 9397019014 [H-695522]

■ ధన శ్రీ బిజినెస్ సెంటర్ వారు: మా కస్టమర్లకు, శ్రేయోభిలాషులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు, మా ఫుడ్ ప్రొడక్ట్ తయారు చేస్తూ ఇంట్లో ఉండి నెలకు 30 వేలు పైగా సంపాదించుకొనవచ్చు. 9030444383/ 9704086431 [H-695522]

■ KMR హౌసింగ్ ఇండియా (P) LTD వారు మా కస్టమర్లకు, శ్రేయోభిలాషులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు. అతి తక్కువ ధరలకే HMDA ప్లాట్స్ కలవు. మోహన్: 9515931658. [H-695522]

■ "జగదీష్ ట్యూషన్ పాయింట్" "జగదీష్" గారి తరపున మిత్రులకు, శ్రేయోభిలాషులకు, విద్యార్థిని, విద్యార్థులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు, ట్యూషన్స్ కొరకు సంప్రదించండి. 9866164893/7386966052 [H-694886]

■ నూతన సంవత్సర శుభాకాంక్షలు. Vijay Yadav Kishore Yadav, Raju Yadav, Tinku Yadav, Rajesh Yadav, Kiran Yadav. Ph: 9581232221. [H-694886]

■ S.R. టూర్స్ & ట్రావెల్స్ వారి మా కస్టమర్లకు నూతన సంవత్సర శుభాకాంక్షలు. మా వద్ద అన్ని రకాల కార్లు అద్దెకు ఇవ్వబడును. దమ్మాయిగూడ, ECIL, బి.వెంకటేశ్వరరావు. 9948166106/9010373731 [H-695859]

■ కుమార్ ఎలక్ట్రికల్ & కంపెనీ-మేనేజింగ్ డైరెక్టర్ కుమార్ గారి తరపున మిత్రులకు, శ్రేయోభిలాషులకు, కస్టమర్లకు, స్టాఫ్‌కి "నూతన సంవత్సర శుభాకాంక్షలు". ట్రాన్స్ ఫారమ్స్ & ప్యానెల్ బోర్డు ఆర్డర్లకై సం॥. 9966620387/9182167856 [H-684169]

■ భవ్య ఎంటర్‌ప్రైజెస్ డిటర్జెంట్స్, కెమికల్స్, ఇండస్ట్రియల్ కెమికల్ సప్లయర్స్, నూతన సంవత్సర శుభాకాంక్షలు. 9703250788. [H-684256]

కేకులు, బొకేలకు డిమాండ్..



నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకుని ఆదివారం రాత్రి కేకులు, పూల బొకేల వ్యాపారం పెద్ద ఎత్తున సాగింది. దీంతో బేకరీలు, బొకే దుకాణాలు కొనుగోలుదారులతో కిటకిటలాడాయి. ఎక్కువ మంది డిజైనరీ కేకులకు ముందుగానే ఆర్డర్లు ఇచ్చి తీసుకెళ్లారు. పాతబస్తీలోని ప్రముఖ బేకరీలు కంటైనర్ల ద్వారా కేకులను నగరంలోని వివిధ ప్రాంతాలకు సరఫరా చేశాయి. – సాక్షి, సిటీబ్యూరో



పాతబస్తీలోని బేకరీ నుంచి కేకులు తీసుకెళుతున్న యువత..



కంటైనర్ నుంచి కేకులు తరలిస్తున్న సిబ్బంది..



ఆర్టీసీ క్రాస్‌రోడ్డులోని ఓ బేకరీలో విక్రయాలు...



నాగార్జున సర్కిల్ వద్ద గల బొకే దుకాణంలో..

■ మానస లేడిస్ టైలర్స్ మా కస్టమర్లకు, శ్రేయోభిలాషులకి, మిత్రులకి బంధువులకి నూతన సంవత్సర శుభాకాంక్షలు. హరిపురి కాలనీ రోడ్ నెం. 1. పి.ధన. 7337474220 [H-695817]

■ SRI Balaji Communication. మా కస్టమర్లకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు, నూతన సంవత్సర శుభాకాంక్షలు. మా వద్ద అన్ని రకాల పేపర్ క్లాసిఫైడ్స్ & Display ADS బుక్ చేయబడును. 9346444468 [H-695817]

■ వి.శ్రీశైలం యాదవ్-తెలంగాణ ఛీఫ్ Instructor ఇంటర్నేషనల్ shotokan కరాటే ఫెడరేషన్ ఆఫ్ ఇండియా, తెలంగాణ శ్రేయోభిలాషులకు మిత్రులకి నూతన సంవత్సర శుభాకాంక్షలు. 8125332343 [H-695817]

■ నూతన సంవత్సర శుభాకాంక్షలతో 18-1 గంగాసాగర్ 22 మా॥ 15 రో॥. 22-2న 85 వైష్ణవ దివ్యదేశాలు. 26-3న అష్టజ్యోతిర్లింగాలు, పంచద్వారకలు. 16/6న ఛార్ధమ్. 15 రో॥, 18 మా॥. సంప్ర: భాస్కరరావు. 9848486847 [H-684012]

■ నూతన సంవత్సర శుభాకాంక్షలు. సూర్యాపేట (జి॥) టౌన్‌లో హోటల్‌లో పనిచేయుటకు సౌత్ ఇండియన్ టిఫిన్స్ & చైనీస్, టీ, బిర్యానీ, షోర్వా మాస్టర్స్ కావలెను. 9704731479 [H-684012]

■ నూతన సంవత్సర శుభాకాంక్షలతో భువనగిరి @ హైవే ఫేసింగ్, HMDA లే అవుట్ గే॥ క॥లో గ॥ 6999/-, బీబీ నగర్ నిమ్స్, రైల్వే॥ కి 200 ft, RRR దగ్గర్లో గ॥ 4500/-. ఆల్ Devp బ్యాంక్‌లోన్. Ph: 9010054236 [H-684012]

■ స్పెషల్ ఆఫర్: 17 సం॥ అనుభవం గల లేడీస్ బ్యూటీ పార్లర్‌లో ట్రైనింగ్ 10,000/- మాత్రమే స్త్రీలలో అయించెత రోమాల శాశ్వత పరిష్కారం 999/- మాత్రమే నూతన సంవత్సర శుభాకాంక్షలు. 9290680688/7266997700 [H-695095]

■ వీర స్పా & బ్యూటీ కేర్, ఆయుర్, స్వదేశ్, Thai Relax థెరపీస్ నూతన సంవత్సర శుభాకాంక్షలు, అమీర్‌పేట నందు: 7330791855 [H-695095]

■ పులివెందుల పులిబిడ్డ YSRCP అధ్యక్షులు YS జగన్ మోహన్‌రెడ్డి గారికి నూతన సం॥ శుభాకాంక్షలు. ఎన్.శ్రీనివాసులురెడ్డి (ఇంటేపల్లి గ్రామం) కాయసముద్రం. 9705907418 [H-695095]

■ ఆయుర్, స్వదేశ్, THAI, ఆరోహ థెరపిస్ ఫర్ BODY RELAX అమీర్‌పేట్. నూతన సంవత్సర శుభాకాంక్షలు. సంప్ర: 7330791866/040-48501360 [H-695095]

■ వై.ఎస్.భారతిరెడ్డి గారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు ఎన్.శ్రీనివాసులు రెడ్డి (ఇంటిపల్లి గ్రామం), కాయ సముద్రం (పులివెందుల). 9705907418 [H-695095]

■ విశ్వ ఎంటర్ ప్రైజెస్ వారి నూతన సంవత్సర శుభాకాంక్షలు క్యాటరింగ్ బాయ్స్ కావలెను. పార్ట్ టైమ్ 270/-, ఫుల్ టైమ్ 550/-, డైలి స్పాట్ పేమెంట్స్ రూం + ఫుడ్ ఫ్రీ. (కన్సల్టెన్సీ కాదు). 9154097615 [H-695631]

■ కస్టమర్లకు శ్రేయోభిలాషులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు హౌసింగ్ లోన్ & మార్టిగేజ్ లోన్స్ కొరకు & (Cibil Problem will be Don within 7 Days) సంప్ర: 9966914118 [H-695631]

■ Om KSR పెస్ట్ కంట్రోల్ వారి నూతన సంవత్సర శుభాకాంక్షలు చెదలు ప్లై ఉడ్/డోర్స్, కబోర్డ్స్ ఫర్నిచర్ నుండి పౌడర్ రాలుట 10 సం॥ గ్యా॥ లిజర్డ్, బొద్దింకలు, కిచెన్ స్ప్రేజిల్. Rs: 499/-. 9550446581 [H-695631]

■ Yash FMCG కం॥ వారి నూతన సంవత్సర శుభాకాంక్షలు, న్యూ బ్రాంచీకి మేనేజర్స్ & అ॥ మేనేజర్స్ కావలెను. ఇంటర్-డిగ్రీ, వ॥ 18-35 సం॥ ట్రై॥ జీతం: 12K తరువాత 20k, L.B.నగర్: 8247306019, ఉప్పల్: 9032309872 [H-695631]

■ మా కస్టమరలకు శ్రేయోభిలాషులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు. మీ ఇంట్లోనే ఉంటూ సంపాదించుకొనే అవకాశం టికిలి డిజైన్ చేస్తూ రోజుకి అధిక ఆదాయం ట్రైనింగ్ ఇవ్వబడును. డైరెక్స్ 100% గ్యారంటీ 9100410961 [H-695631]

■ I MAX టెక్స్ టైల్స్ & టైలర్స్ వారి తరపున నూతన సంవత్సర శుభాకాంక్షలు 2018 & ఫ్యాంట్ & షర్ట్ మేకర్స్ & హెల్పర్స్ కావలెను. సంప్ర: 9000441114/40035856. [H-695710]

■ కస్టమర్ దేవుళ్లకు మరియు మార్కెటింగ్ మిత్రులకి నక్షత్ర డెవలప్ వారి 2018 నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు. "NAKSHATHRA" Devlopers. Ph: 8686145177. [H-695708]

■ SLG Builder's & developer's మా మిత్రులకు, శ్రేయోభిలాషులకు, కస్టమర్లకు & సిబ్బందికి నూతన సంవత్సర శుభాకాంక్షలు (2018), JNTU, K.Pally, Hyd. Ph: 9989031239 [H-694038]

■ నూతన సంవత్సర శుభాకాంక్షలు. మీ శ్రీనివాస్ 2K18 ప్రముఖ Ltd కం॥లకై పనిచేయుటకు అనుభవం ఉన్నా, లేకున్నా పనిచేయుటకు హెల్పర్స్, ప్యాకింగ్ బాయ్స్, సె.గార్డ్స్ కావలెను. రూం+మీల్స్ ఫ్రీ. మంచి జీతం : 12-18వేలు సంప్ర: 9912405918 [H-694785]

■ నూతన సంవత్సర శుభాకాంక్షలు. మీ (ఆషిష్) బాలానగర్ ఏరియాలో పనిచేయుటకు హెల్పర్స్, సెక్యూరిటీగార్డ్స్, హెల్పర్స్, ప్యాకింగ్‌బాయ్స్ అర్జెంటుగా కావలెను. జీ: 15-18 వేలు. రూం+మీల్స్ ఫ్రీ. (ఆషిష్) సంప్ర: 9652010953. [H-694784]

■ నూతన సంవత్సర శుభాకాంక్షలు. మీ (బ్రహ్మం) ఫార్మా, బ్లేడ్ & అట్టల కంపెనీలకై ప్యాకింగ్ బాయ్స్, మెయింటినెన్స్ సర్వీస్, సె॥గార్డ్స్ అర్జెంటుగా కావలెను. జీ: 11,500/- - 17,500/- రూం+మీల్స్ ఫ్రీ సంప్ర:(బ్రహ్మం). 8886704499 [H-694783]

■ కీర్తి మ్యారేజ్‌బ్యూరో. L.B,.నగర్. మా కస్టమర్లకు, శ్రేయోభిలాషులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు. 1వ, 2వ, విడో, డైవర్సీ సంబంధాలు అన్ని కులాల వారికి వెంటనే కుదుర్చబడును. Ph: 9515337427, 9515060514. [H-684401]

■ శ్రీ గణేష్ మ్యారేజ్‌బ్యూరోలో నూతన సంవత్సర శుభాకాంక్షలు. అన్ని కులాల, అని మతాల వారికి వెంటనే 1వ, 2వ సంబంధాలు కుదుర్చబడును. మగవారికి ఫీజు 1000/-, ఆడవారికి ఫ్రీ. Ph: 7660971900, 7396195102. [H-684401]

■ స్నిగ్ధాశ్రీ మ్యారేజ్‌బ్యూరోవారి నూతన సంవత్సర శుభాకాంక్షలు. విడో, డైవర్సీ, 1వ, 2వ, దేశ, విదేశీ సంబంధాలు అన్ని కులాలవారికి వెంటనే కుదుర్చబడును. Ph: 9121598208 [H-684401]

■ ఆదిలక్ష్మి రియల్ ఎస్టేట్ Near కమాన్ ఇంజపూర్, మా కస్టమర్లకు శ్రేయోభిలాషులకు, మిత్రులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు. ప్లాట్లు, ఇండ్లు భూములు అమ్మబడును, కొనబడును. Ph: 9395579633. [H-684401]

■ నూతన సంవత్సర శుభాకాంక్షలతో కపిల్ & శ్రీరామ్ చిట్స్ 1L-50L వరకు న్యూ & వేకెంట్ చిట్స్ 5L-50L వరకు వేసిన వారికి 2,000/- వర్త్ గిఫ్ట్ కలదు. Ph: 9948208005. [H-684401]

■ స్వామి శరణం అందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు, రాబోయే సంవత్సరం అందరికి శుభం కలగాలని కోరుతూ మీ చికోటి ప్రసాద్, సువర్ణ, మణికేష్ గుప్తా. Ph:7702823454 [H-695369]

■ శబరిమల వాసుని కృప చేతా అన్నింటా శుభాలు కలగాలని ఆశిస్తూ మీ Bijili Thanmayan. Ph: 9848464903. [H-695369]

■ S.K. Jewellers రాంనగర్ మా కస్టమర్లకు, స్నేహితులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు! అన్ని రకాల ఆభరణాలకు పెట్టింది పేరు.సంప్ర॥ 9640261234. [H-695484]

■ శ్రీదత్తసాయి జ్యోతిష్యాలయం, చిక్కడపల్లి. నూతన సంవత్సర శుభాకాంక్షలతో... విద్య, ఉద్యోగం, వ్యాపారం, భార్యాభర్తల ఏ విధమైన జఠిల సమస్యలకైనా వెంటనే పరిష్కారం. ఫోన్: 9885086524 [H-695483]

■ BALA KRISHNA జ్యూవెల్లర్స్ Pawan Brokers మిత్రులకు, శ్రేయోభిలాషులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు. సంప్ర: 9704517420. [H-696443]

■ సాయిరాం మెస్ హైటెక్ సిటీ, పత్రికానగర్, బేగంపేట, ఎయిర్‌లైన్స్ కాలనీ కస్టమర్లకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు, సిబ్బందికి నూతన సంవత్సర శుభాక్షాంక్షలు. Ph: 9959097999. [H-696443]

■ జై వైష్ణవి పూజా స్టోర్స్, సాయినగర్, ఆల్విన్ కాలనీ, కూకట్‌పల్లి మా కస్టమర్లకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు. మీ కుమార్ 9908195878 [H-695917]

■ నూతన సంవత్సర శుభాకాంక్షలతో (2018) లక్ష్మీనరసింహ చిట్స్ ఏ జిల్లా వారైనా చీటి పాటతో సంబంధం లేకుండా చీటి పాటను వెంటనే పొందు వివరములకు సంప్ర: 9347518869. [H-684451]

■ కస్టమర్స్‌కి, బంధుమిత్రులకు Venu Graphics నల్లకుంట వారి నూతన సంవత్సర (2017) శుభాకాంక్షలు. మా వద్ద డిజైనర్ మల్టికలర్ ప్రింటింగ్ చేయబడును. ప్రో॥ శ్రీ వేణుగోపాల్ రెడ్డి. ఫోన్: 9246332717 [H-684451]

■ Ramdev Baba Online Media Service వారి నూతన సంవత్సర శుభాకాంక్షలు. Ph: 9392417530 [H-694936]

■ Smt. & Sri Bobbiligama Ravinder Lavanya Goud (Akkabava) s, B. Sravya Goud (కోడలు), B.Nithin Goud(అల్లుడు), B. Sai Sheshank Goud(అల్లుడు)కి నూతన సం॥ శుభాకాంక్షలు. from: Gaddameedhi Srinivas Goud, Srikanth Goud, Ramesh Goud & Familys. 9030303006. [H-695766]

■ Mallikarjuna Home Appliances Shop No. 8-2-293/82/DBN. Opp Round Table School, Durga Bhavani Nagar, Film Nagar, Hyd.వారి నూతన సంవత్సర శుభాకాంక్షలు.from Anil Kumar. 9848984450. [H-695766]

■ 5 వారాలలో డైట్ లేకుండా 8-10Kg ల బరువు, చేతులు, తొడలు, పొట్ట సైజు, మలబద్ధకం, గ్యాస్ట్రిక్ ప్రాబ్లం, మోకాళ్ళ నొప్పులు తగ్గుతాయి. Ph: 7386383627. [H-684256]

■ కస్టమర్లకు, శ్రేయోభిలాషులకు, మిత్రులకు 2018 నూతన సంవత్సర శుభాకాంక్షలు. పర్సనల్ లోన్స్, బిజినెస్ లోన్స్ కొరకు సంప్రదించండి. Sai: 9618069704. [H-684256]

■ S.P.Reddy మ్యారేజ్ బ్యూరో, అన్ని రకాల పెళ్ళి సంబంధాలు కుదుర్చబడును. నూతన సంవత్సర శుభాకాంక్షలు. Cont: ప్రభాకర్‌రెడ్డి. Ph: 9059430595. [H-684256]

■ హ్యాపీ న్యూ ఇయర్: క్రీ.పూ, క్రీ.శ. సృష్టికర్త ప్రపంచ క్యాలెండర్ ప్రారంభకులు యేసుక్రీస్తు నిజదేవుని పూజించండి. శాంతి సమాధానము రక్షణకై. 9290761702, జెరుషలేం మత్తయ్య [H-684256]

■ 2018 We Wish you A Prosperous New Year, New Sahara Travels Gachibowli wish you our Customers, A Happy New Year. Ph: 9949745697. [H-684256]

■ Happy New Year Lady Yoga Home Tutor Asthma, Migrain, Diabetes, BP, Back, Neck Knee, Joint, Body Pains, Etc @ 9347222690, 9848963590. [H-691288]

■ Happy New Year: Swara Geetika Music Cls vocal Classical, annamayya Keertanas, Astalaxmi Temple, Kothapet@9848641629. [H-691287]

■ YGR Graphics wishes A Happy New Year 2018, Direct requirement Jobs 1) Graphics Designers (DTP Works) 2) Accountants, Telecaller. 9705101296, 8639687766. [H-695522]

■ Happy New Year. Balaji Matrimony. All Caste No. Regd. Fee * Arjun's Medha Tuitions K.G. to PG. * Accp Solutions (Jobs Placement) Free Reg. B. Arjun Rao. Ph: 9030329090. [H-695487]

■ New Era Junior College, Narayanaguda, Himayathnagar, Hyd. A Wish You A Happy New Year 2017. Ph: 040-65157404/ 040-27675540 [H-684451]

■ Raaps Studios Wish You Happy New Year 2017 to Digital Vision www.raapsstudio.in A Signature of Excellence. Ph: 9849261325 [H-684451]

■ Sai Siri Enterprises Wishes A Happy New Year (2017) to All Our Firends, Well wishers & Staff. Ph: 40021822 [H-695917]

■ Happy New Year 2018 from Venus Cars.in Plot No. 94, Ayyappa Society, Madhapur. Ph: 8801234509. [H-695370]

■ To all my Friends & Well Wishers. Wish You a Very Happy & Prosperous New year 2018 Vijay Kumar Cantam: Ph: 9866693295. [H-695370]

■ Jai Venkataramana Solutions Happy New Year 2018. Mr. BH.VENKAT SRINIVAS. Mrs. PADMAVATHI. 9985779455 [H-694040]

■ HPS KIDS Vanasthalipuram wishes "A Happy New Year-2018" to students. Parents and staff admissions open for 2018-19. for more details. 7207737373/040-24023773 [H-684169]

■ Victory High School mayur marg, Begumpet wishes "A Happy New Year 2018" to Students, Parents and Staff. Admissions open for 2018-19. For More details. 9394482555 [H-684169]

■ Vivekananda Group of Schools-Nadergul & Kongara kalan wishes to Students, Parents, Staff & Well wishers "A Happy New Year 2018" Admissions are open 2018-19. 8790190846/8790190802 [H-684169]

■ Esther Grammar School New Hakeempet, Tolichouki wishes "A Happy New Year 2018" to Students, Parents and Staff. Admissions open 2018-19. 9290170356/ 040-65267934. [H-684169]

■ Saanvika Info Solutions Tally Distributor Accounting Software Sales & Service wishes Happy New Year All Customers. 9247325191 [H-695817]

■ May the Spirit of the Season of new year fill your heart with serenity and place. wish you A Happy New Year 2018. B.Gopal. Ph:8125156156 [H-684012]

■ Mahipal ADS wishes Happy New Year 2018. In this New Year all Your Dreams Turn into Reality and all Your Efforts into Great Achivements. Ph: 9390991131 [H-684012]

■ Wish U Happy New Year 2018. Open Plots @ 2.25 Lacks Shad nagar, New Dist R.R (EMI also) Gated Community 70 Acres Venture. Ph: 9502702510 [H-695711]

■ Exide Life Insurence in providing more then 9% returns on your investment wiht tax free & Exellent money back plan for your child's future with pensin & insurence till age 85 yrs. Ph: 9440097465. [H-695290]

■ New Year Greetings from the best kids play school the best academy tuitions. sainagar & samathapuri at nagole. Ph: 9701111484/8297491383 [H-695584]

■ Open Lands "1"acre to upto "3000" Acres Bulk Lands Avail Indp houses, flats, Villas, Open Plots also avail wish you Happy New Year to friends, Customers & Well Wishers. 9502105025 [H-695522]

■ Happy New Year to Shailu, Rakesh, Raghu, Ranjith, Maharadi, Manohar, Vinod, Kranthi, Ajay. Ph: 7842471843, 7036687603 [H-694886]

■ Madhu Kuruva Arts Academy Best Academy in Twin Cities Wish you Happy New Year ART & Music Cls for all Ages. Ph: 9666955182. [H-695668]

■ Omnamashivaya Sri Agasthiya Bhrigumaharishi Nadi & Astro Kendram Nizampet, Village. Near SBI Since: 2006. Ph: 9652007674. [H-695671]

■ Sree Essen Construction Wish you Happy New Year to all Our Customers, Suppliers & Friends. Ph: 9391041208. [H-695672]

■ Dear SONU may the New Year Bring Joy, Peace & Happiness to you & Your Entire Family... Yours Ramu: 9912225476. [H-695766]

■ Happy New Year to all our Friends, Well Wishers & Staff. From: Susheel Old age Home, Deepthi Srinagar, Madeenaguda. [H-695917]

■ Happy New Year (2018) to all our Friends, Staff & Well Wishers From: Adithya. Ph: 9866921414. [H-695917]

■ Swacham Products, Wishes a Happy New Year to all our Customers, Staff & Well Wishers. From: Subba Rao. Ph: 8978216189. [H-695917]

■ Happy New Year (2018). HMDA/ GHMC/ DTCP... Building Plans & Designs. Layout Permissions, online Submissions/ Approvals. LRS/ BRS, TS- I Pass. 90307 45554. [H-695917]

■ Wish A Happy New Year Marketing Managers for Soft Skills Franchise, Certification. Sal+ Ince. perfectsoftskills.in Ph: 9989262948. [H-684061]

■ Wish You a Happy New Year. Rupa Home Tuitions for (I-XII), SSC, CBSC, ICSC, Intermidiate, Degree, B.Tech, NEET, JEE, IIT, CA, PG, MBBS, 9849460305, 7013855152. [H-684061]

■ Happy New Year NYKE Jobs, Recruiting/ Training/ Placements. Ph: 040-40158693, 66635621. [H-695582]


■ Sai Balaji Telecom. Costumers & Retailars. Wish U A Happy New Year-2018. Ph: 9581999989. [H-694933]

■ "Vinayaka Furniture @ Karman ghat" "Happy New Year" Discount Sale upto 30%, Bajaj Finance 0 % EMI. Ph:9849876231, 040-24071181. [H-695323]



హైదరాబాద్ | సోమవారం జనవరి | 1 | 2018 సాక్షి

అంకెలు కలపండి రంగులు వేయండి



నాన్నా చెప్పవా

గాల్లోంచి నీటిని వేరు చేయవచ్చా?



గాల్లో అనేక వాయువులతో పాటు నీటి ఆవిరి కూడా ఉంటుందన్న సంగతి మీకు తెలుసు కదా. గాలి లోని ఈ నీటి ఆవిరిని చల్లార్చి, వేరు చేయడం ద్వారా మనం మంచి తాగునీటిని పొందవచ్చు. ఈ సూత్రాన్ని ఆధారంగా చేసుకుని ''వాటర్ మిల్'' (జలయంత్రం) పేరుతో శాస్త్రజ్ఞులు ఈ మధ్యనే ఒక ప్రత్యేక పరికరాన్ని రూపొందించారు. వాటర్ ఫిల్టర్ లాగా చాలా సులభంగా వాడుకొనేందుకు వీలయ్యే ఈ సాధనం త్వరలోనే ప్రపంచమంతటా అందుబాటులోకి వస్తుందని అంటున్నారు. ఏ ప్రదేశంలో ఉంచినప్పటికీ అక్కడి గాలిని స్వీకరించి, అందులోని నీటి ఆవిరిని వేరుచేసి, దానిని చల్లార్చి నీరుగా మార్చి ఈ పరికరం మనకు అందిస్తుంది. ఎడారి ప్రాంతాలు, నీటికి కటకటగా వుండే ప్రాంతాల వారికి 'వాటర్‌మిల్' ఒక వరం లాంటిదే అనడంలో ఎలాంటి సందేహం లేదు. అయితే ఇప్పటికి కొన్ని వేల సంవత్సరాల కిందట మన భూగోళం మీద కొన్ని ప్రాంతాలకు చెందిన ప్రజలు ఇలాంటి సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగిస్తూ తమ నీటి అవసరాలను తీర్చుకోవడం అందరినీ ఆశ్చర్యానికి గురి చేస్తోంది. క్రిమియా అనే ఎడారి ప్రాంతంలో నివసించే ప్రజలు దాదాపుగా ఒక పిరమిడ్ ఆకారంలో వుండే కట్టడాలను నిర్మించి వాటి సాయంతో మంచినీటిని ఉత్పత్తి చేసుకునే వారు.

సముద్రం నుంచి బయలుదేరి ఎడారి మీదుగా ప్రయాణించే గాలి కొన్ని ప్రత్యేకమైన ఏర్పాట్ల ద్వారా పిరమిడ్ (లాంటి కట్టడం) లోకి వెళ్లేది. ఆ వేడిగాలి పిరమిడ్‌లోకి వెళ్లగానే దాని లోపలి గోడలకు తగిలి చల్లబడేది. ఇందుకు అనువుగా ఆ కట్టడం లోపలి గోడల్లో లెక్కలేనన్ని రంధ్రాలు, చిన్న చిన్న సొరంగ మార్గాలు వుండేవి. ఇలా సముద్రపు గాలి చల్లబడగానే అందులోని నీటి ఆవిరి చిన్న చిన్న తుంపరల్లాగా పిరమిడ్ గోడలకు అంటుకొనేది. ఈ ప్రక్రియ మళ్లీ మళ్లీ జరుగుతూ వుండడంతో చిన్న చిన్న నీటి తుంపరలు క్రమేణా పెద్ద చుక్కలుగా మారి, రాతి కట్టడం గోడల వెంబడి జారి కిందికి చేరుకునేవి. ఆ విధంగా కట్టడం కింది భాగంలో పెద్ద మొత్తంలోనే నీరు సేకరించబడేది. పురాతత్వ శాస్త్రజ్ఞులు జరిపిన తవ్వకాలలో ఇలాంటి కట్టడాలు బయట పడినప్పుడు వారి తెలివితేటలకు నిజంగానే అందరూ ముక్కుమీద వేలేసుకున్నారు.


పక్కన రెండు బొమ్మల మధ్య 10 తేడాలు ఉన్నాయి. గుర్తించండి.






లెక్కించండి

కింది బొమ్మలో ఎన్ని త్రికోణాలు ఉన్నాయో లెక్కించండి



కింద ఇచ్చిన ఆవు బొమ్మను పక్కన ఖాళీ గళ్లలో గీసి రంగులు వేయండి.



పక్కన ఉన్న ఆరు నీడలలో కింద రంగులలో ఉన్న బొమ్మ అసలైన నీడ ఏదో గుర్తించండి





త్రికోణాలు: 28

నగరం కేరింత...

కొత్త సంవత్సరానికి సిటీలో గ్రాండ్ వెల్‌కమ్






సాక్షి, సిటీబ్యూరో: నూతన సంవత్సరం..2018కి నగరం సాదర స్వాగతం పలికింది. ఆదివారం అర్ధరాత్రి కొత్త సంవత్సర వేడుకలతో హోరెత్తింది. రాత్రి 12 గంటలు కావడంతోనే ఒక్కసారిగా యువతీ యువకులు జాతీయ జెండాలతో రహదారులపైకి పరుగులు తీశారు. వినువీధుల్లో జాతీయ జెండాలు రెపరెపలాడుతుండగా కొత్త సంవత్సరానికి స్వాగతం పలికారు. ఆనందోత్సాహాలతో కేరింతలు కొట్టారు. సోమవారం తెల్లవారుజాము వరకు యువతీ యువకులు సంతోషంగా గడిపారు. అంతటా యువోత్సాహం వెల్లివిరిసింది. అందంగా అలంకరించిన రంగు రంగుల విద్యుద్దీపాలు, బాణా సంచా వెలుగు జిలుగులు నగరానికి కొత్త కాంతులను అద్దాయి. మరోవైపు అర్ధరాత్రి దాటిన తరువాత కూడా రహదారులపై అనేక చోట్ల రద్దీ నెలకొంది. ట్యాంక్‌బండ్, నెక్లెస్‌రోడ్డు, బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, హైటెక్‌సిటీ, మాదాపూర్, కోఠీ, అబిడ్స్, దిల్‌సుఖ్‌నగర్, తార్నాక, కూకట్‌పల్లి, మియాపూర్, అమీర్‌పేట్ తదితర ప్రాంతాల్లో యువతీ యువకులు పెద్ద సంఖ్యలో రోడ్లపైకి వచ్చి ఒకరికి ఒకరు శుభాకాంక్షలు చెప్పుకొన్నారు. రంగులు చల్లుకున్నారు. నగరంలోని అన్ని హోటళ్లు, పబ్బులు, క్లబ్బులు, బార్ అండ్ రెస్టారెంట్లు సంగీత నృత్యోత్సవాలతో హోరెత్తాయి. డీజేలు సృష్టించిన సంగీత హోరులో నగరవాసులు తడిసి ముద్దయ్యారు. నగరవాసులు కొందరు కుటుంబాలతో తరలివెళ్లి శివార్లలోని రిసార్టులలలో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా చేసుకున్నారు. కొత్త సంవత్సరంవేడుకల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు గట్టి భద్రతా ఏర్పాట్లు చేశారు. నగరంలోని అన్ని ఫ్లైఓవర్‌లను మూసివేశారు. విస్తృతంగా డ్రంకన్ డ్రైవ్‌లు నిర్వహించారు. ఎక్కడికక్కడ కట్టుదిట్టమైన బందోబస్తును నిర్వహించారు.

భారీగా కేక్‌లు, మిఠాయిల అమ్మకాలు...

కొత్త సంవత్సరం సందర్భంగా ఆదివారం అర్ధరాత్రి వరకు కేక్‌లు, మిఠాయిల కొనుగోళ్లతో నగరంలో సందడి నెలకొంది. అన్ని చోట్ల మార్కెట్‌లు కళకళలాడాయి. భారీ సంఖ్యలో కేక్‌ల విక్రయాలు జరిగాయి. స్వీట్‌షాపుల్లోనూ రద్దీ నెలకొంది. కేక్‌ల అమ్మకాలను పెంచుకొనేందుకు పలు బేకరీలు కూల్‌డ్రింక్‌లను ఆఫర్ చేయడంతో చాలాచోట్ల జోరుగా అమ్మకాలు కొనసాగాయి. మరోవైపు బిరియానీ సెంటర్ల వద్ద కూడా అనూహ్యమైన రద్దీ కనిపించింది. అర్ధరాత్రి దాటిన తరువాత కూడా చాలామంది బిరియానీల కోసం బారులు తీరారు. ఆర్టీసీ క్రాస్‌రోడ్స్, హిమాయత్‌నగర్ తదితర ప్రాంతాల్లో బిరియానీల కోసం జనం పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. పెద్దఎత్తున పార్శిళ్లు తీసుకొని వెళ్లారు. అలాగే నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు పూల బొకేల కొనుగోళ్లకు కూడా గిరాకీ నెలకొంది. మద్యం అమ్మకాలతో వైన్‌షాపులు కిక్కిరిసిపోయాయి. ఒకవైపు కొత్త సంవత్సర వేడుకలు, మరోవైపు ఆదివారం వీకెండ్ కావడంతో నగరంలో ఎక్కడ చూసినా సందడిగా కనిపించింది.

లోగిళ్లలో అందమైన రంగవల్లులు...

ఆదివారం అర్ధరాత్రి నుంచి సోమవారం తెల్లవారుజాము వరకు మహిళలు, యువతులు తమ ఇళ్ల ముందు వాకిళ్లను అందమైన రంగవల్లులతో తీర్చిదిద్దారు. కొత్త సంవత్సరానికి స్వాగతం పలికే రంగు రంగుల ముగ్గులను పరిచారు. అందమైన ముగ్గులను పరిచేందుకు ఒకరితో ఒకరు పోటీపడ్డారు. ఇళ్లలో కేక్‌లు కట్ చేసి ఒకరికొకరు శుభాకాంక్షలు చెప్పుకొన్నారు. కాలనీల్లోనూ డీజేలు హోరెత్తించాయి. మరోవైపు చర్చిలలో ప్రత్యేక ప్రార్ధనలు జరిపారు. భక్తమండళ్ల ఆధ్వర్యంలో పలు చోట్ల ప్రత్యేకంగా ఆధ్యాత్మిక కార్యక్రమాలు, భజనలు ఏర్పాటు చేశారు.

మొబైల్ ఫోన్‌ల మూగనోము

శుభాకాంక్షలు చెప్పుకొనేందుకు అందరూ ఒక్కసారిగా తమ సెల్‌ఫోన్‌లకు పని చెప్పడంతో అర్ధరాత్రి అన్ని నెట్‌వర్క్‌లు మూగనోము పట్టాయి. నెట్‌వర్క్ బిజీ అయింది. చాలా వరకు పని చేయలేదు. ఎస్సెమ్మెస్‌లు, వాట్సప్ మెస్సేజ్‌లకు సైతం అంతరాయం ఏర్పడింది. చాలామంది ఫేస్‌బుక్, ట్విట్టర్, వాట్సప్ తదితర సోషల్ మీడియాలో తమకు ఇష్టమైన వ్యక్తులకు శుభాకాంక్షలు చెప్పుకొనేందుకు పోస్టింగ్‌లతో పోటీపడ్డారు.





సేవా కార్యక్రమాలతో వేడుకలు అభినందనీయం



మాట్లాడుతున్న మంత్రి జగదీశ్వర్ రెడ్డి, మామిడి హరికృష్ణ, రాజశేఖర్, జీవిత తదితరులు

పంజగుట్ట: నూతన సంవత్సర వేడుకలు సేవ కార్యక్రమాలతో నిర్వహించుకోవడం అభినందనీయమని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్వర్‌రెడ్డి అన్నారు. ప్రెస్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు ఉత్సాహంగా జరిగాయి. తెలంగాణ ధూంధామ్, కళాకారుడు సుధీర్ బృందం నిర్వహించిన కథక్, కూచిపూడి నృత్యాలు అకట్టుకున్నాయి. సినీనటులు రాజశేఖర్, జీవిత, అడివి శేషు, స్కాంస్కృతిక శాఖ డైరెక్టర్ మామిడి హరికృష్ణ తదితరలు పాల్గొన్నారు . ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కొత్త సంవత్సరం వేడుకల్లో పేద విద్యార్థులకు ఉపకార వేతనాలు ఇవ్వడం అభినందనీయమన్నారు. తనకు కూడా సేవ చేసే అవకాశం కల్పిస్తే సహకారం అందిస్తామన్నారు. పని ఒత్తిడిళ్లతో కుటుంబాలకు దూరంగా ఉండే జర్నలిస్టులు ఇలాంటి కార్యక్రమాలు ప్రశంసనీయమన్నారు. సినీ నటులు జీవిత రాజశేఖర్ మాట్లాడుతూ విద్యార్థులు లక్ష్యాలను నిర్ణయించుకొని మందడుగు వేయాలన్నారు. తల్లితండ్రులు కూడా వారిపై ఒత్తిడి తేకుండా ఇష్టంగా చదివేలా చూడాలన్నారు. ఈ సందర్భంగా నగరంలోని వివిధ పాఠశాలల్లో ట్యాప్ ర్యాంకర్లుగా నిలిచిన విద్యార్థులకు ఉపకార వేతనాలు అందించారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రాజమౌళీ చారి, కార్యదర్శి ఎస్ విజయకుమార్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

కార్మిక శాఖలో నమోదు కాని వాహనాలపై

ఆర్టీఏ కొరడా

జనవరి నుంచి పర్మిట్లు నిలిపివేత

- తాజాగా ఉత్తర్వులు జారీ చేసిన రవాణాశాఖ
- కార్మికశాఖ గుర్తింపు లేకుంటే అన్ని పౌరసేవలకూ బ్రేక్

సాక్షి, సిటీబ్యూరో: కార్మికశాఖ గుర్తింపు లేని రవాణా వాహనాలపై కొరడా ఝుళిపించేందుకు ఆర్టీఏ సన్నద్ధమైంది. హైకోర్టు ఆదేశాల మేరకు మోటార్ వర్కర్స్ నిబంధనలకు అనుగుణంగా ప్రైవేట్ బస్సులు, స్కూల్‌బస్సులు, వ్యాన్‌లు, లారీలు, డీసీఎంలు, క్యాబ్‌లు తదితర ప్రయాణికుల రవాణా, సరుకు రవాణా వాహనాలకు కార్మికశాఖ అనుమతి తప్పనిసరి. అలా అనుమతి పొందిన వాహనాలకు మాత్రమే రవాణాశాఖ పర్మిట్లను జారీ చేయాల్సి ఉంటుంది. ఏడాదికి ఒకసారి ఇచ్చే ఈ పర్మిట్లకు ఇక నుంచి బ్రేక్ పడనుంది. కార్మికశాఖ గుర్తింపు లేకుండా తిరిగే వాహనాలను ఎక్కడికక్కడ నిలిపివేయనున్నట్లు హైదరాబాద్ సంయుక్త రవాణా కమిషనర్ పాండురంగనాయక్ తెలిపారు. ఇప్పటి వరకు వివిధ రకాలుగా వాహన యజమానులకు అవగాహన కల్పించిన రవాణా అధికారులు తాజాగా ప్రత్యక్ష కార్యాచరణకు దిగారు. జనవరి నుంచి ఇలాంటి వాహనాలకు పర్మిట్లను నిలిపివేయడమే కాకుండా ఫిట్‌నెస్ పరీక్షలు, పన్ను చెల్లింపులు తదితర అన్ని రకాల పౌరసేవలకు సైతం బ్రేక్ పడనుంది. కార్మిక సంక్షేమ చట్టాలను తుంగలో తొక్కి కొందరు వాహన యజమానులు ఒకే డ్రైవర్‌తో 15 గంటల పాటు ఏకధాటిగా పని వాహనాలు నడిపించడం, దూరప్రాంతాల వాహనాలకు ఇద్దరు డ్రైవర్‌లు ఉండాలనే నిబంధన పాటించకపోవడం, 8 గంటల పనివిధానం లేకపోవడం వంటి నిబంధనల ఉల్లంఘనపై హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో కార్మిక, రవాణా శాఖలు అప్రమత్తమయ్యాయి.

ఈ నిబంధనలు తప్పనిసరి...

- మోటారు ట్రాన్స్‌పోర్టు వర్కర్స్ యాక్ట్ (1961), సెక్షన్ 3 ప్రకారం రవాణా వాహనాలు కలిగి ఉన్న వాహన యజమాని కార్మికశాఖ వెబ్‌సైట్ www. labour. telangana. gov. in ద్వారా నేరుగా నమోదు చేసుకోవాలి. ఇందుకోసం ప్రతి వాహనానికి రూ.500 చొప్పున కార్మికశాఖలో ఫీజు చెల్లించాలి.
- అలా నమోదు చేసుకొన్నట్లు కార్మికశాఖ నుంచి టోకెన్ తీసుకొని వచ్చిన వాహనాలకు మాత్రమే ఆర్టీఏలో పర్మిట్లను ఇస్తారు. ప్రతి ఏటా ఇచ్చే ఈ పర్మిట్లకు ఇక నుంచి ఈ నిబంధన తప్పనిసరి.
- వాహనాలు తిరిగే రూట్లు. ఏ వాహనానికి ఎంత మంది డ్రైవర్‌లను వినియోగిస్తున్నదీ స్పష్టంగా పేర్కొనాలి.
- జాతీయ పర్మిట్లు ఉన్న సరుకు రవాణా వాహనాలకు ఇద్దరు డ్రైవర్‌లు ఉండాలి.
- 8 గంటల పనివిధానం అమలు చేయాలి.
- జనవరి నుంచి ఈ నిబంధనలు పాటించకుండా రోడ్డెక్కే వాహనాల పర్మిట్లను నిలిపివేయడమే కాకుండా చట్టపరంగా కేసులు నమోదు చేసి న్యాయ విచారణకు పంపించే అవకాశం ఉంది.

కోరేగావ్‌కు విజయ యాత్ర ప్రారంభం


కారు ర్యాలీని ప్రారంభిస్తున్న రాజశేఖర్, మల్లేపల్లి లక్ష్మయ్య తదితరులు

ఖైరతాబాద్: కోరేగావ్ యుద్ధం దళితుల ఆత్మగౌవరానికి ప్రతీక అని, దళితుల పోరాటపటిమకు నిదర్శనమైన... — పోరాటవీలనే గుర్తింపునిచ్చే యుద్ధంజరిగి 200 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా ఆదివారం నెక్లెస్ రోడ్డు పీపుల్స్ ప్లాజా నుంచి మహారాష్ట్రలోని కోరేగావ్‌కు ‘‘కోరేగావ్ విజయ యాత్ర’’ పేరుతో కారు ర్యాలీ ప్రారంభమైంది. ర్యాలీని హర్యానా ఫైనాల్షియల్ కార్పోరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రాజశేఖర్ ప్రారంభించారు. రాజశేఖర్, సెంటర్ ఫర్ దళిత్ స్టడీస్ చైర్మన్ మల్లేపల్లి లక్ష్యయ్యలు మాట్లాడుతూ 1818లో మహారాష్ట్రలోని కోరేగావ్‌లో దళితులు చేసిన యుద్ధం దళితుల ఆత్మగౌరవానికి ప్రతీక అన్నారు. హైదరాబాద్, వరంగల్, గోదావరి ఖని, అదిలాబాద్ తదితర ప్రాంతాల నుంచి కోరేగావ్ వెళ్ళి అక్కడ ఏర్పాటుచేసిన స్థూపం వద్ద నివాళులు అర్పించనున్నట్లు తెలిపారు.

మర్రిచెట్టే నాకు ఆదర్శం

తొమ్మిదో తరగతి చదువుతున్న సమయంలోనే చలం సాహిత్యానికి ఆకర్షితుడయ్యారు. అక్షరాన్ని తన ఆత్మీయ నేస్తంగా గుండెకు అదుముకున్నారు. తెలుగు భాషా సౌరభాలు నలుదిశలా వెదజల్లడానికి నిరంతరం తపిస్తున్నారు. పాతికేళ్ల క్రితం మూతబడిన రవీంద్రభారతి ప్రివ్యూ థియేటర్‌ను కొత్త వెలుగులతో ‘పైడి జయరాజ్’ ప్రివ్యూ థియేటర్ మార్చినా, కళా ఉత్సవాలకు కొత్త ఊపిరి పోసినా, భాషా సాంస్కృతిక శాఖను దేశంలో అగ్రగామిగా నిలిపినా ఆ ఖ్యాతి తెలంగాణ నేలది అని వినమ్రంగా చెబుతారాయన. ప్రపంచ తెలుగు మహాసభలు ఇటీవల విజయవంతంగా ముగిశాయి. ఈ నేపథ్యంలో తెలుగు భాషా సాంస్కృతిక సంచాలకులుగా బాధ్యతలు నిర్వహిస్తూనే కళలను శ్వాసిస్తున్న మామిడి హరికృష్ణతో ‘సాక్షి’ ముఖాముఖి మాట్లాడింది. – సాక్షి, సిటీబ్యూరో

- అమ్మ ఇచ్చిన అక్షరమే వరంగా మారింది
- 9వ తరగతిలోనే చలం సాహిత్యం చదివాను
- రవీంద్రభారతి ప్రివ్యూ థియేటర్‌కు కొత్త రూపు
- నటుడు పైడి జయరాజ్ థియేటర్‌గా నామకరణం
- మహాసభలతో తెలుగుకు అంతర్జాతీయ ఖ్యాతి
- ‘సాక్షి’తో తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు మామిడి హరికృష్ణ

పైడి జయరాజ్ ప్రివ్యూ థియేటర్ ఓ వేదిక..

1961లో ఏర్పాటైన రవీంద్రభారతిలోని రెండో అంతస్తులో ప్రివ్యూ థియేటర్లో సినిమాలు ప్రదర్శించేవారు. 24 ఏళ్ల క్రితం ఇది మూతపడింది. రవీంద్రభారతిలో శాస్త్రీయ, జానపద నృత్యాలతో పాటు సినిమాను కూడా ప్రదర్శిస్తే బావుంటుందని ఆలోచించా. ఈ థియేటర్‌కు ఒకప్పటి తెలంగాణ నటుడు పైడి జయరాజ్ పేరు పెట్టాలని ప్రభుత్వం జీఓ విడుదల చేసింది. న్యూవేవ్ చిత్ర నిర్మాతలకు, దర్శకులకు 'సినివారం' పైడి జయరాజ్ ప్రివ్యూ థియేటర్ కొత్త తరానికి ఆహ్వానం పలుకుతున్నాయి. సినిమా రంగంలో తెలంగాణ ప్రతిభను చాటేందుకు ఇదో అడుగుగా నేను భావిస్తున్నాను. ఒక్క ప్రదర్శనలే కాకుండా టీజర్స్ లాంచ్, సినిమా పోస్టర్ల ఆవిష్కరణ, సినిమా పుస్తక ఆవిష్కరణలు.. ఇలా అన్నింటికీ ప్రివ్యూ థియేటర్ ఒక వేదికగా నిలుస్తోంది.



9వ తరగతిలోనే చలం సాహిత్య పరిచయం..

నాకు మా అమ్మ ఇచ్చిన అక్షరమే వరంగా మారింది. అక్షరాన్ని నాకు తోడుగా ఉంచి అమ్మ వెళ్లిపోయింది. అప్పటి నించి అక్షరమంటే ప్రేమ, తృష్ణ ఏర్పడ్డాయి. నాకు మొదటగా చలం సాహిత్యంతో పరిచయం 9వ తరగతిలో ఏర్పడింది. ఆయన వ్యాసాలు వివిధ పత్రికల్లో వచ్చేవి. అర్థం కాకపోయినా వాటిని చదవటమే నాకు తెలిసింది.

అమ్మ చర్చ పెట్టేది..

మాది వరంగల్ దగ్గర శాయంపేట. ఊరిలో తొలి రేడియో మా ఇంట్లోనే. నాన్న సుదర్శన్ వైద్యులు. అమ్మ స్వరాజ్యం. చదువు మీద, పుస్తకం మీద, ఆలోచన మీద, జ్ఞానం మీద ఇంత తృష్ణ రావడానికి కారణం మా అమ్మే. ఆమె చదివేది, నాతో చదివించేది.

పదివేల వ్యాసాలు..

దాదాపు పదివేలకుపైగా వ్యాసాలు రాశాను. సినిమా, సాహిత్యం, కళలు, సైకాలజీ, బిహేవియర్ ఇలా ఎన్నో ఎన్నో అంశాలపై వ్యాసాలు అనేక పత్రికలలో వచ్చాయి. నాకు మర్రి చెట్టు అంటే ఇష్టం. గడ్డి మొక్క నుంచి మహా వృక్షం వరకు దాని నిరంతర తపన ఆకాశం వైపే వుంటుంది.

సాహితీ సమున్నతికి కృషి..

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానంతరం ఇక్కడి సాహిత్యానికి, ప్రత్యేకించి కవిత్వానికి మంచి ఆదరణ లభిస్తోంది. భాషా సాంస్కృతిక శాఖ పలు కవి సమ్మేళనాలు నిర్వహించింది. ఇప్పటివరకు కొత్త సాలు, తంగేడు వనం, తొలిపొద్దు కవితా సంకలనాలు తీసుకొచ్చాం. తెలుగు భాషాభివృద్ధికి భవిష్యత్తులో మరింత కృషి చేస్తాం.

అరచేతిలో ‘దివ్యాంగ సారథి’



- యాప్‌ను అందుబాటులోకి తెచ్చిన కేంద్ర ప్రభుత్వం
- సమస్త వివరాలు తెలుసుకునే వెసులుబాటు

బంజారాహిల్స్: మీరు దివ్యాంగులా.. మీకు ఏ సంక్షేమ పథకమూ అందడంలేదా.. కనీసం ఆ సమాచారం, దరఖాస్తు ఎలా చేసుకోవాలో తెలియదా.. అయితే మీరు ఇది చదవాల్సిందే. కేంద్ర ప్రభుత్వం దివ్యాంగుల సేవల కోసం ప్రత్యేకంగా ఓ యాప్‌ను రూపొందించింది.వారికి కావాల్సిన పూర్తి సమాచారం అందులో ఉంచింది. దివ్యాంగుల ఉన్నత చదువుల కోసం స్కాలర్‌షిప్‌లు, వారికి కావాల్సిన కృత్రిమ అవయవాలు, పథకాలు సద్వినియోగం చేసుకునేందుకు ప్రభుత్వం దివ్యాంగ సారథి యాప్‌ను ప్రవేశపెట్టింది.

డౌన్‌లోడ్ చేసుకునే విధానం..

దివ్యాంగ సారథి యాప్‌ను స్మార్ట్ ఫోన్‌లో సులువుగా డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. గూగుల్ ప్లే స్టోర్‌లోకి వెళ్లి దివ్యాంగ సారథి అని టైప్ చేసిన అనంతరం ఇంగ్లిష్, హిందీల్లో సమాచారం కనిపిస్తుంది. మనకు కావాల్సిన భాషను ఎంచుకోవచ్చు. కేంద్ర ప్రభుత్వ పథకాల వివరాలు, ఇతర సమాచారం, వివిధ శాఖల సెల్‌ఫోన్‌నంబర్లు, ఏ పథకంలో లబ్ధి పొందడానికి ఎవరిని సంప్రదించాలో తదితర వివరాలు ఇందులో ఉంటాయి.

వివిధ సంస్థల సమాచారం..

అవయవలోపం, ప్రమాద సమయాల్లో అవయవాలు కోల్పోయిన వారికి కృత్రిమ అవయవాలు అందించే సంస్థల వివరాలు ఈ యాప్‌లో ఉన్నాయి. దివ్యాంగులకు వివిధరకాల శిక్షణలు ఇచ్చి వారి ఉన్నతికి తోడ్పడే సంస్థల వివరాలు కూడా ఉంచారు. స్వామి వివేకానంద జాతీయ పునరావాస శిక్షణా కేంద్రం, జాతీయ దివ్యాంగ ఆర్థికాభివృద్ధి సంస్థ, పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ దివ్యాంగ జాతీయ సంస్థ, అలీవర్ జంగ్ ఇనిస్టిట్యూట్ ఆఫ్‌ద హాండీకాఫ్ట్ తదితర సంస్థల వివరాలు ఉన్నాయి. దివ్యాంగులతో పాటు పలు రకాల వ్యాధులతో బాధపడుతున్న వారికి ఉపయోగపడే సమాచారాన్ని ఈ యాప్‌లో ఉంచారు. అంధత్వం, మూగ, వినికిడి లోపాలున్నవారితో పాటు కుష్టు, ఆటిజం బాధితులు, మస్తిష్క పక్షవాతం, తలసేమియా, ఇమోఫిలియా, సికిల్‌సెల్ వ్యాధిగ్రస్తులు, ఆమ్లదాడి బాధితులు, పార్కిన్‌సన్, తీవ్ర నాడి సంబంధిత సమస్యలు ఉన్న వారు ఈ యాప్‌ను వినియోగించుకునేలా రూపొందించారు. రవాణా, ఇతర సౌకర్యాల్లో వర్తించే రాయితీలు, ఉన్నత చదువులు, ఉద్యోగ అవకాశాల కోసం ఉచిత శిక్షణ వివరాలు విదేశాల్లో చదువుకోవాలనుకునే వారికి అందే సదుపాయలు, సహాయాలు, దీన్ దయాళ్ డిజేబుల్డ్ రిహాబిలిటేషన్ పథకం, జాతీయ ఉపకార వేతనాలు, ప్రీ మెట్రిక్, పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్‌ల వివరాలు ఏ పథకానికి ఎలా దరఖాస్తు చేయాలి తదితర సమాచారమంతా ఇందులో పొందుపరిచారు.

పోస్టాఫీసుల్లో ఆధార్

- ఎన్‌రోల్‌తో పాటు అప్‌డేషన్ సౌకర్యం
- రెండు నెలల్లో కేంద్రాల ఏర్పాటు
- మూడు వందల మందికి ప్రత్యేక శిక్షణ

సాక్షి, సిటీబ్యూరో: పోస్టాఫీసులలో ఆధార్ నమోదు కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు తెలంగాణ తపాలా శాఖ కసరత్తు చేస్తోంది. ఇప్పటికే ప్రధాన పోస్టాఫీసుల్లో ఆధార్ అప్‌డేషన్ కేంద్రాలను ఏర్పాటు చేసిన తపాలా శాఖ.. రాబోయే రెండుమాసాల్లో రాష్ట్ర వ్యాప్తంగా 259 పోస్టాఫీసుల్లో ఆధార్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. సుమారు మూడు వందల మంది తపాలా శాఖ ఉద్యోగులను ఎంపిక చేసి ఆధార్ నమోదు, అప్‌డేషన్ ప్రక్రియపై ప్రత్యేక శిక్షణ ఇప్పిస్తున్నారు. పరీక్ష అనంతరం ఉద్యోగులకు యూఐడీఏఐ ఆథరైజేషన్ సర్టిఫికేట్ అందజేస్తోంది. ప్రతి కేంద్రానికి ముగ్గురు సిబ్బందికి తక్కువ కాకుండా కేటాయించనున్నారు ఇప్పటికే ఆధార్ కంపోజిట్ కిట్‌ల కోసం అర్డర్ ఇచ్చిన పోస్టల్ శాఖ ఇతర సాంకేతిక పరిజ్ఞానాన్ని సమకూర్చుకుంటోంది.

నమోదు ఉచితం

పోస్టాఫీసులోని ఆధార్ కేంద్రాల్లో నమోదు ప్రక్రియ ఉచితం. అప్‌డేషన్‌పై మాత్రం నామమాత్రపు సర్వీసు చార్జీలు వసూలు చేస్తున్నారు. ఇరవై నాలుగు గంటల్లోగా ఈ– ఆధార్ డౌన్‌లోడ్ చేసుకునే వెసులుబాటు కలుగనుంది. నెలన్నర లోపు కొత్త ఆధార్ నమోదు కార్డు, పక్షం రోజుల్లో ఇంటికి ఒరిజినల్ ఆధార్ కార్డు పోస్టు ద్వారా అందేవిధంగా చర్యలు చేపడుతున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో సహా ప్రైవేటు సంస్థలు తమ సేవలను ఆధార్‌తో అనుసంధానం చేయడంతో ఆధార్ తప్పనిసరిగా మారింది. దీంతో ఆధార్ నమోదు, అప్‌డేషన్‌కు తపాలా శాఖ ముందుకొచ్చింది. భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ (యూఐడీఏఐ)తో ఒప్పందం కుదరడంతో ఆధార్ కేంద్రాలను ఏర్పాటుకు తపాలా శాఖ చర్యలు చేపట్టింది.

కొనసాగుతున్న అప్‌డేషన్ కేంద్రాలు

రాష్ట్రంలో మొత్తం 36 ప్రధాన పోస్టాఫీసులు, 826 సబ్ పోస్టాఫీసులన్నాయి. ఇప్పటికే తపాలా శాఖ ప్రధాన పోస్టాఫీసుల్లో అప్‌డేషన్ కేంద్రాలను ప్రారంభించింది. ప్రస్తుతం పోస్టాఫీసుల్లో అందుబాటులో ఉన్న బయోమెట్రిక్ థంబ్ రీడర్‌తో ఆధార్ అప్‌డేట్ ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. ఇప్పటికే బయోమెట్రిక్ డివైజ్ కోసం చెన్నైకు చెందిన సంస్థతో టెండర్ ప్రక్రియ పూర్తి చేశారు. బయోమెట్రిక్ డివైజ్, ఇతరత్రా యంత్రాలు ఏర్పాటు చేసే వరకు మరో రెండు నెలల సమయం పట్టే అవకాశం కనిపిస్తోంది.

రెండు నెలల్లో అందుబాటులోకి..



మరో రెండు నెలల్లో పోస్టాఫీసులో ఆధార్ కేంద్రాలు అందుబాటులో రానున్నాయి. ఇందుకు అన్ని కసరత్తు చేస్తున్నాం ఇప్పటికే ప్రధాన పోస్టాఫీసుల్లో ఏర్పాటు చేసిన ఆధార్ అప్‌డేషన్ కేంద్రాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి. ఆధార్‌లో చేర్పులు, మార్పులు, సవరణల కోసం ఇబ్బంది పడాల్సిన అవసరం లేదు. నామమాత్రపు చార్జీలతో ప్రక్రియను పూర్తి చేసుకోవచ్చు.
– వెన్నం ఉపేంద్ర, సంచాలకులు, తపాలా శాఖ తెలంగాణ సర్కిల్

More transpiration leads more rainfall



Sura Satyanarayana
Principal,
Minority Residential School,
Serilingampally

10th Class Special
Biology (EM)

TRANSPORTATION
THE CIRCULATORY SYSTEM

1 Mark Questions

1. **Observe the given information and answer the question.**

Student	Heartbeat	Pulse rate
Raju	72	72
Ravi	72	72

What is relationship between heartbeat and pulse rate?

A. Both Raju and Ravi's heartbeat and pulse rate equal.

2. **Write the relation between transpiration in plants and rainfall?**

A. 1) Plants release water in the form of water vapour through transpiration which helps to form clouds.
2) When air currents bring air near to clouds, it becomes fully saturated and come down as rain.
3) So more transpiration leads more rain fall.

3. **The lumen size is bigger in vein when compared with artery. Why?**

A. 1) The lumen size of veins is bigger because transportation of more blood volume without any pressure.
2) Besides, the valves occupy space inside veins.

4. **Artery walls are strong and elastic. Why?**

A. Arteries carry blood from heart to different parts of the body. Heart pumps the blood into arteries with a pressure. To withstand the increase in the pressure, the artery walls are strong and elastic.

5. **Which is the largest artery in the body? Why is it big in size?**

A. 1) The largest artery in the body is Aorta.
2) The aorta is big in size because it has to supply oxygenated blood to all the parts of the body except lungs.

Important 2 Marks Questions:

1. Write the differences between right auricle and left auricle?
2. Cockroach has open circulatory system. Why do we call it as open circulatory system? Mention any two animals that have open circulatory system?
3. After learning about blood circulatory system, what changes would you like to bring in your food habits?
4. What happens if the transpiration doesn't takes place in plants?
5. What questions do you pose to your teacher to understand "Blood clotting"?
6. If you get a chance to meet cardiologist, what questions you ask about the problems related heart?
7. Draw the block diagram of double circuit circulation.
8. After knowing about circulatory system, what precautions you would suggest to your elders about edema?


Important 4 Marks Questions

1. Examine the information given below and then write answer to the questions.

Person	Occupation	Age	B.P Reading	Remarks
Ramulu	Farmer	38	120/80	Normal B.P.
Srilatha	Housewife	62	150/120	High B.P.
Prakash	Business man	42	140/110	High B.P.
Kalpana	Teacher	35	90/70	Low B.P.

i) Is there any relation between age and blood pressure? Explain.
ii) What are the effects of high blood pressure?
iii) What are the effects of low blood pressure?
iv) What represent numerator and denominator in B.P. reading?

2. We know that roots absorb water with minerals from soil. Root hair plays an important role in absorbing water. Explain how plants absorb water through root hair.
3. If the valves in veins of the legs fail to stop the flow of blood, what could be the consequences of this failure?
4. How can you prove that the water transport through the xylem?
5. Draw a block diagram to explain single and double circulation. Write differences between them.
6. Observe the Heart diagram and answer the following questions.



i) Write the parts of A, B, C, D, E, F.
ii) Name the blood vessed that carries deoxygenated blood to chamber A
iii) Name the blood versel that carries oxygenated blood to chamber "B"

Choose the correct answer

1. The term "cardiac" refers to which organ?
1) Heart 2) Vein
3) Lymph 4) Capillary
2. On which side of the human heart is low in oxygen?
1) Left ventricle 2) Right auricle
3) Right ventricle 4) Both 1 and 2
3. Which structures of the heart control the flow of the blood?
1) Arteries 2) Veins
3) Valves 4) Capillaries
4. Which of the following opinions is correct?
1) Ravi said xylem and phloem cells are arranged one upon the other to form a tube like structure
2) John said, xylem and phloem are not separate tube like structures
3) Salma said, xylem and phloem cells connect together to form a tube like structure
4) Hari said, because of its shape xylem and phloem cells said to be tube like structures
5. An Aphid pierces its proboscis into the ___ to get plant juices.
1) Xylem 2) Phloem
3) Cambium 4) Vascular bundle
6. Heart is most important part in transport system. For smooth functioning of heart one should:
1) Take nutritious food
2) Do exercise daily
3) Habituated to smoking 4) 1, 2
7. The membrane that covers the lungs is "Pleura". The two layered membrane that covers the heart is:
1) Pleura 2) Pericardium
3) Cerebro spinal 4) Sclera
8. The word "pulmonary" refers to:
1) Heart 2) Lungs
3) Kidneys 4) Liver
9. The valves that present between right atrium and right ventricle are:
1) Bicuspid valves
2) Tricuspid valves
3) Pulmonary vales
4) Mitral valves
10. The valves that present between left atrium and left ventricle are:
1) Mitral valves
2) Tricuspid valves
3) Pulmonary valves
4) Aortic valves
11. Lower part of the legs of Raju was swollen due to overnight journey in sitting position without moving. This stage is called:
1) Hypoxia 2) Hyperemia
3) Edema 4) Clotting of blood
12. The pulse rate of children over 10 years and adults including senior citizens is:
1) 70 -10 2) 60 -110
3) 80 - 120 4) 90 - 120
13. The pulse rate of well trained adult athletes is:
1) 40 - 60 2) 60 - 100
3) 70 - 130 4) 90 - 120
14. Stethoscope was discovered by:
1) Calvin 2) Laennec
3) William Harvey 4) Landsteiner
15. The largest artery in our body is:
1) Pulmonary artery 2) Cardiac artery
3) Aorta 4) Inferior artery
16. The blood vessels which collect blood from upper parts (head) of the body are:
1) Superior vena cava
2) Inferior vena cava
3) Pulmonary veins 4) Cardiac veins
17. The whole processes of cardiac cycle is approximately completed in:
1) 0.8 sec 2) 0.9 sec
3) 0.10 sec 4) 0.11 sec
18. The liquid portion of the blood with nutrients that flows out of capillaries is:
1) Tissue fluid 2) Serum
3) Plasma 4) Trambin
19. The natural protoplasmic movements seen in amoeba are:
1) Drownian movements
2) Brownian movements
3) Peristaltic movements
4) Ciliated movement
20. The first eucoelomate animals are:
1) Platy helminthes 2) Nematy helminthes
3) Annelids 4) Arthropods
21. Open type of circulatory system is present in:
1) Cockroach 2) Earth warm
3) Humans 4) Frog

KEY

1) 1 2) 4 3) 3 4) 3 5) 2 6) 4
7) 2 8) 2 9) 2 10) 1 11) 3 12) 2
13) 1 14) 2 15) 3 16) 1 17) 1 18) 1
19) 2 20) 3 21) 1

సార్క్ దేశాల విపత్తు నిర్వహణ కేంద్రం ఎక్కడ ఉంది?



బొమ్మనబోయిన శ్రీనివాస్
సీనియర్ ఫ్యాకల్టీ

ప్రకృతి వైపరీత్యాలు

మాదిరి ప్రశ్నలు

1. భారతదేశంలో తరచుగా తుఫానులకు గురయ్యే ప్రాంతాలు ఏవి?
ఎ) తూర్పు, ఈశాన్య ప్రాంతాలు
బి) తూర్పు, ఆగ్నేయ ప్రాంతాలు
సి) పశ్చిమ, నైరుతి ప్రాంతాలు
డి) పశ్చిమ, వాయవ్య ప్రాంతాలు

2. వరదలు ఎక్కువగా సంభవించే మైదాన ప్రాంతాలు ఏవి?
ఎ) గంగా సింధూ మైదానం
బి) దక్కన్ పీఠభూమి మైదాన ప్రాంతం
సి) కృష్ణా- గోదావరి డెల్టా మైదానం
డి) గంగా-బ్రహ్మపుత్ర మైదానం

3. దక్షిణ భారతదేశంలో తీవ్ర కరువుకు గురయ్యే ప్రాంతం ఏది?
ఎ) రాయలసీమ (ఆంధ్రప్రదేశ్)
బి) కొంగునాడు (తమిళనాడు)
సి) దక్షిణ తెలంగాణ
డి) వయనాడు (కేరళ)

4. కింది వాటిలో వేగంగా వచ్చే విపత్తులు కానివి ఏవి?
ఎ) అగ్నిపర్వతాలు పగిలిపోవడం
బి) కొండ చరియలు విరిగిపడటం
సి) వరదలు రావడం
డి) కరువుకాటకాలు సంభవించడం

5. కింది వాటిలో విపత్తుల నిర్వహణ చర్యలకు సంబంధించనిది ఏది?
ఎ) విపత్తులు రాకుండా ఆపడం
బి) విపత్తుల ప్రభావాన్ని తగ్గించడం
సి) విపత్తులను ఎదుర్కొనే సంసిద్ధతను ఏర్పరచడం
డి) పైవేవీ కావు

6. 'సునామీ' అనే పదంలో 'సు' అంటే జపాన్ భాషలో అర్థమేమిటి?
ఎ) అల బి) ప్రమాదం
సి) సముద్రం డి) రేవు

7. సునామీకి సంబంధించి కింది వాటిలో సరైంది ఏది?
ఎ) సునామీ అలలు తీరాన్ని చేరుతున్న ప్పుడు వాటి వేగం, తరంగ దైర్ఘ్యం తగ్గుతుంది
బి) సముద్రంలో భూపలకల కదలికల వల్ల, అగ్నిపర్వతాల విస్ఫోటనం వల్ల, కొండచరియలు విరిగిపడటం వల్ల సునామీ వస్తుంది
సి) రోజులో ఏ సమయంలోనైనా సునామీ సంభవించవచ్చు
డి) పైవన్నీ సరైనవే

8. తక్కువ వర్షపాతం కురవడం అంటే?
ఎ) సగటు వర్షపాతం కంటే తక్కువగా వర్షం పడటం
బి) సగటు వర్షపాతం కంటే 20-59 శాతం తక్కువగా వర్షం పడటం
సి) సగటు వర్షపాతం కంటే 19 శాతం ఎక్కువ నుంచి 19 శాతం తక్కువ వరకు వర్షపాతం ఉండడం
డి) సగటు వర్షపాతంలో 60 శాతం కంటే తక్కువగా వర్షం పడటం

9. కరువు ప్రభావం వల్ల ఏర్పడే తీవ్ర పరిణామాల్లో కింది వాటిలో లేనిది ఏది?
ఎ) భూగర్భ నీటిమట్టం పడిపోతుంది
బి) ప్రజల వలసలు పెరుగుతాయి
సి) వ్యవసాయ అనుబంధ రంగాల్లోని ప్రజల కొనుగోలు శక్తి పడిపోతుంది
డి) పైవేవీ కావు

10. IWMPను విస్తరించండి.
ఎ) Integrated Watershed Management Programme
బి) Internal Water Management Programme
సి) Integrated Water Maintenance Project
డి) Internal Watershed Management Project

11. 'టెర్రరిజం' (ఉగ్రవాదం) అనే ఆంగ్ల పదం 'Terrorisme' అనే ఏ భాషాపదం నుంచి ఉద్భవించింది?
ఎ) గ్రీక్ బి) ఫ్రెంచ్
సి) లాటిన్ డి) ఇటాలియన్

12. భూకంపం సంభవించే ప్రాంతాన్ని ఏమని పిలుస్తారు?
ఎ) భూకంప నాభి
బి) భూకంప అధికేంద్రం
సి) భూకంప ద్రోణి
డి) భూకంప పరివాహం

13. భూకంపాలను నమోదు చేసే కేంద్రాలకు మొదటగా చేరే తరంగాలు ఏవి?
ఎ) P తరంగాలు బి) S తరంగాలు
సి) M తరంగాలు డి) L తరంగాలు

14. కింది వాటిలో 'ర్యాలీ తరంగాలు' ఏవి?
ఎ) P తరంగాలు బి) S తరంగాలు
సి) T తరంగాలు డి) L తరంగాలు

15. భూ ఉపరితలంపై నష్టానికి కారణమవుతున్న భూకంప తరంగాలు ఏవి?
ఎ) ప్రాథమిక తరంగాలు
బి) గౌణ తరంగాలు సి) దీర్ఘ తరంగాలు
డి) చర్యశీలా తరంగాలు

16. లోతునాభి (Deep Focus) భూకంపాలు అంటే?
ఎ) భూకంప నాభి లోతు 300కి.మీ. కంటే అధికంగా ఉండి ఏర్పడే భూకంపాలు
బి) భూకంప నాభి లోతు 500కి.మీ. కంటే అధికంగా ఉండి ఏర్పడే భూకంపాలు
సి) భూకంప నాభి లోతు 300కి.మీ.- 500కి.మీ. మధ్య ఉండి ఏర్పడే భూకంపాలు
డి) భూకంప అభికేంద్రానికి అతి లోతుగా ఏర్పడే భూకంపాలు

17. కింది వాటిలో భూకంపాలు సంభవించడానికి కారణం కానిది ఏది?
ఎ) హిమ సంపాతాలు
బి) భూపాతాలు
సి) అత్యధిక స్థాయిలో అంతర్భూజల నిక్షేపాలను వినియోగించడం
డి) పైవేవీ కావు

18. అత్యధికంగా భూకంపాలు సంభవించే ప్రాంతాల్లో కింది వాటిలో లేనిది ఏది?
ఎ) అలూషియన్ ద్వీపాలు
బి) కాకసస్ పర్వతాలు
సి) కురైల్ ద్వీపాలు డి) అక్సెపీ పర్వతాలు

19. కింది వాటిలో అత్యంత తీవ్ర భూకంపం ఏది?
ఎ) కోయనా భూకంపం (మహారాష్ట్ర- 1967)
బి) ఉత్తర కాశీ భూకంపం (ఉత్తరప్రదేశ్- 1991)
సి) లాతూరు భూకంపం (మహారాష్ట్ర- 1993)
డి) భుజ్ భూకంపం(గుజరాత్- 2001)

20. 'ఫుజిటా స్కేలు' ఏ ప్రకృతి విధ్వంసాన్ని వర్గీకరిస్తుంది?
ఎ) భూకంపాలు బి) టోర్నెడోలు
సి) సునామీలు డి) భూపాతాలు

21. జాతీయ విపత్తుల నిర్వహణ దినోత్సవాన్ని ఎప్పుడు నిర్వహిస్తారు?
ఎ) డిసెంబర్ 28 బి) అక్టోబర్ 29
సి) మే 10 డి) జూన్ 27

22. సాధారణంగా సునామీ సగటు వేగం ఎంత ఉంటుంది?
ఎ) 800 కి.మీ./గం.
బి) 500 కి.మీ./గం.
సి) 1000 కి.మీ./గం.
డి) 200 కి.మీ./గం.

23. ఇంటర్నేషనల్ సునామీ ఇన్ఫర్మేషన్ సెంటర్ ఎక్కడ ఉంది?
ఎ) ఇవా (హవాయి)
బి) హోనోలులు (హవాయి)
సి) పాల్మర్ (అలస్కా) డి) గోవా

24. జాతీయ విపత్తు నిర్వహణ ప్రాధికార సంస్థను ఏ సంవత్సరంలో నెలకొల్పారు?
ఎ) 2005 బి) 2006
సి) 2008 డి) 2009

25. జాతీయ విపత్తు స్పందన దళం (National Disaster Response Force) ప్రధాన కార్యాలయం ఎక్కడ ఉంది?
ఎ) హైదరాబాద్ బి) చెన్నై
సి) న్యూఢిల్లీ డి) ముంబై

26. కింది వాటిలో విపత్తు నిర్వహణ చర్యల్లో భాగం కాని కార్యక్రమం ఏది?
ఎ) సహాయక చర్యలు చేపట్టడం
బి) నియంత్రణ
సి) పునరావాసం కల్పించడం
డి) ఉపశమన చర్యలు

27. నేషనల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ చైర్మన్‌గా ఎవరు వ్యవహరిస్తారు?
ఎ) కేంద్ర హోం మంత్రి
బి) కేంద్ర రక్షణ మంత్రి
సి) కేంద్ర పర్యావరణ విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి
డి) ప్రధానమంత్రి

28. 'డిజాస్టర్' (విపత్తు) అనే ఆంగ్ల పదం 'Dusaster' అనే గ్రీకు పదం నుంచి వచ్చింది. దాని అర్థం ఏమిటి?
ఎ) ప్రమాదకరమైన పక్షి
బి) దుష్ట రాక్షసి సి) చెడు నక్షత్రం
డి) శాంతి దేవత

29. రిక్టర్ స్కేల్‌పై భూకంప తీవ్రత 7.0గా నమోదైతే, అది ఎన్ని అణుబాంబుల శక్తితో సమానంగా అంచనా వేస్తారు?
ఎ) 100 బి) 1000
సి) 10 డి) 10,000

30. ఇప్పటివరకు అత్యధిక ప్రాణ నష్టం కలిగించిన తుఫాన్ ఏది?
ఎ) కత్రినా బి) టిప్
సి) భోలా డి) ఐలా

31. భూకంప సముద్ర తరంగం అంటే?
ఎ) భూకంపం బి) సునామీ
సి) టోర్నెడో డి) భూపాతం

32. 'టోర్నెడో' అనే ఆంగ్ల పదం 'Tronada' అనే స్పానిష్ భాషాపదం నుంచి వచ్చింది. దాని అర్థం ఏమిటి?
ఎ) గాలి తుఫాను బి) మెరుపుల వర్షం
సి) భయంకరమైన ఉరుము
డి) ఉరుముల తుఫాను

33. అతి తీవ్రమైన టోర్నెడోల వాయువేగం గంటకు ఎన్ని కిలోమీటర్లు?
ఎ) 100 పైన బి) 200 పైన
సి) 300 పైన డి) 500 పైన

34. కాన్సాస్ (USA) నగరంలోని ఒక పిండి బస్తా ఏ ప్రకృతి విపత్తు వల్ల 177 కి.మీ. దూరంలోని ప్రదేశంలో లభించింది?
ఎ) సునామీ బి) భూపాతం
సి) వరదలు డి) టోర్నెడో

35. ప్రపంచంలోనే అత్యంత తీవ్రమైన టోర్నెడోలు ఏ దేశంలో సంభవిస్తున్నాయి?
ఎ) యు.ఎస్.ఎ. బి) కెనడా
సి) బంగ్లాదేశ్ డి) న్యూజిలాండ్

36. భూపాతాలకు దారితీసే ప్రధాన కారణాల్లో కింది వాటిలో లేనిది ఏది?
ఎ) భూసహజ ప్రకంపనలు
బి) అటవీ నిర్మూలన
సి) శిలా శైథిల్యం డి) గనుల తవ్వకం

37. 'అంతర్జాతీయ ప్రకృతి వైపరీత్యాల తగ్గింపు దశాబ్దం'గా యూఎన్‌వో ఏ కాలాన్ని ప్రకటించింది?
ఎ) 2000-2010 బి) 1990-2000
సి) 2005-2015 డి) 2010-2020

38. కింది వాటిలో 'కేంద్రీయ ఉద్వేదనం' ద్వారా ఏర్పడిన అగ్నిపర్వతం ఏది?
ఎ) ఎట్నా బి) క్రాకటోవా
సి) కిలిమంజారో డి) హెల్యాకోలా

39. కింది వాటిలో ప్రపంచ మధ్య పర్వత మేఖలలో ఉన్న అగ్నిపర్వతం ఏది?
ఎ) వెసూవియస్ బి) ఫ్యూజియామా
సి) బారెన్ డి) మానాలోవా

40. 'మధ్యధరా సముద్రపు దీపస్తంభం' అని ఏ అగ్నిపర్వతాన్ని పిలుస్తారు?
ఎ) కిలిమంజారో బి) స్ట్రాంబోలి
సి) నార్కొండం డి) ఫ్యూజియామా

41. సార్క్ దేశాల విపత్తు నిర్వహణ కేంద్రం ఎక్కడ ఉంది?
ఎ) ఢాకా బి) కొలంబో
సి) ఖాట్మండ్ డి) న్యూఢిల్లీ

42. ప్రపంచ విపత్తు నివేదికను ఎవరు తయారు చేస్తారు?
ఎ) యూఎన్‌వో
బి) ఇంటిగ్రేటెడ్ ప్యానెల్ ఆన్ క్లైమేట్ చేంజ్
సి) ఇంటర్నేషనల్ రెడ్‌క్రాస్ సొసైటీ
డి) ఇంటర్నేషనల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ ఆర్గనైజేషన్

43. విపత్తు నిర్వహణలో అత్యంత ముఖ్యమైన అంశం ఏది?
ఎ) ఉపశమన చర్యలు
బి) విపత్తు హెచ్చరిక సి) పునరావాసం
డి) నష్ట నివారణ చర్యలు

సమాధానాలు

1) బి	2) డి	3) ఎ	4) డి	5) ఎ
6) డి	7) డి	8) బి	9) డి	10) ఎ
11) బి	12) ఎ	13) ఎ	14) డి	15) సి
16) ఎ	17) డి	18) బి	19) డి	20) బి
21) బి	22) ఎ	23) బి	24) ఎ	25) సి
26) బి	27) డి	28) సి	29) ఎ	30) సి
31) బి	32) డి	33) బి	34) డి	35) సి
36) ఎ	37) బి	38) ఎ	39) ఎ	40) బి
41) డి	42) సి	43) బి		



టీఎస్‌పీఎస్సీ
టీఆర్‌టీ
ఎస్‌జీటీ - సోషల్ స్టడీస్
ప్రత్యేకం

గతంలో వచ్చిన ప్రశ్నలు

1. ఆఫ్రికాలోని 'గుడ్‌హోప్ అగ్రం' వద్ద భూకంపం సంభవించింది. దాని 'S' తరంగాలు కింది వాటిలో ఏ ప్రాంతానికి ముందుగా చేరుతాయి? *(డీఎస్సీ-2012)*
ఎ) బ్రెజిల్ బి) ఈజిప్ట్
సి) ఆస్ట్రేలియా డి) అంటార్కిటికా

2. 2004లో హిందూ మహాసముద్రంలో వచ్చిన చారిత్రాత్మక సునామీ మాగ్నిట్యూడ్ ఎంత? *(డీఎస్సీ-2012)*
ఎ) 6.0 బి) 7.0
సి) 8.0 డి) 9.0

3. ప్రపంచంలో అత్యంత చురుకుగా ఉన్న అగ్నిపర్వతం ఏది? *(టెట్-2017)*
ఎ) మౌంట్ వెసూవియస్
బి) స్ట్రాంబోలి
సి) మౌంట్ కిలిమంజారో
డి) ఫ్యూజియామా

4. మెక్సికో సింధుశాఖలో ఏర్పడే చక్రవాతాలను ఏమంటారు? *(టెట్ - 2014)*
ఎ) టైఫూన్లు బి) హరికేన్లు
సి) సైక్లోన్లు డి) విల్లీ-విల్లీ

5. ద్రవ పదార్థాల ద్వారా ప్రసరించలేని భూకంప తరంగాలు ఏవి? *(డీఎస్సీ-2006)*
ఎ) S తరంగాలు బి) M తరంగాలు
సి) L తరంగాలు డి) P తరంగాలు

సమాధానాలు

1) బి 2) డి 3) బి 4) బి 5) ఎ

బుల్లితెర www.sakshi.com

SAKSHI TV

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 గుడ్ మార్నింగ్
ఉ.07.30 కేఎస్ఆర్ లైవ్ షో
ఉ.08.30 న్యూస్ ఫీచర్
ఉ.09.00 రీజనల్ న్యూస్
ఉ.09.30 బతుకు చిత్రం
ఉ.10.30 జనపథం
ఉ.11.30 న్యూస్ ఫీచర్
మ.02.30 డాక్టర్స్ టైమ్
సా.04.30 మార్గం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
సా.06.00 రీజనల్ న్యూస్
రా.07.30 పొలిటికల్ కారిడార్
రా.08.00 ఫోర్త్ ఎస్టేట్
రా.09.00 న్యూస్ 360
రా.09.30 మ్యాగజైన్ స్టోరీ
రా.10.30 స్క్రీన్‌ప్లే

GEMINI

07.00 అమృత కలశం
07.30 అనుగ్రహం
08.00 శ్రీ ఆంజనేయం
08.30 **మిస్టర్ పర్‌ఫెక్ట్ (సినిమా)**
11.30 నాగిని 2
12.00 నువ్వు నాకు నచ్చావ్
12.30 చక్రవాకం
13.00 నందిని
13.30 మొగలిరేకులు
14.00 అమ్మ నేను ఓ అమ్మాయి
14.30 శిరిడి సాయి
15.00 **ప్రేమమ్ (సినిమా)**
18.00 ప్రతిఘటన
18.30 శ్రీ ఆంజనేయం
19.00 నాతిచరామి
19.30 జయ జయ వినాయక
20.00 మాతృదేవోభవ
20.30 శనీశ్వరుని దివ్యచరిత్ర
21.00 నందిని
21.30 జాక్‌పాట్–2
22.30 **ఖలేజా (సినిమా)**

maa

06.30 సిల్వర్ స్క్రీన్
07.00 హరహర మహాదేవ
08.00 రాశిఫలాలు దినఫలం
08.30 జానకి రాముడు
09.00 **మీలో ఎవరు కోటీశ్వరుడు (సినిమా)**
12.00 **నాన్న నేను నా బాయ్‌ఫ్రెండ్స్ (సినిమా)**
14.30 **చెన్నై ఎక్స్‌ప్రెస్ (సినిమా)**
18.00 ఉయ్యాలా జంపాలా
18.30 అగ్నిసాక్షి
19.00 లక్ష్మీ కళ్యాణం
19.30 కార్తీకదీపం
20.00 కోయిలమ్మ
20.30 కుంకుమ పువ్వు
21.00 సుందరకాండ
21.30 పవిత్ర బంధం
22.00 నీలి కలువలు
22.30 స్టార్ మా పరివార్ అవార్డ్స్ 2017

Z తెలుగు

07.30 శుభోదయం
08.00 2018 రాశిఫలాలు
09.00 **బాబు బంగారం (సినిమా)**
12.00 **జీ గోల్డెన్ అవార్డ్స్ 2017**
18.00 పక్కింటి అమ్మాయి
18.30 పున్నాగ
19.00 అమెరికా అమ్మాయి
19.30 ముద్దమందారం
20.00 దటీజ్ మహాలక్ష్మి
20.30 ఎవరే నువ్వు మోహిని
21.00 కళ్యాణ వైభోగం
21.30 ముత్యాల ముగ్గు
22.00 సూర్యవంశం
22.30 ముద్దమందారం

STAR SPORTS 1

08.00 క్రికెట్ ఆల్ రౌండర్: ఇండియా వర్సెస్ ఆస్ట్రేలియా 1వ వన్డే
08.10 క్రికెట్ ఆల్ రౌండర్: ఇండియా వర్సెస్ ఆస్ట్రేలియా 2013 వన్డే
08.50 రంజీ ట్రోఫీ 2017/18: ఫైనల్ డే 4: ఢిల్లీ వర్సెస్ విదర్భ లైవ్
16.00 ద విరాట్ ఇయర్ 2017
16.30 న్యూజిలాండ్ టూర్ ఆఫ్ ఇండియా 2016 హైలైట్స్: 3వ వన్డే
18.00 ఇండియన్ సూపర్ లీగ్ 2017/18 హైలైట్స్
19.00 ప్రీమియర్ బ్యాడ్మింటన్ లీగ్ 2017/18: ప్రీ షో లైవ్
19.20 ప్రీమియర్ బ్యాడ్మింటన్ లీగ్ 2017/18: లైవ్ బెంగళూర్ టాప్ గన్స్ వర్సెస్ ముంబై రాకెట్స్
22.00 సౌతాఫ్రికా టూరాఫ్ ఇండియా 2015 హైలైట్స్: 2వ వన్డే

TEN 1

06.00 ఎల్‌సీటీవీ: రౌండ్ 1 జేజింగ్ సర్క్యూట్ లైవ్
06.30 ఎన్‌బీఏ రెగ్యులర్ సీజన్ 2017/18: ఫీనిక్స్ వర్సెస్ ఫిలాడెల్ఫియా
09.00 వోల్వో ఓషన్ రేస్ 2017/18: ప్రీ రేస్ అఫీషియల్ డాక్యుమెంటరీ
10.00 డబ్ల్యూడబ్ల్యూఈ: స్మాక్‌డౌన్
17.00 డబ్ల్యూడబ్ల్యూఈ సండే ధమాల్

SONY SIX

12.30 కేఎఫ్‌సీ టీ20 బిగ్ బ్యాష్ లీగ్ 2017/18: సిడ్నీ థండర్ వర్సెస్ హోబర్ట్ హరికేన్స్ లైవ్
16.00 కేఎఫ్‌సీ టీ20 బిగ్ బ్యాష్ లీగ్ 2017/18: పెర్త్ స్కార్చర్స్ వర్సెస్ సిడ్నీ సిక్సర్స్ లైవ్



సోనీ సిక్స్
మ.12.30: కేఎఫ్‌సీ టీ20 బిగ్ బ్యాష్ లీగ్ 2017/18: సిడ్నీ థండర్ × హోబర్ట్ హరికేన్స్




సోనీ సిక్స్
సా.04.00: కేఎఫ్‌సీ టీ20 బిగ్ బ్యాష్ లీగ్ 2017/18: పెర్త్ స్కార్చర్స్ × సిడ్నీ సిక్సర్స్ లైవ్


టీవీలో ఈరోజు సినిమాలు




జెమిని మూవీస్
ఉ.07.00 అమ్మోరు తల్లి
ఉ.09.30 ఉలవచారు బిర్యాని
మ.12.00 గ్యాంగ్ లీడర్
మ.03.00 చెప్పవే చిరుగాలి
రా.09.00 తుఫాన్



మూవీస్ నౌ
ఉ.09.45 మినియన్స్
ఉ.11.30 జురాసిక్ పార్క్
మ.01.30 ద జంగిల్ బుక్
మ.03.20 స్పెక్ట్రే
రా.09.00 ద రెవెనెంట్



హెచ్‌బీవో
ఉ.06.00 ట్రెసర్స్
ఉ.07.27 స్టోర్క్స్
ఉ.10.53 సూసైడ్ స్క్వాడ్
సా.06.59 మీట్ ద ఫాకర్స్
రా.09.00 మ్యాన్ ఆఫ్ స్టీల్



స్టార్ మూవీస్
ఉ.06.32 జూమ్
ఉ.08.13 ద క్రూడ్స్
ఉ.11.36 డాక్టర్ స్ట్రేంజ్
మ.01.46 ఫైండింగ్ డోరీ
రా.09.00 ఫ్రోజెన్



మా మూవీస్
ఉ.07.00 ఆనంద్
ఉ.09.00 డాన్
మ.12.00 ఖుషి
సా.06.00 భలే భలే మగాడివోయ్
రా.09.00 మాస్



జీ సినిమా
ఉ.07.30 కొరియర్ బాయ్ కళ్యాణ్
మ.12.02 ఫిర్ హెరా ఫేరీ
మ.03.20 వివాహ్
రా.09.00 బాఘీ
రా.11.49 ఆర్య: ఏక్ దీవానా

వెండితెర తెలుగు/ఇంగ్లీష్/హిందీ

2 కంట్రీస్: ఆసియన్ జీపీఆర్ (కూకట్‌పల్లి) ఉ.10.35, సా.4.20, రా.10.25; ఆసియన్ సినీస్క్వేర్ (ఉప్పల్) ఉ.10.20, మ.1.30, రా.7.50, 11.00; ఆసియన్ ఎమ్ క్యూబ్ (అత్తాపూర్) ఉ.10.40, సా.4.30; అంజలి (సికింద్రాబాద్) 11.15, 2.15, 6.15, 9.15; అంబ (మెహదీపట్నం) 11.30, 2.30, 6.30, 9.30; బీవీకే మల్టీప్లెక్స్ (ఎల్బీనగర్) ఉ.10.50, సా.4.30; సినీప్లానెట్ మల్టీప్లెక్స్ (కొంపల్లి) ఉ.10.35, మ.1.40, రా.7.45; సినీపోలీస్ (కూకట్‌పల్లి) మ.1.15, రా.7.30; సినీపోలీస్ (మల్కాజ్‌గిరి) మ.12.45, సా.6.55; సినీపోలీస్ (అత్తాపూర్) సా.4.40, రా.10.20; ఐనాక్స్ (బంజారాహిల్స్) ఉ.10.50, రా.7.50; ఐనాక్స్ ఎంపీ మాల్ (కాచిగూడ) మ.1.15, మ.3.55; కోణార్క్ (దిల్‌సుఖ్‌నగర్) 11.15, 2.15, 6.15, 9.15; కళ్యాణి (బోయిన్‌పల్లి) 11.00, 2.00, 6.00, 9.00; మిరాజ్ శాలిని శివాని (దిల్‌సుఖ్‌నగర్) ఉ.10.30, సా.4.55; లక్ష్మి (శంషాబాద్) 11.30, 2.30, 6.15, 9.15; లక్ష్మీకళ (మూసాపేట్) 11.15, 2.45, 6.15, 9.45; మెట్రో సినిమా (బహదూర్‌పుర) 11.30, 2.30, 6.00, 9.00; ప్రసాద్స్ మల్టీప్లెక్స్ (ఎన్.టి.ఆర్.గార్డెన్స్) ఉ.11.00, సా.5.00, రా.11.00; పి.వి.ఆర్. సెంట్రల్ మ.1.30, రా.7.20; పి.వి.ఆర్. ఫోరమ్‌మాల్ (కూకట్‌పల్లి) ఉ.11.20, సా.4.20, రా.10.40; పి.వి.ఆర్. ఇనార్బిట్ మాల్ ఉ.11.00, రా.7.45; ఆసియన్ రాధిక మల్టీప్లెక్స్ (కాప్రా) ఉ.10.30, రా.7.25; రాఘవేంద్ర (మల్కాజ్‌గిరి) 11.15, 2.15, 6.15, 9.15; శివగంగ (దిల్‌సుఖ్‌నగర్) ఉ.11.00, సా.6.00; స్వప్న (కాటేదాన్) 11.30, 2.30, 6.15, 9.15; శివపార్వతి (కూకట్‌పల్లి) 11.15, 2.30, 6.15, 9.30; సత్యం (అమీర్‌పేట్) 11.45, 2.45, 6.45, 9.45; శ్రీదేవి (ఆర్.సి.పురం) 11.15, 2.15, 6.15, 9.15; శ్రీనివాస (ఉప్పల్) 11.15, 2.15, 6.15, 9.15; శ్రీసాయిపూజ (సూరారం) 11.00, 2.00, 6.00, 9.00; శ్రీదేవి (చిలకలగూడ) 11.30, 2.30, 6.30, 9.30; సూపర్ (బాలాపూర్) ఉ.11.00, మ.2.00; శ్రీప్రేమ (తుక్కుగూడ) 11.00, 2.00, 6.00, 9.00; ఎస్.వి.సి. మహాలక్ష్మి (కొత్తపేట్) 11.00, 2.00, 6.00, 9.00; శ్రీరమణ (అంబర్‌పేట్) 11.00, 2.00, 6.00, 9.00; స్వప్న (అబిడ్స్) 11.30, 2.30, 6.00, 9.15; శ్రీమయూరి (ఆర్‌టీసీ క్రాస్‌రోడ్స్) 11.00, 2.00, 6.00, 9.00; విష్ణు (వనస్థలిపురం) 11.15, 2.15, 6.15, 9.15; యాదగిరి 11.30, 2.30, 6.00, 9.00; టాకీటౌన్ (ఈసీఐఎల్ క్రాస్‌రోడ్స్) ఉ.11.00, మ.2.30, సా.6.00;

ఒక్క క్షణం: ఆసియన్ ఎమ్ క్యూబ్ (అత్తాపూర్) ఉ.10.40, మ.1.40, సా.4.20, రా.7.35, 10.20; ఆసియన్ సినీస్క్వేర్ (ఉప్పల్) ఉ.10.35, మ.1.40, సా.4.25, రా.7.35, 10.35; ఆసియన్ జీపీఆర్ (కూకట్‌పల్లి) ఉ.10.40, మ.1.30, రా.7.25; ఆరాధన (తార్నాక) 11.00, 2.00, 6.00, 9.00; బీవీకే మల్టీప్లెక్స్ (ఎల్బీనగర్) ఉ.11.00, సా.4.30; బిగ్ సినిమాస్ (అమీర్‌పేట్) ఉ.11.00, సా.4.30; సినీప్లానెట్ మల్టీప్లెక్స్ (కొంపల్లి) ఉ.10.25, మ.1.20, రా.7.25, 10.20; సినీపోలీస్ (కూకట్‌పల్లి) ఉ.10.30, మ.1.45, రా.7.30; సినీపోలీస్ (మల్కాజ్ గిరి) ఉ.10.00, సా.4.10, రా.7.45; సినీపోలీస్ (అత్తాపూర్) ఉ.10.30, మ.1.20, రా.7.10; ఇంద్ర (కర్మన్‌ఘాట్) 12.00, 3.00, 7.00, 10.00; ఐనాక్స్ (బంజారాహిల్స్) ఉ.10.50, మ.3.30, రా.11.00; ఐనాక్స్ ఎంపీ మాల్ (కాచిగూడ) ఉ.10.00, మ.3.10, రా.11.00; లక్ష్మీకళ (మూసాపేట్) 11.00, 2.30, 6.00, 9.30; మల్లికార్జున (కూకట్‌పల్లి) మ.1.15, రా.8.00; మిరాజ్ శాలిని శివాని (దిల్‌సుఖ్‌నగర్) ఉ.10.45, మ.2.00, రా.8.00, 11.00; ప్రసాద్స్ మల్టీప్లెక్స్ (ఎన్.టి.ఆర్.గార్డెన్స్) ఉ.11.30, సా.5.15, రా.11.00; పి.వి.ఆర్. ఇనార్బిట్‌మాల్ ఉ.11.00, సా.4.30, రా.11.00; పి.వి.ఆర్. సినీప్లెక్స్ (బంజారాహిల్స్) ఉ.10.35, రా.7.25; పి.వి.ఆర్. సెంట్రల్ ఉ.10.30, మ.1.45, రా.7.45, 11.00; పి.వి.ఆర్. ఫోరమ్ మాల్ (కూకట్‌పల్లి) ఉ.10.00, మ.1.15, సా.4.30, రా.7.45, 11.00; రాఘవేంద్ర (మల్కాజ్‌గిరి) 11.15, 2.15, 6.15, 9.15; రుక్మిణి (పటాన్‌చెరు) 11.00, 2.00, 6.00, 9.00; రాధిక మల్టీప్లెక్స్ (కాప్రా) ఉ.10.30, సా.4.35, రా.10.25; రాజధాని (దిల్‌సుఖ్‌నగర్) 11.15, 2.15, 6.15, 9.15; శ్రీరమణ (అంబర్‌పేట్) 11.00, 2.00, 6.00, 9.00; షా (హెచ్.ఎం.టి.చింతల్) ఉ.11.15, సా.6.15; శివగంగ (దిల్‌సుఖ్‌నగర్) మ.2.00; స్వప్న (కాటేదాన్) ఉ.11.15, మ.2.15, రా.9.00; సూపర్ (బాలాపూర్) సా.6.00, రా.9.00; శారద (కాప్రా) 11.00, 2.00, 6.00, 9.00; సంధ్య 11.00, 2.00, 6.00, 9.00; స్వప్న (అబిడ్స్) 11.30, 2.30, 6.00, 9.00; స్వప్న (కాటేదాన్) 11.15, 2.15, 6.00, 9.00; వెంకటాద్రి 11.15, 2.15, 6.15, 9.15; విజేత (బోరబండ) 11.00, 2.00, 6.00, 9.00; విమల్ 11.00, 2.00, 6.00, 9.00; శ్రీదేవి (ఆర్.సి.పురం) 11.15, 2.15, 6.15, 9.15; టాకీటౌన్ ఉ.11.15, సా.6.00, రా.9.15; తాళ్లూరి థియేటర్స్ (కుషాయిగూడ) 11.00, 2.00, 6.00, 9.00;

MCA (మిడిల్ క్లాస్ అబ్బాయి): ఆసియన్ సినీస్క్వేర్ (ఉప్పల్) ఉ.10.30, మ.1.25, సా.4.30, రా.7.25, 10.30; ఆసియన్ జీపీఆర్ (కూకట్‌పల్లి) ఉ.10.40, సా.4.20, రా.7.20, 10.20; ఆసియన్ ఎమ్ క్యూబ్ (అత్తాపూర్) ఉ.10.30, మ.1.30, సా.4.20, రా.7.30, 10.30; ఆరాధన (తార్నాక) 11.00, 2.00, 6.00, 9.00; బీవీకే మల్టీప్లెక్స్ (ఎల్బీనగర్) ఉ.10.30, మ.1.50, సా.4.40, రా.7.30, 10.30; భ్రమరాంబ (కూకట్‌పల్లి) 11.15, 2.30, 6.15, 9.30; బిగ్ సినిమాస్ (అమీర్‌పేట్) ఉ.10.10, 10.30, మ.1.30, సా.4.30, రా.7.20, 7.30, 10.30; భుజంగ (జీడిమెట్ల) 11.00, 2.00, 6.00, 9.00; సినీప్లానెట్ మల్టీప్లెక్స్ (కొంపల్లి) ఉ.10.30, సా.4.20, రా.7.30, 10.20; సినీపోలీస్ (కూకట్‌పల్లి) ఉ.10.15, మ.1.50, రా.10.45; సినీపోలీస్ (మల్కాజ్‌గిరి) ఉ.9.45, మ.1.10, 3.55, రా.7.55, 10.15; సినీపోలీస్ (అత్తాపూర్) ఉ.10.20, మ.2.15, సా.4.10, రా.7.50, 10.20; జగదాంబ (ఘట్‌కేసర్) 11.00, 2.00, 6.00, 9.00; గణేశ్ (శంషాబాద్) 11.30, 2.30, 6.15, 9.15; గెలాక్సీ సినిమా (టోలిచౌకి) 11.00, 2.00, 6.00, 9.00; గోకుల్ (ఎర్రగడ్డ) 11.30, 2.30, 6.30, 9.30; కృష్ణ సినిమా (నాగారం) 11.00, 2.00, 6.00, 9.00; కృష్ణ (అలియాబాద్) 11.00, 2.00, 6.00, 9.00; హైటెక్ (మాదాపూర్) 11.00, 2.00, 6.00, 9.00; మిరాజ్ శాలిని శివాని (దిల్‌సుఖ్‌నగర్) మ.1.30, సా.4.30, రా.7.30, 11.00; మహేశ్వరి 11.00, 2.00, 6.00, 9.00; మెగా 11.15, 2.15, 6.15, 9.15; మంజు 11.00, 2.00, 6.00, 9.00; జ్యోతి 11.00, 2.00, 6.00, 9.00; ఐనాక్స్ (బంజారాహిల్స్) ఉ.10.00, మ.1.40, సా.4.15, రా.7.05, 10.40; ఐనాక్స్ ఎంపీ మాల్ (కాచిగూడ) ఉ.9.20, మ.12.15, సా.4.30, రా.7.30, 10.30; లక్ష్మీకళ ఉ.11.30, మ.2.40, సా.6.20, రా.9.30; ప్రసాద్స్ మల్టీప్లెక్స్ ఉ.10.00, మ.12.45, 3.30, సా.6.00, రా.8.35, 11.15; పి.వి.ఆర్. సినీప్లెక్స్ (బంజారాహిల్స్) ఉ.10.00, రా.7.30, 11.00; పి.వి.ఆర్. సెంట్రల్ ఉ.10.05, మ.1.25, సా.4.20, రా.7.55, 10.50; పి.వి.ఆర్. ఇనార్బిట్ మాల్ ఉ.10.00, మ.1.05, సా.4.10, రా.7.15, 10.20; పద్మావతి సినీప్లెక్స్ 11.30, 2.30, 6.00, 9.15; పి.వి.ఆర్. ఫోరమ్ మాల్ (కూకట్‌పల్లి) ఉ.10.05, 11.05, మ.1.10, సా.4.50, రా.7.55, 10.30, 11.00; ఆసియన్ రాధిక మల్టీప్లెక్స్ (కాప్రా) ఉ.10.40, మ.1.40, రా.7.35, 10.35; రామకృష్ణ (అబిడ్స్) 11.30, 2.30, 6.00, 9.15; శివశక్తి (కాప్రా) 11.00, 2.00, 6.00, 9.00; షా మ.2.30, రా.9.30; సుదర్శన్ 11.00, 2.15, 5.45, 9.15; శ్రీలక్ష్మి (కర్మన్‌ఘాట్) 12.00, 3.00, 7.00, 10.00; శ్రీలత (ఆర్.సి.పురం) 11.15, 2.15, 6.15, 9.15; శ్రీకృష్ణ (ఉప్పల్) 11.15, 2.15, 6.15, 9.15; శ్రీలక్ష్మీకళామందిర్ (అల్వాల్) 11.30, 2.30, 6.30, 9.30; సెన్సేషన్ సన్‌షైన్ (ఖైరతాబాద్) 11.00, 2.00, 6.00, 9.00; సుష్మ (వనస్థలిపురం) 11.15, 2.15, 6.15, 9.15; ఎస్.వి.సి. మహాలక్ష్మి (కొత్తపేట్) 11.00, 2.00, 6.00, 9.00; ఎస్.వి.సి. ఈశ్వర్ 11.00, 2.00, 6.00, 9.00; స్వప్న (కాటేదాన్) ఉ.11.15, మ.2.15, రా.9.00; షా (హెచ్.ఎం.టి.చింతల్) 11.30, 2.30, 6.15, 9.30; శివగంగ 11.00, 2.00, 6.00, 9.00; శివరంజని డీలక్స్ (ఇస్నాపూర్) 11.00, 2.00, 6.00, 9.00; సెలెక్ట్ (మచ్చబొల్లారం) 12.00, 3.00, 7.00, 10.00; సంతోష్ (ఇబ్రహీంపట్నం) 11.00, 2.00, 6.00, 9.00; ఎస్.వి.సి. సంగీత 11.15, 2.15, 6.00, 9.00; వెంకటేశ్వర సినీస్క్వేర్ 11.00, 2.00, 6.00, 9.00; శ్రీరాములు 11.30, 2.30, 6.30, 9.30; శ్రీసాయిరాం (మల్కాజ్‌గిరి) 11.15, 2.15, 6.15, 9.15; విశ్వనాథ్ 11.45, 2.45, 6.45, 9.45; విజేత 11.00, 2.00, 6.00, 9.00; వైజయంతి 11.00, 2.00, 6.00, 9.00; వెంకటసాయి (కీసర) 11.00, 2.00, 6.00, 9.00; వెంకటేశ్వర (మేడ్చల్) 11.00, 2.00, 6.00, 9.00; టివోలీ సినిమా ఉ.10.30, మ.1.40, సా.4.40, రా.7.40, 10.50; తాళ్లూరి థియేటర్స్ (కుషాయిగూడ) 11.00, 2.00, 6.00, 9.00; టాకీటౌన్ 11.00, 2.15, 6.00, 9.15;

హలో: అంబ 11.30, 2.30, 6.30, 9.30; ఆసియన్ జీపీఆర్ (కూకట్‌పల్లి) మ.1.40, సా.4.45, రా.7.40; ఆసియన్ సినీస్క్వేర్ (ఉప్పల్) మ.1.45, సా.4.50, రా.7.40, 10.40; ఆసియన్ ఎమ్ క్యూబ్ (అత్తాపూర్) మ.1.50, రా.7.45, 10.40; బీవీకే మల్టీప్లెక్స్ (ఎల్బీనగర్) మ.1.45, రా.7.15, 10.00; సినీపోలీస్ (మల్కాజ్‌గిరి) ఉ.10.45, సా.5.00, రా.11.00; సినీప్లానెట్ మల్టీప్లెక్స్ (కొంపల్లి) మ.1.50, సా.4.50, రా.7.40, 10.35; సినీపోలీస్ (కూకట్‌పల్లి) ఉ.11.00, సా.5.00, రా.11.00; సినీపోలీస్ (అత్తాపూర్) ఉ.10.40, సా.4.20, రా.7.25; ఐనాక్స్ (బంజారాహిల్స్) మ.2.00, సా.5.20, రా.10.30; ఐనాక్స్ ఎంపీ మాల్ (కాచిగూడ) మ.1.05, రా.7.10; జ్యోతి (ఆర్.సి. పురం) 11.15, 2.15, 6.15, 9.15; మిరాజ్ శాలిని శివాని ఉ.10.30, సా.4.45, రా.11.00; నర్తకి (అల్వాల్) 11.30, 2.30, 6.30, 9.30; నాగేంద్ర (కర్మన్‌ఘాట్) 12.00, 3.00, 7.00, 10.00; ప్రసాద్స్ మల్టీప్లెక్స్ ఉ.10.00, మ.3.30, రా.8.45, 11.15; పి.వి.ఆర్. సెంట్రల్ ఉ.10.40, సా.4.50, రా.7.40, 10.30; పి.వి.ఆర్. ఫోరమ్ మాల్ ఉ.10.00, మ.1.35, సా.4.25, రా.8.00, 10.50; ప్రతాప్ (లంగర్‌హౌస్) 11.00, 2.00, 6.00, 9.00; పి.వి.ఆర్. ఇనార్బిట్‌మాల్ ఉ.10.40, సా.5.25, రా.8.10, 10.50; రంగ (జీడిమెట్ల) 11.00, 2.00, 6.00, 9.00; ఆసియన్ రాధిక మల్టీప్లెక్స్ (కాప్రా) మ.1.50, సా.4.45, రా.7.45; రాజ్యలక్ష్మి (ఉప్పల్) 11.00, 2.00, 6.00, 9.00; రాఘవేంద్ర (మల్కాజ్‌గిరి) 11.15, 2.15, 6.15, 9.15; రాజధాని (దిల్‌సుఖ్‌నగర్) 11.00, 2.00, 6.00, 9.00; ప్రశాంత్ 11.00, 2.00, 6.00, 9.00; షెహన్‌షా (చింతల్) మ.2.45, సా.6.30; స్వప్న (కాటేదాన్) ఉ.11.15, సా.6.00; శివగంగ (దిల్‌సుఖ్‌నగర్) రా.9.00; సంపూర్ణ (వనస్థలిపురం) 11.15, 2.15, 6.15, 9.15; శాంతి (నారాయణగూడ) 11.00, 2.00, 6.00, 9.00; టాకీటౌన్ మ.2.45, సా.6.15, రా.9.30;

గృహం: టివోలీ సినిమా (జింఖానాగ్రౌండ్స్) మ.1.30, రా.10.40;

ఖాకి: టివోలీ సినిమా (జింఖానాగ్రౌండ్స్) సా.4.40, రా.10.30;

మళ్ళీరావా: ఆసియన్ సినీస్క్వేర్ (ఉప్పల్) రా.7.50; సినీప్లానెట్ మల్టీప్లెక్స్ (కొంపల్లి) సా.4.50; పి.వి.ఆర్. ఇనార్బిట్‌మాల్ సా.5.05; ప్రసాద్స్ మల్టీప్లెక్స్ (ఎన్.టి.ఆర్. గార్డెన్స్) మ.2.15; పి.వి.ఆర్. ఫోరమ్‌మాల్ (కూకట్‌పల్లి) సా.4.50; దేవి (ఆర్‌టీసీ క్రాస్‌రోడ్స్) 11.00, 2.15, 5.45, 9.15;

హిందీ

టైగర్ జిందా హై: ఆసియన్ జీపీఆర్ (కూకట్‌పల్లి) మ.1.45, రా.10.35; ఆసియన్ సినీస్క్వేర్ (ఉప్పల్) ఉ.10.30, మ.1.40, సా.4.40, రా.7.30, 10.40; ఆసియన్ ఎమ్ క్యూబ్ (అత్తాపూర్) ఉ.10.35, మ.1.30, సా.4.30, రా.7.35, 10.25; బీవీకే మల్టీప్లెక్స్ (ఎల్బీనగర్) మ.1.40, రా.7.45, 10.45; బిగ్ సినిమాస్ (అమీర్‌పేట్) ఉ.11.00, మ.1.00, సా.4.30, రా.7.20, 10.35; సినీపోలీస్ (అత్తాపూర్) ఉ.9.00, 10.50, మ.12.15, 3.30, సా.6.45, రా.7.10,10.30; సినీపోలీస్ (మల్కాజ్‌గిరి) ఉ.9.30, మ.1.10, సా.4.15, రా.7.10, 10.50; సినీప్లానెట్ మల్టీప్లెక్స్ (కొంపల్లి) మ.1.25, సా.4.40, రా.10.45; సినీపోలీస్ (కూకట్‌పల్లి) ఉ.10.30; పి.వి.ఆర్. సినీప్లెక్స్ (బంజారాహిల్స్) మ.1.05, సా.4.20, రా.11.00; ఐనాక్స్ (బంజారాహిల్స్) ఉ.10.20, మ.1.00, 2.05, సా.4.45, 6.45, రా.7.20, 10.00, 10.45; ఐనాక్స్ ఎంపీ మాల్ (కాచిగూడ) ఉ.9.15, మ.12.30, 3.45, సా.6.25, రా.7.00, 9.40, 10.20; మిరాజ్ శాలిని శివాని (దిల్‌సుఖ్‌నగర్) ఉ.10.15, మ.1.15, రా.7.30, 10.30; ముక్తా ఎ2 రామకృష్ణ (అబిడ్స్) 11.30, 2.30, 6.00, 9.15; పి.వి.ఆర్. ఇనార్బిట్‌మాల్ ఉ.10.45, మ.1.30, సా.4.45, రా.7.25, 10.40, 11.00; ప్రసాద్స్ మల్టీప్లెక్స్ (ఎన్.టి.ఆర్.గార్డెన్స్) ఉ.10.30, మ.1.30, సా.4.30, రా.7.30, 10.30; ప్రసాద్స్ లార్జ్‌స్క్రీన్ సా.5.00, రా.8.00, 11.00; ప్రియ (మల్లేపల్లి) 12.00, 3.00, 6.45, 9.45; పి.వి.ఆర్. సెంట్రల్ ఉ.10.00, మ.1.00, సా.4.30, రా.7.25, 11.00; పి.వి.ఆర్. ఫోరమ్‌మాల్ (కూకట్‌పల్లి) ఉ.10.10, 11.15, మ.1.00, 2.10, సా.4.35, రా.7.05, 7.25, 10.30, 11.00; ఆసియన్ రాధిక మల్టీప్లెక్స్ (కాప్రా) మ.1.25, సా.4.25, రా.10.25; షా (హెచ్.ఎం.టి. చింతల్) రా.9.45; సంధ్య (ఆర్‌టీసీ క్రాస్‌రోడ్స్) 11.00, 2.00, 6.00, 9.00; శ్రీరామ (బహదూర్‌పుర) 11.30, 2.30, 6.00, 9.00; శ్రీసాయిరాజ (ముషీరాబాద్) 11.30, 2.30, 6.00, 9.00; స్వప్న (కాటేదాన్) రా.9.00; శివగంగ (దిల్‌సుఖ్‌నగర్) రా.9.15; తారకరామ (కాచిగూడ) 11.15, 2.15, 5.45, 9.00; టాకీటౌన్ (ఈసీఐఎల్ క్రాస్‌రోడ్స్) ఉ.11.00, మ.2.15, రా.9.15;

ఫక్రీ రిటర్న్స్: టివోలీ సినిమా (జింఖానాగ్రౌండ్స్) ఉ.11.00;

ఇంగ్లీష్

జుమాంజీ: వెల్కమ్ టు ద జంగిల్: బిగ్ సినిమాస్ మ.2.20, సా.5.00, రా.10.20; సినీపోలీస్ (అత్తాపూర్) ఉ.11.40, మ.2.05, సా.4.55, రా.7.50, 10.35; ఐనాక్స్ (బంజారాహిల్స్) ఉ.11.05, మ.2.45, రా.7.40, 10.10; ఐనాక్స్ ఎంపీ మాల్ మ.12.10, 2.45, రా.7.40, 10.10; మిరాజ్ శాలిని శివాని ఉ.11.25, సా.4.30, రా.7.00, 10.00; ప్రసాద్స్ మల్టీప్లెక్స్ ఉ.10.00, మ.2.35, సా.6.15; పి.వి.ఆర్. సెంట్రల్ ఉ.11.20, మ.2.00, సా.4.40, రా.10.40; పి.వి.ఆర్. ఫోరమ్‌మాల్ ఉ.11.15, మ.2.00, 2.40, సా.5.20, రా.8.00, 10.40; పి.వి.ఆర్. సినీప్లెక్స్ (బంజారాహిల్స్) ఉ.10.20, సా.4.30, రా.7.40; పి.వి.ఆర్. ఇనార్బిట్‌మాల్ ఉ.11.10, మ.1.50, సా.5.05, రా.7.50, 10.30;

ద గ్రేటెస్ట్ షోమ్యాన్: బిగ్ సినిమాస్ రా.7.40; సినీపోలీస్ (అత్తాపూర్) సా.5.30, రా.11.00; సినీపోలీస్ (మల్కాజ్‌గిరి) సా.4.50, రా.10.55; సినీపోలీస్ (కూకట్‌పల్లి) రా.10.15; పి.వి.ఆర్. సినీప్లెక్స్ (బంజారాహిల్స్) సా.4.40; ఐనాక్స్ (బంజారాహిల్స్) ఉ.10.40, రా.8.10; ఐనాక్స్ ఎంపీ మాల్ (కాచిగూడ) ఉ.10.45, సా.5.20; మిరాజ్ శాలిని శివాని మ.2.00; పి.వి.ఆర్. సెంట్రల్ మ.2.45, రా.8.30; పి.వి.ఆర్. ఫోరమ్‌మాల్ మ.1.50, రా.8.05; పి.వి.ఆర్. ఇనార్బిట్‌మాల్ మ.2.20, రా.8.15;

వండర్: పి.వి.ఆర్. ఇనార్బిట్‌మాల్ సా.4.45; ఐనాక్స్ (బంజారాహిల్స్) మ.1.00; పి.వి.ఆర్. ఫోరమ్‌మాల్ సా.5.35;

స్టార్ వార్స్: ఐనాక్స్ (బంజారాహిల్స్) సా.4.45; పి.వి.ఆర్. ఫోరమ్‌మాల్ (కూకట్‌పల్లి) రా.10.50;

కోకో: పి.వి.ఆర్. ఇనార్బిట్‌మాల్ మ.2.15; పి.వి.ఆర్. ఫోరమ్‌మాల్ (కూకట్‌పల్లి) సా.5.05;



బాచుపల్లిలోని కబడ్డీ అకాడమీని ప్రారంభిస్తున్న అంతర్జాతీయ కబడ్డీ సమాఖ్య అధ్యక్షుడు జనార్దన్‌సింగ్ గెహ్లాట్



అకాడమీ ప్రాంగణం లోపలి దృశ్యం

జాతీయ కబడ్డీ టోర్నీ షురూ

సాక్షి, హైదరాబాద్: జాతీయ సీనియర్ కబడ్డీ చాంపియన్‌షిప్ పోటీలు ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. గచ్చిబౌలిలోని జీఎంసీ బాలయోగి స్టేడియంలో జరిగిన టోర్నీ ప్రారంభోత్సవ కార్యక్రమంలో అంతర్జాతీయ కబడ్డీ సమాఖ్య అధ్యక్షుడు జనార్దన్ సింగ్ గెహ్లాట్ ముఖ్య అతిథిగా విచ్చేసి పోటీలను ప్రారంభించారు. ఈ టోర్నీలో ప్రొ కబడ్డీ లీగ్ క్రీడాకారులు కూడా తలపడుతున్నారు. వీరితో పాటు 29 రాష్ట్రాలకు చెందిన ప్లేయర్లు పోటీపడుతున్నారు. సాంస్కృతిక కార్యక్రమాలతో అట్టహాసంగా ప్రారంభమైన ఈ టోర్నీ ప్రారంభోత్సవ కార్యక్రమానికి భారత అమెచ్యూర్ కబడ్డీ సమాఖ్య అధ్యక్షుడు మృదుల్, ఎంపీ జితేందర్ రెడ్డి, ఎమ్మెల్యేలు అరికెపాటి గాంధీ, కిషన్ రెడ్డి, శాట్స్ చైర్మన్ ఎ. వెంకటేశ్వర్ రెడ్డి, రాష్ట్ర కబడ్డీ సంఘం అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ రెడ్డి, కార్యదర్శి కె. జగదీశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

కబడ్డీ అకాడమీ ప్రారంభం: కబడ్డీలో రాణించాలనుకునే నగరవాసులకు కబడ్డీ అకాడమీ అందుబాటులోకి వచ్చింది. తెలంగాణ కబడ్డీ సంఘం అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ఏర్పాటు చేసిన ఈ అకాడమీ ఆదివారం ప్రారంభమైంది. తన తమ్ముడు కాసాని కృష్ణ ముదిరాజ్ జ్ఞాపకార్థం బాచుపల్లిలో ఈ అకాడమీని ఏర్పాటు చేశారు. కబడ్డీని కెరీర్‌గా ఎంచుకునే క్రీడాకారులకు ఎంతో ఉపయుక్తమైన ఈ అకాడమీని అంతర్జాతీయ కబడ్డీ సమాఖ్య అధ్యక్షుడు జేఎస్ గెహ్లాట్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జ్ఞానేశ్వర్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



కబడ్డీ టోర్నీ ప్రారంభోత్సవం సందర్భంగా తెలంగాణ జట్టు నుంచి గౌరవ వందనం స్వీకరిస్తున్న అతిథులు

ఆకాంక్ష, ప్రతినవ్‌లకు టైటిల్స్

మాస్టర్ సిరీస్ టెన్నిస్ టోర్నీ

సాక్షి, హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర టెన్నిస్ సంఘం (టీఎస్‌టీఏ) మాస్టర్ సిరీస్ టోర్నమెంట్‌లో ఎం. ప్రతినవ్, ఆకాంక్ష విజేతలుగా నిలిచారు. నేరేడ్‌మెట్‌లోని సెయింట్ థామస్ హైస్కూల్ వేదికగా జరిగిన ఈ టోర్నీ అండర్–14 బాలబాలికల విభాగాల్లో వీరిద్దరూ టైటిళ్లను కైవసం చేసుకున్నారు. ఆదివారం జరిగిన బాలుర సింగిల్స్ టైటిల్‌పోరులో టాప్‌సీడ్ ప్రతినవ్ 8–6తో వి. కౌశిక్ కుమార్ రెడ్డిపై విజయం సాధించాడు. బాలికల తుదిపోరులో ఆకాంక్ష 8–6తో రహీన్ తరన్నుమ్‌ను ఓడించింది. అంతకుముందు జరిగిన సెమీస్ మ్యాచ్‌ల్లో ఆకాంక్ష 8–3తో అనికా కరంపూరిపై, రహీన్ 8–5తో రిషిక రావుపై, కౌశిక్ కుమార్ 8–1తో లలిత్ మోహన్‌పై, ప్రతినవ్ 8–0తో శ్రీహరిపై విజయం సాధించారు. అండర్–12 బాలబాలికల విభాగాల్లో రహీన్, శ్రీహరి చాంపియన్లుగా నిలిచారు. ఫైనల్లో శ్రీహరి 8–5తో కోట శ్రీనాథ్‌పై, రహీన్ 8–3తో రిషిక రావుపై గెలుపొందారు. అండర్–10 బాలుర సింగిల్స్ టైటిల్‌పోరులో చైత్ర దర్శన్ రెడ్డి 8–0తో ఆకాశ్ సాగర్‌ను చిత్తుగా ఓడించి వరుసగా నాలుగో మాస్టర్ సిరీస్ టైటిల్‌ను తన ఖాతాలో వేసుకున్నాడు. బాలికల ఫైనల్లో థానియా 8–7 (5)తో రిషితా రెడ్డిపై గెలుపొంది విజేతగా నిలిచింది.



రాష్ట్ర హాకీ జట్టు కెప్టెన్‌గా వివేక్

సాక్షి, హైదరాబాద్: జాతీయ స్థాయి హాకీ టోర్నమెంట్‌లో పాల్గొనే తెలంగాణ రాష్ట్ర సీనియర్ పురుషుల జట్టును ఆదివారం ప్రకటించారు. ఈ జట్టుకు కెప్టెన్‌గా ఆర్. వివేక్ ఎంపికయ్యాడు. విద్యా సాగర్ మేనేజర్‌గా, సంజయ్ కుమార్ చీఫ్ కోచ్‌గా వ్యవహరిస్తారు. మణిపూర్‌లోని ఇంఫాల్‌లో జాతీయ హాకీ టోర్నమెంట్ జరుగుతుంది.

జట్టు వివరాలు: ఆర్. వివేక్, ఫిరోజ్, ఎ. అశోక్ కుమార్, పి. శ్రీనివాస్, వై. శేఖర్, జి. పృథ్వీ రాజ్, బి. రామకృష్ణ, బి. అరవింద్, బి. సాయి వినీత్, కె. ప్రశాంత్, సాయి కుమార్, అభిమన్యు యాదవ్, ఎం. అజీజ్, పి. సన్నీ, అరవింద్, ఎం. రమేశ్, ఎం. వినీత్, జె. రాజశేఖర్.





వ్యాయామ విద్య ఉపాధ్యాయ సంఘం (పీఈటీఏ) క్యాలెండర్‌ను 'శాట్స్' చైర్మన్ ఎ. వెంకటేశ్వర్ రెడ్డి ఆదివారం ఆవిష్కరించారు. ఎల్బీ స్టేడియంలో జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యాయామ విద్య ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు ఎస్. సోమేశ్వర్ రావు, కార్యదర్శి బి. రాఘవ రెడ్డి, సలహాదారు బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు. త్వరలో వ్యాయామ విద్య ఉపాధ్యాయులకు రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో ఓరియంటేషన్ క్లాసులు నిర్వహిస్తామని 'శాట్స్' చైర్మన్ చెప్పారు.

4, 5 తేదీల్లో ఫెన్సింగ్ సెలక్షన్స్

సాక్షి, హైదరాబాద్: జాతీయ జూనియర్ ఫెన్సింగ్ చాంపియన్‌షిప్‌లో పాల్గొనే రాష్ట్ర జట్ల కోసం సెలక్షన్స్ జరుగనున్నాయి. శామీర్‌పేట్‌లోని తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్ వేదికగా అండర్–20 పురుషుల, మహిళల విభాగాల్లో జనవరి 4, 5 తేదీల్లో ఈ ఎంపిక పోటీలు జరుగుతాయి. ఇందులో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులు తెలంగాణ రాష్ట్ర జట్లకు ఎంపికవుతారు. ఈ జట్లు బెంగళూరులో జనవరి 9 నుంచి 12 వరకు జరిగే జాతీయ జూనియర్ ఫెన్సింగ్ చాంపియన్‌షిప్‌లో పాల్గొంటాయి. ఆసక్తి గల వారు మరిన్ని వివరాల కోసం 'శాట్స్' ఫెన్సింగ్ కోచ్ డి. భవాని ప్రసాద్ (90419 80699)ను సంప్రదించవచ్చు.

2 నుంచి చెస్ టోర్నమెంట్

సాక్షి, హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర చెస్ సంఘం (టీఎస్‌సీఏ) ఆధ్వర్యంలో మంగళవారం నుంచి 'ఫైవ్ ఈవెనింగ్స్ చెస్ కప్' జరుగనుంది. టీఎస్‌సీఏ కార్యాలయంలో ప్రతీరోజు సాయంత్రం గం. 6: 30కు శనివారం వరకు ఈ పోటీలను నిర్వహిస్తారు. ఆసక్తి గల వారు మరిన్ని వివరాల కోసం 73375 78899, 73373 99299 నంబర్లలో సంప్రదించవచ్చు.

భవిష్యం

మేషం: ఉత్సాహం, పట్టుదలతో ముందుకు సాగుతారు. ఆర్థిక విషయాలు సంతృప్తినిస్తాయి. పనులు విజయవంతంగా పూర్తి. వ్యాపారవృద్ధి. ఉద్యోగులకు అనుకూలం.

వృషభం: సన్నిహితులతో ముఖ్య విషయాలు చర్చిస్తారు. ఆలయాలు సందర్శిస్తారు. పనుల్లో స్వల్ప ఆటంకాలు. వ్యాపారాలు కొద్దిపాటి లాభాలు. ఉద్యోగులకు మార్పులు ఉండవచ్చు.

మిథునం: బంధువుల కలయిక. విందువినోదాలు. పనుల్లో పురోగతి. ఆధ్యాత్మిక చింతన. వాహనయోగం. వ్యాపారాలు లాభసాటిగా ఉంటాయి. ఉద్యోగులకు ప్రోత్సాహం.



కర్కాటకం: శ్రమకు ఫలితం కాస్త కనిపిస్తుంది. పనుల్లో జాప్యం. ఆర్థిక పరిస్థితి మందగిస్తుంది. పుణ్యక్షేత్రాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలు నత్తనడకన సాగుతాయి.

సింహం: దూరపు బంధువుల కలయిక. విందు వినోదాలు. యత్నకార్యసిద్ధి. మీ అంచనాలు నిజమవుతాయి. వ్యవహారాలలో విజయం. వ్యాపార, ఉద్యోగాలలో ముందడుగు వేస్తారు.

కన్య: అనుకున్న పనుల్లో విజయం. ఆప్తుల నుంచి ఆహ్వానాలు అందుతాయి. ఒక సమాచారం ఊరటనిస్తుంది. ఆలయ దర్శనాలు. వృత్తి, వ్యాపారాలు ఉత్సాహవంతంగా ఉంటుంది.

తుల: రుణాలు చేస్తారు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. బంధువులతో తగాదాలు. పనులు నెమ్మదిగా సాగుతాయి. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఒత్తిడులు.

వృశ్చికం: కుటుంబసమస్యలు. ఆర్థిక ఇబ్బందులు. పనులు నిదానంగా సాగుతాయి. ఆలయాలు సందర్శిస్తారు. వ్యాపారాలు స్వల్పంగా లాభిస్తాయి. ఉద్యోగులకు బాధ్యతలు పెరుగుతాయి.

ధనుస్సు: కొత్త కార్యక్రమాలు చేపడతారు. ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి. పలుకుబడి పెరుగుతుంది. బంధువులతో సఖ్యత. వృత్తి, వ్యాపారాలు ఉత్సాహవంతంగా ఉంటాయి.

మకరం: శుభకార్యాలకు హాజరవుతారు. ఆర్థికాభివృద్ధి. కీలక నిర్ణయాలు. వ్యవహారాలలో విజయం. ఆప్తుల నుంచి ఆహ్వానాలు. వృత్తి, వ్యాపారాలు అనుకూలిస్తాయి.

కుంభం: రాబడి కన్నా ఖర్చులు అధికం. పనులు నిదానంగా సాగుతాయి. పుణ్యక్షేత్రాలు సందర్శిస్తారు. బంధువులతో వివాదాలు. వృత్తి, వ్యాపారాలు సాదాసీదాగా ఉంటాయి.

మీనం: మిత్రులతో మాటపట్టింపులు. ధన వ్యయం. ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు. చేపట్టిన పనులు నిదానంగా సాగుతాయి. వృత్తి, వ్యాపారాలలో స్వల్ప మార్పులు.

– సింహంభట్ల సుబ్బారావు

తిరుమల సమాచారం

తిరుమలలో ఆదివారం భక్తుల రద్దీ చాలా తగ్గింది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 6 కంపార్ట్‌మెంట్లు మాత్రమే నిండాయి.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు	– ఖాళీ లేవు
రూ.50 గదులు	– ఖాళీ లేవు
రూ.100 గదులు	– ఖాళీ లేవు
రూ.500 గదులు	– ఖాళీ లేవు

రద్దీ కారణంగా జనవరి రెండో తేదీ వరకు ప్రత్యేక సేవలు రద్దు చేశారు.

వాతావరణం

రానున్న 24 గంటల్లో ఢిల్లీ, వాయవ్య భారతదేశం, ఉత్తరప్రదేశ్, బిహార్, ఉత్తర మధ్యప్రదేశ్, ఉత్తర జార్ఖండ్, అస్సాంలలో దట్టమైన పొగమంచు ఆవరించి ఉంటుంది. అండమాన్, నికోబార్ దీవుల్లో మోస్తరు వర్షాలు, ఆంధ్రప్రదేశ్, ఒడిశా తీరప్రాంతాల్లో తేలికపాటి వర్షం కురిసే అవకాశం ఉంది. పశ్చిమ హరియాణా, ఉత్తర రాజస్తాన్‌లో చలిగాలులు వీచే అవకాశం ఉంది.

హైదరాబాద్ వాతావరణం

గరిష్టం కనిష్టం

30.8°/12.0°

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	23.9	06.4
కోల్‌కతా	27.2	15.3
బెంగళూరు	26.8	16.1
ముంబై	31.7	16.3
చెన్నై	30.5	22.4

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట
ఒంగోలు	33.7/20.9	తాడేపల్లిగూడెం	30.8/19.7
గుంటూరు	32.2/14.2	కర్నూలు	30.8/16.8
ఖమ్మం	31.8/11.0	హైదరాబాద్	30.8/12.0
చిత్తూరు	31.5/18.5	రంగారెడ్డి	30.8/12.0
తిరుపతి	31.5/18.5	కడప	30.7/17.5
విజయవాడ	31.5/18.5	విశాఖపట్నం	30.6/21.8
నెల్లూరు	31.4/22.0	నిజామాబాద్	30.5/13.9
మెదక్	31.2/09.7	ఆదిలాబాద్	30.4/05.7
అనంతపురం	31.1/16.2	కాకినాడ	30.0/19.4
మహబూబ్‌నగర్	31.1/15.0	వరంగల్	29.7/13.5
కరీంనగర్	31.0/12.0	నల్లగొండ	29.1/13.6
ఏలూరు	30.8/19.7	శ్రీకాకుళం	27.9/15.5
రాజమండ్రి	30.8/19.7	విజయనగరం	27.9/15.5

సమాచారం

స్విమ్మింగ్‌లో సత్తా చాటిన ‘షార్క్స్’



మాసబ్‌ట్యాంక్: స్విమ్మింగ్ పోటీల్లో షార్క్స్ ప్రో ఇండియాకు పతకాల పంట పండింది. ఏకంగా 48 పతకాలతో విజయకేతనం ఎగురవేసింది. కరీంనగర్‌లో జరిగిన 3వ దక్షిణ జోన్ శీతాకాల తెలంగాణ రాష్ట్ర స్విమ్మింగ్ పోటీల్లో షార్క్స్ ప్రో ఇండియా జట్టుకు చెందిన బాల బాలికలు ఉత్తమ ప్రదర్శనతో పతకాలు దక్కించుకున్నారు. గ్రూప్ 4లో రాజశ్రీ లాస్య ఆరు బంగారు పతకాలు, ప్రీతి సుజాన్ ఓ కాంస్య పతకం అందుకోవడంతో పాటు పలువురు జట్టు సభ్యులు మెడల్స్ పొందారు.

చిరస్మరణీయురాలు చాకలి ఐలమ్మ

వివేక్‌నగర్: సాయుధ పోరాటాన్ని సామాజిక విప్లవ పోరాటంగా తెరతీసిన చాకలి ఐలమ్మ చిరస్మరణీయురాలని బీసీ కమిషన్ సభ్యుడు డా.వకుళాభరణం కృష్ణమోహనరావు అన్నారు. ఆదివారం సాయంత్రం శ్రీ త్యాగరాయ గానసభ ఆధ్వర్యంలో లలిత కళావేదికలో ఐలమ్మ జయంతి సభ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దగాపడిన వర్గాల పక్షాన నిలబడిన ధీర వనిత ఐలమ్మ అని అన్నారు. సభలో కళా జనార్దన మూర్తి, బండి శ్రీనివాస్, పి.రమణమూర్తి పాల్గొన్నారు. గాయనీ గాయకులు సుజాత, రమణమూర్తి, రామకృష్ణ ఆలపించారు

ప్రజల ఆకాంక్షలు తీర్చే వేదిక టీ మాస్



సమావేశంలో మాట్లాడుతున్న విశ్వేశ్వర్‌రావు

చిక్కడపల్లి: తెలంగాణ ప్రజల ఆకాంక్షలను తీర్చే వేదికగా తెలంగాణ సామాజిక, ప్రజా సంఘాల ఐక్యవేదిక (టీ మాస్ ఫోరం) ఏర్పడిందని ప్రొఫెసర్ పి.ఎల్.విశ్వేశ్వర్‌రావు అన్నారు. అరుంధతినగర్‌లో టీ మాస్ ఫోరం ఆధ్వర్యంలో గాంధీనగర్ డివిజన్ నూతన కమిటీ సభలో ఆయన ముఖ్య అతిథిగా మాట్లాడారు. డివిజన్ పరిధిలోని అన్ని సంఘాలను కలుపుకొని సమస్యల పరిష్కారానికి ఐక్యం కావాలని పిలుపునిచ్చారు. గాంధీనగర్‌లో సమగ్రంగా అభివృద్ధి సాధించడానికి టీ మాస్ ఫోరం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో గాంధీనగర్ డివిజన్ టీ మాస్ ఫోరం కన్వీనర్‌గా జి.నరేష్, అధ్యక్షుడిగా మెరుగు శ్రీనివాస్ యాదవ్, కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు.

అఖిల భారత గౌడ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



శ్రీనగర్‌కాలనీ: అఖిల భారత గౌడ సంఘం– 2018 క్యాలెండర్‌ను ఏపీ డిప్యూటీ సీఎం, రెవెన్యూ శాఖ మంత్రి కేఈ కృష్ణమూర్తి ఆవిష్కరించారు. ఆదివారం బంజారాహిల్స్‌లోని ఆయన నివాసంలో అఖిలభారత గౌడ సంఘం చైర్మన్ పేరం శివనాగేశ్వరరావుగౌడ్, సంఘం ప్రతినిధులతో కలిసి నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు వీరంకి శ్రీనివాస్, రంగారావు, పేరం ఉదయ్‌భాస్కర్, శ్రీనివాసరావు, చింతపాడు ఉపేందర్‌గౌడ్, వై గోపీ తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన క్రాఫ్ట్‌మేళా

మాదాపూర్: మాదాపూర్‌లోని శిల్పారామంలో 17 రోజుల పాటు కొనసాగిన ఆలిండియా క్రాఫ్ట్ మేళా ఉత్సవాలు ఆదివారం ముగిశాయి. ఉత్సవాలకు చీఫ్ సెక్రెటరీ ఎస్‌పీ సింగ్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. వారాంతపు సెలవులు, పండుగ రోజుల్లో ఉత్పత్తులు విరివిగా అమ్ముడుపోవడం పట్ల స్టాళ్ల ఓనర్స్ సంతోషం వ్యక్తం చేశారు.





నగరంలో నేడు

- న్యూ ఇయర్ స్పెషల్
  ఉ. 6 గం.
  హైదరాబాద్ ట్రావెలర్స్, ధరంకరన్ రోడ్
- ఎంప్లాయిమెంట్ డే
  ఉ. 9 గం.
  లెవల్ 6, హైటెక్‌సిటీ
- న్యూ ఇయర్ కార్నివాల్ ఫర్ కిడ్స్
  ఉ. 10 గం.
  హై ప్లానెట్, స్ట్రీట్ నం. 3, రామంతాపూర్
- 100 బుక్స్ చదవడం ఎలా.. అంశంపై సదస్సు
  సా. 5 గం.
  భారతీయ విద్యాభవన్, కింగ్‌కోఠి
- డాక్టర్ తిరుమల శ్రీనివాసాచార్య 80 వసంతాల మహోత్సవం
  సా. 6 గం.
  రవీంద్రభారతి ఆడిటోరియం

రఘుబాబుకు డీఐజీగా పదోన్నతి



సాక్షి,సిటీబ్యూరో: హైదరాబాద్ (సౌత్) జిల్లా రిజిస్ట్రార్ కె. రఘుబాబుకు డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ (డీఐజీ)గా పదోన్నతి లభించింది. 1982లో ఉద్యోగంలో చేరిన రఘుబాబు పలు హోదాల్లో పనిచేశారు. మెదక్ జిల్లా రిజిస్ట్రార్‌గా నాలుగేళ్లు పాటు సమర్థవంతమైన సేవలు అందించడంతో పాటు సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్‌ల నిర్మాణాలపై ప్రత్యేక శ్రద్ధకనబర్చారు. ప్రజలతో మంచి సంబంధాలు కలిగి మెరుగైన సేవలు అందించినందుకు గాను అనేక సన్మానాలు, సత్కారాలు పొందారు. 2016 ఫిబవరి నుంచి హైదరాబాద్ సౌత్ జిల్లా రిజిస్ట్రార్‌గా కొనసాగుతున్న ఆయనకు డీఐజీగా పదోన్నతి లిభించింది. ఆయనతో పాటు మేడ్చల్ జిల్లా రిజిస్ట్రార్ సైదిరెడ్డి కూడా డీఐజీగా పదోన్నతి లభించింది. ఇరువురికి పోస్టింగ్ కేటాయించలేదు. ప్రస్తుతం హైదరాబాద్, వరంగల్ డీఐజీ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. రెండు స్థానాల్లో ఇరువురికి పోస్టింగ్ లభించే అవకాశాలు ఉన్నాయి.

లష్కర్‌లో కాంగ్రెస్‌కు పూర్వవైభవం ఖాయం

టీపీసీసీ కార్యదర్శి ఆదం సంతోష్‌కుమార్



సికింద్రాబాద్: రానున్న శాసనసభ ఎన్నికల అనంతరం కాంగ్రెస్‌కు పూర్వవైభవం చేకూరుతుందని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, రైల్వే కార్మిక సంఘం నాయకుడు ఆదం సంతోష్‌కుమార్ అన్నారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. టీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలు ఏవీ నెరవేర్చలేదన్నారు. ఎన్నో సంక్షేమ పథకాలను అందుబాటులోకి తెచ్చిన కాంగ్రెస్‌ను తిరిగి అధికారంలోకి తేవడం కోసం తెలంగాణ ప్రజలు ఎదురుచూస్తున్నారని చెప్పారు. అమలుకు సాధ్యం కాని హామీలతో అధికారంలోని వచ్చిన టీఆర్ఎస్ ప్రజలకు వంచించిన పార్టీగా అప్రతిష్టను మూటకట్టుకుందన్నారు. సికింద్రాబాద్ నియోజకవర్గంతోపాటు గ్రేటర్ నగరంలోని అన్ని నియోజకవర్గాల్లో కాంగ్రెస్ అభ్యర్థులు భారీ మెజారిటీతో గెలుపొందుతారని చెప్పారు. ముఖ్యంగా సికింద్రాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థిని తిరుగులేని మెజారిటీతో గెలిపించుకునేందుకు ఇప్పటినుంచే కార్యాచరణ సిద్ధం చేస్తున్నామన్నారు.

మీ కార్యక్రమాల వివరాలను sakshicitydiary@gmail.comకు మెయిల్ చేయండి.

న్యూ ఇయర్..
గ్రాండ్ వెల్‌కమ్

కొత్త సంవత్సర వేడుకలు నగరంలో కొత్త జోష్ నింపాయి. యువత ఉర్రూతలూగుతూ సందడి చేసింది. ఫంక్షన్ హాళ్లన్నీ కళకళలాడాయి. నెక్లెస్ రోడ్‌లో నగరవాసులు ఉత్సాహంగా గడిపారు. ఒకరికొకరు శుభాకాంక్షలు చెప్పుకుంటూ కొత్త సంవత్సరానికి స్వాగతం పలికారు.


మానస సరోవర్‌లో..


కంట్రీ క్లబ్‌లో..


ఫిలింనగర్ కల్చరల్ క్లబ్‌లో..


మాదాపూర్‌లో..


బుట్టా కన్వెన్షన్‌లో..


సంధ్య కన్వెన్షన్‌లో..

ఆకాశదీపం

పాత సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతున్న వేళ నగరంలో సంధ్యాభానుడు కనువిందు చేశాడు. నూతన సంవత్సర శుభాకాంక్షలు చెబుతున్నట్లు తన లేలేత కిరణాలను ప్రసరించాడు. ఆదివారం సాయంత్రం హుసేన్‌సాగర్ వద్ద ఈ దృశ్యాలు మైమరిపించాయి.

ఫొటో : ఎ.సురేష్ కుమార్



కూకట్‌పల్లి

మీ ప్రాంత సమస్యలపై సమాచారమివ్వండి..

కూకట్‌పల్లి:	97053 48167
బాలానగర్:	92905 93520
మూసాపేట:	90100 14344
కేపీహెచ్‌బీ కాలనీ:	97058 57777
మలేసియా టౌన్‌షిప్:	90101 13337
ఆల్విన్‌కాలనీ:	90102 02317
మోతీనగర్:	99083 62320
భాగ్యనగర్ కాలనీ:	90100 13692
ఓల్డ్ బోయిన్‌పల్లి:	97053 47205



సన్మానం..



మూసాపేట: బాలాజీనగర్ డివిజన్ ప్రగతినగర్‌లోని వీరాంజనేయస్వామి దేవాలయానికి నూతనంగా ఎన్నికైన నూతన కమిటీ సభ్యులను ఆదివారం బాలాజీనగర్ కార్పొరేటర్ పన్నాల కావ్యరెడ్డి సన్మానించారు. వార్డు కమిటీ సభ్యులు ప్రభాకర్‌గౌడ్, సాయినాథ్, నేతలు అశోక్, సాయికృష్ణ, నారాయణరెడ్డి, నరసింహ, నరేంద్ర పాల్గొన్నారు.

ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

మూసాపేట: కూకట్‌పల్లి ఐడీఎల్ రంగనాయకస్వామి దేవాలయంలో ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10గంటలకు ఆంజనేయస్వామికి సహస్రనామార్చన, ఆకుపూజ నిర్వహించనున్నామని వెల్లడించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నాలని విజ్ఞప్తి చేశారు.

ఎన్‌ఆర్‌ఐ మహిళల రక్షణకు చట్టం చేయాలి



మేనకాగాంధీకి వినతిపత్రం అందజేస్తున్న బీసీ సంఘం నేతలు సత్యనారాయణ, శివశంకర్

ఆల్విన్‌కాలనీ: ఎన్‌ఆర్‌ఐలతో వివాహం, విడాకులు అంశంపై భారతీయ మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై తీసుకోవాల్సిన చర్యలపై తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు యడ్ల సత్యనారాయణ ఆధ్వర్యంలో శనివారం ఢిల్లీలోని కేంద్ర మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి మేనకా గాంధీకి సంక్షేమ సంఘం ప్రతినిధులు కలిసి వినతిపత్రం అందజేశారు. ఎన్‌ఆర్‌ఐ వివాహ, విడాకుల అంశంపై జస్టిస్ అరవింద్‌కుమార్ గోయల్ ప్యానల్ సిఫార్సులను తక్షణమే అమోదించటంతో త్రిపుల్ తలాక్ క్రిమినల్ కోర్టు పరిధిలోని చట్టాన్ని అన్వయం చేయటంతో పాటు విదేశీ కోర్టుల ప్రమేయాన్ని అంతమొందించే అంశాలపై బిల్లును తక్షణమే ఏర్పాటు చేయాలని వారు కోరారు. ఇటువంటి కేసులలో బాధితుల ఫిర్యాదులన్నింటిని రిజిస్టర్ చేసుకుంటున్నామని, అదే విధంగా సలహాలపై తగు పరిశీలన జరుపుతామని, విదేశాంగ శాఖ మంత్రి సుష్మాస్వరాజ్‌తో కలిసి చర్చించి చట్టం చేస్తామని మేనకాగాంధీ హామీ ఇచ్చారని వారు తెలిపారు. గ్రేటర్ హైదరాబాద్ బీసీ సంక్షేమ సంఘం కార్యదర్శి సి.శివశంకర్ పాల్గొన్నారు.

జన్మదిన శుభాకాంక్షలు



నర్సింహయాదవ్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న ప్రజాప్రతినిధులు

ఓల్డ్‌బోయిన్‌పల్లి: ఓల్డ్‌బోయిన్‌పల్లి కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్ 53వ పుట్టిన రోజు వేడుకలు అడంబరంగా జరిగాయి. నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు ఏర్పాటు చేసిన వేడుకల్లో ఎంపీ చామకూర మల్లారెడ్డి, కార్పొరేటర్లు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఆదివారం డివిజన్ ప్రజలు, శ్రేయోభిలాషుల ఆయన తన నివాసంలో కేక్‌ను కట్ చేశారు. సయ్యద్ ఎజాజ్, కుతాడి రవికుమార్, జహంగీర్, చంద్‌యాదవ్, రాజు యాదవ్, కృష్ణయాదవ్ లలితా, ఉదయ రాణితో పాటు పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు

ముగిసిన సైన్స్ ఎగ్జిబిషన్



రెండో బహుమతి పొందిన ప్రాజెక్టర్ వద్ద విద్యార్థులు, ఉపాధ్యాయులు

మూసాపేట: బాలాజీనగర్ డివిజన్ వంశధార మోడల్ స్కూల్లో ఆదివారం సైన్స్ ఎగ్జిబిషన్ ముగింపు ఉత్సవాలు నిర్వహించారు. ఎగ్జిబిషన్‌లో విద్యార్థులకు నంబర్లు ఇచ్చి ఆకృతి నమూనా, వివరించే విధానంపై ఓటింగ్ నిర్వహించారు. ఓటింగ్‌లో ఎక్కువ ఓట్లు వచ్చిన విద్యార్థులకు బహుమతులు ప్రధానోత్సవం చేశారు. ఎగ్జిబిషన్ను తిలకించిన అనంతరం విద్యార్థుల తల్లిదండ్రులు ఓటింగ్ వేశారు. వాటర్‌హీటర్ నమూనాకు మొదటి బహుమతి, రెండో బహుమతులుగా ప్రాజెక్టర్ నమూనాకు, ఏయిర్‌పోర్టు నమూనాకు మూడో బహుమతిగా బిల్డింగ్ ప్రదర్శనకు ఎంపికైంది. ఈ సందర్భంగా స్కూల్ కరస్పాండెంట్ గిరిడ చిన్నారావు మాట్లాడుతూ.. విద్యార్థుల్లోని ప్రతిభను వెలికితీసేందుకు ఇలాంటి వేదికలు ఎంతో ఉపయోగపడతాయని, ఆదిశగా యాజమాన్యం కృషి చేస్తుందని అన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొని ఓటింగ్ వేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

మతతత్వ శక్తులకు వ్యతిరేకంగా పోరాటం



భగత్‌సింగ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పిస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

కూకట్‌పల్లి: ఎస్ఎఫ్ఐ కూకట్‌పల్లి కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం 48వ ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారు. కూకట్‌పల్లి బస్‌స్టాండ్‌లోని భగత్‌సింగ్ విగ్రహానికి అ. ధ్యక్షుడు సాయిప్రతాప్ పూలమాలలు వేశారు. ఎస్ఎఫ్ఐ జెండాను కూకట్‌పల్లి కార్యదర్శి ఎన్.సతీష్‌కుమార్ ఎగురవేశారు. 1970లో నుంచి విద్యార్థుల సమస్యలపై అను నిత్యం ఎస్ఎఫ్ఐ పోరాడుతోందని అన్నారు. విద్యారంగంలో మతతత్వ శక్తులకు వ్యతిరేకంగా ఎస్ఎఫ్ఐ పోరాడుతుందని పేర్కొన్నారు. నవీన్, చిన్న, మన్ను శ్రీనివాస్, ప్రమోద్, నర్సింహ, ఆనంద్, శ్రీశైలం, శ్రీకాంత్, ప్రీతమ్ తదితరులు పాల్గొన్నారు.

డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం

ఆల్విన్‌కాలనీ: ఆల్విన్‌కాలనీలో రెండు దశాబ్దాల క్రితం ఏర్పాటు చేసిన డ్రైనేజీతో అనేక సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయని శాశ్వత డ్రైనేజీ పైపులైన్ల నిర్మాణంతో సమస్యను శాశ్వతంగా పరిష్కరించటం జరుగుతుందని ఆల్విన్‌కాలనీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ అన్నారు. ఆదివారం ఆయన ఆలివ్న్‌కాలనీ ఫేజ్1, 2లలో జరుగుతున్న అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు.

మరిన్ని జోన్‌వార్తలు 14వ పేజీలో



హైదరాబాద్ | సోమవారం | జనవరి | 1 | 2018 సాక్షి

న్యూ ఇయర్ జోష్





ఐడీఎల్ చెరువు కట్టపై యువకుల కేరింతలు

కేపీహెచ్‌బీకాలనీ, మూసాపేట: నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని కూకట్‌పల్లిలో సందడి వాతావరణం నెలకొంది. ఆదివారం సెలవు దినం కావడంతో ఉదయం నుంచే ఆయా ప్రాంతాల్లోని కూడళ్ల వద్ద నూతన సంవత్సర సంబురాలు మొదలయ్యాయి. కుర్రకారు ఆటపాటలు..కేరింతలు మిన్నంటాయి. 2017కు వీడ్కోలు చెబుతూ 2018కి స్వాగతం పలుకుతూ ఘనంగా వేడుకలను జరుపుకున్నారు. కేకలను కట్‌చేశారు. ఏ వీధి చూసినా, కొత్తశోభ సంతరించుకుంది. కూకట్‌పల్లి, వివేకానందానగర్, బాలాజీనగర్, కేపీహెచ్‌బీకాలనీ, హైదర్‌నగర్, భాగ్యనగర్‌కాలనీ, బాలానగర్, ఫతేనగర్ ప్రాంతాల్లో సంబరాలు అంబరాన్నంటాయి. పలు కాలనీల సంక్షేమ సంఘాలు, అపార్టుమెంట్‌ల సంక్షేమ సంఘాల ఆధ్వర్యంలో ప్రత్యేక వేడుకలను ఏర్పాటు చేసి సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. బేకరీలు, బిర్యానీ సెంటర్ల వద్ద పెద్ద ఎత్తున రద్దీ వాతావరణం నెలకొంది.



కొనుగోలు దారులతో సందడిగా ఉన్న ఓ బేకరీ

ఐడీఎల్ చెరువు వద్ద యువకుల సందడి..

ఐడీఎల్ చెరువు కట్టపై యువకులు పెద్దసంఖ్యలో తరలివచ్చి నూతన సంవత్సర వేడుకలను జరుపుకున్నారు. ఇక్కడి చెరువు కట్ట వద్దనే అనేక మంది నూతన సంవత్సరం వేడుకలలో భాగంగా కేక్ కట్‌చేసి ఆటపాటలతో సందడి చేశారు. పలువురు యువకులు బైక్‌లపై ర్యాలీలు నిర్వహించి చేతిలో జాతీయ జెండాలను పట్టుకొని నినాదాలు చేశారు. రోడ్డుపై కలిసిన ప్రతి ఒక్కరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ సందడిగా కనిపించారు.

ముందస్తు తనిఖీలు



తనిఖీలు నిర్వహిస్తున్న పోలీసులు

కేపీహెచ్‌బీకాలనీ: నూతన సంవత్సర వేడుల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా కేపీహెచ్‌బీ పోలీసులు ముందు జాగ్రత్తగా పలు చోట్ల తనిఖీలు నిర్వహించారు. కేపీహెచ్‌బీకాలనీలోని ఫోరం మాల్‌లో పోలీసులు తనిఖీలు చేపట్టారు. సెక్యూరిటీ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

న్యూ కాలనీలో రంగోళి పోటీలు

మియాపూర్: మియాపూర్‌లోని న్యూకాలనీలో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం రంగోళి పోటీలు నిర్వహించారు. ఈ పోటీలను అసోసియేషన్ కన్వీనర్ టి. రామస్వామి యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పట్టణీకరణ నేపథ్యంలో అపర్టుమెంట్లు వచ్చాయని, దీంతో మహిళలు ముగ్గులు వేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మన సంస్కృతిని కాపాడుకునేందులో భాగంగానే రంగోళి పోటీలు నిర్వహించి మహిళలను ఉత్సాహ పరుస్తున్నట్లు తెలిపారు. స్థానిక మహిళలు ఉత్సాహంగా పాల్గొని రంగు రంగుల ముగ్గులను వేశారు. ఉత్తమ ముగ్గులను గుర్తించి బహుమతులు అందజేశారు. ఆర్గనైజర్ వరలక్ష్మి, వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు వెంకటేశ్వర్‌రావు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి



పన్నాల కావ్యరెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న ఎంఐజీ కాలనీవాసులు



కేపీహెచ్‌బీకాలనీ ఎం.ఐ.జి వద్ద ప్రమాదకరంగా ఉన్న ట్రాన్స్‌ఫార్మర్

కూకట్‌పల్లి: బాలాజీనగర్ కేపీహెచ్‌బీ కాలనీ రోడ్డు నంబర్ 2లోని హనుమాన్ దేవాలయం వెనుక గల పార్కు దగ్గర నాలా మూలమలుపులో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌కు కంచె ఏర్పాటు చేయించాలని స్థానికులు బాలాజీనగర్ కార్పొరేటర్ పన్నాల కావ్యరెడ్డికి విజ్ఞప్తి చేశారు. ఆమె ఘటనా స్థలానికి చేరుకుని ప్రమదకరంగా ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌కు కంచె ఏర్పాటు చేయాలని ట్రాన్స్‌కో అధికారులను తెలిపారు. పార్కు పక్కన నాలా మలుపు దగ్గర ఎన్నిసార్లు చెత్త పరిశుభ్రం చేయించినా తిరిగి మళ్లీ వేస్తున్నారని ఆ ప్రాంతంలో కెమెరా ఏర్పాటు చేసి చెత్త వేసిన వారికి ఫైన్ వేయటం జరుగుతుందని తెలిపారు. వార్డు కమిటీ సభ్యులు పట్లోళ్ల సాయిరెడ్డి, తులసిరెడ్డి, నాయకులు శ్రీనివాసరావు, బి.కల్యాణ్, మురళీకృష్ణ శర్మ, పుల్లారెడ్డి, శైలజ,మంజు, లలిత, రాధిక, రూపసాగర్, రామరాజు, నందకుమార్ పాల్గొన్నారు.

ఎం.ఐ.జి. వాసుల వినతి..

కేపీహెచ్‌బీకాలనీలోని ఎం.ఐ.జిలో నివాసముండే ప్రజలు ఆదివారం కార్పొరేటర్ పన్నాల కావ్యరెడ్డికి నాలాకు ఇనుప కంచె ఏర్పాటు చేయాలని వీలైతే నాలా పైన మూతలు ఏర్పాటు చేయాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు.

నిబంధనలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తే చట్టపర చర్యలు



ఆస్‌బెస్టాస్ కాలనీలో సమస్యలపై చర్చిస్తున్న ఎమ్మెల్యే గాంధీలో కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ

ఆల్విన్‌కాలనీ: ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా సొసైటీల సంక్షేమ సంఘాలు నిర్ణయాలు తీసుకుని ప్రజలను మోసం చేస్తే చట్ట ప్రకారం చర్యలుంటాయని శేరిలింగంపల్లి శాసనసభ్యుడు అరెకపూడి గాంధీ హెచ్చరించారు. ఆదివారం కూకట్‌పల్లి డివిజన్ ఆస్‌బెస్టాస్ కాలనీలోని సంక్షేమ సంఘం భవనంలో స్థానిక కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, సంక్షేమ సంఘం ప్రతినిధులు, స్థానిక ప్రజలతో కలిసి పలు సమస్యలపై సమావేశం నిర్వహించారు. స్వార్థ పరుల చేతిలో మోసపోవద్దని, ఎవరూ భయభ్రాంతులకు గురి కావద్దని, న్యాయబద్ధంగా నడుచుకోవాలని, అక్రమ నిర్మాణాలు చేపట్టాలని, భూ అక్రమ నిర్మాణాలు సరియైనవి కావని, ప్రభుత్వం నిర్ణయించిన పద్ధతి ప్రకారమే నడుచుకోవాలని ఆయన సూచించారు. ఖాళీ స్థలాలు కబ్జాలకు గురి అయినట్లు అధికారులకు తెలియజేసినట్లు వారు తెలిపారు. జీహెచ్‌ఎంసీ, కూకట్‌పల్లి మండల అధికారులు కాలనీలోని లేఅవుట్‌కు విరుద్ధంగా ఎటువంటి నిర్మాణాలు చేపట్టినా చట్ట పరంగా వారు చర్యలు తీసుకుంటారని ఆయన హెచ్చరించారు. జీహెచ్‌ఎంసీ కమిషనర్, మేయర్‌ల దృష్టికి సమస్యను తీసుకెళ్లి కాలనీ సమస్యలను పరిష్కరించే దిశగా కృషి చేస్తానని ఆయన తెలిపారు. కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు నాగేశ్వరరావు, అబ్బులు, నాయకులు సంజీవరెడ్డి, భద్రయ్య, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

వార్షిక ఉత్సవం





పూజాలో పాల్గొన్న హోం మంత్రి నాయిని నర్సింహారెడ్డి, వడ్డేపల్లి రాజేశ్వరరావు తదితరులు

కూకట్‌పల్లి: అయ్యప్ప శరణుఘోషలతో కూకట్‌పల్లి మార్మోగింది. కూకట్‌పల్లి అయ్యప్పస్వామి దేవాలయంలో 26వ వార్షిక పూజా మహోత్సవాలను పురస్కరించుకుని రెండు రోజులుగా నిర్వహిస్తున్న ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఆదివారంతో ముగిశాయి. ఆదివారం ఉదయం గణపతిహోమం, కలశపూజ, ఆరట్టు మహోత్సవాలతో పాటు పదునెట్టాంపడి పూజా కార్యక్రమాలను వేదపండితుల మంత్రోచ్ఛారణల నడుమ వైభవంగా నిర్వహించారు. అఖిల భారత అయ్యప్ప సేవా సంఘం అధ్యక్షుడు అరుణ్‌గురుస్వామి చేతుల మీదుగా ఆలయ కమిటీ చైర్మెన్ వడ్డేపల్లి రాజేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన పూజా కార్యక్రమాలలో రాష్ట్ర హోంమంత్రి నాయిని నర్సింహారెడ్డి, కోరుట్ల ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, టీఆర్‌ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంతోష్‌రావు, కార్యదర్శి పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. సుమారు 15 వేల మంది భక్తులు ఆలయ వార్షిక పూజల్లో పాల్గొన్ని తీర్థప్రసాదాలను, అన్న సమారాధనను స్వీకరించారు. సాయంత్రం మూడున్నర టన్నుల పూలతో పుష్పాభిషేకం నిర్వహించారు.



బాలానగర్ ఫిరోజ్‌గూడలో అయ్యప్పస్వామి పూజలో పాల్గొన్న కార్పొరేటర్ కాండూరి నరేంద్రాచార్య

చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించాలి



సర్టిఫికెట్లు అందిస్తున్న తూము శ్రావణ్‌కుమార్

మూసాపేట: జనతానగర్‌లోని ప్రభుత్వ పాఠశాలలో జియాన్ కరాటే–డో గ్రేడింగ్ టెస్ట్‌లో ప్రతిభ కనబర్చిన వారికి మూసాపేట కార్పొరేటర్ తూము శ్రావణ్‌కుమార్ ఆదివారం సర్టిఫికెట్‌లను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో ప్రావీణ్యం పొందాలన్నారు. కరాటే ఆత్మరక్షణకు ఎంతో అవసరమని సూచించారు. స్థానిక నేతలు జిల్లా గోపాల్, నిర్వాహకులు సత్యనారాయగౌడ్, కుమార్‌సింగ్, విజయ్‌కుమార్, ఖదీర్, నరేశ్ పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణలు



రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో 2018 నూతన సంవత్సర క్యాలెండర్ విశ్రాంత చర్లపల్లి జైలు సూపరింటెండెంట్ కొలను శ్రీనివాసరెడ్డి ఆవిష్కరించారు.

-బాలానగర్



వీరశివాయ లింగాయత్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న కార్యక్రమంలో కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, మహిళా అధ్యక్షురాలు రుద్రమదేవి, రామాలయం చైర్మన్ ఆనంద్ రావు తదితరులు పాల్గొన్నారు.

-కూకట్‌పల్లి

సాక్షి
హైదరాబాద్
సోమవారం | జనవరి | 1 | 2018
6
మల్కాజిగిరి

మీ ప్రాంత సమస్యలపై సమాచారమివ్వండి..
అల్వాల్: 95539 55674
మల్కాజిగిరి: 97053 47199
నేరేడ్‌మెట్: 95539 55674
మౌలాలి: 81213 14143
గౌతంనగర్: 90102 62686, యాప్రాల్: 96034 62713



దేశ ప్రగతిలో భాగస్వాములు కావాలి



వార్షికోత్సవ వేడుకలలో జబర్దస్త్ టీం



విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న ఎమ్మెల్యే కనకారెడ్డి, చుక్క రామయ్యలు

అల్వాల్: క్రమశిక్షణతో విద్యను అభ్యసించి దేశ ప్రగతిలో విద్యార్థులు భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే కనకారెడ్డి, ప్రముఖ విద్యావేత్త చుక్క రామయ్యలు అన్నారు. అల్వాల్‌లోని పల్లవి ప్రోగ్రెసివ్ పాఠశాల వార్షికోత్సవ వేడుకలు శనివారం రాత్రి ఓల్డ్ అల్వాల్‌లో జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన కనకారెడ్డి, చుక్క రామయ్యలు మాట్లాడుతూ అభ్యసించిన విద్య సమాజ పురోగతికి తోడ్పడాలన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. టీవీ నటులు, జబర్దస్త్ టీం ప్రదర్శించిన సన్నివేషాలు కడుపుబ్బ నవ్వించాయి. పాఠశాల నిర్వాహకులు మాదవరెడ్డి ఉత్తమ విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

కొత్తకు స్వాగతం...

పాతకు వందనం!

ఉల్లాసంగా నూతన సంవత్సరం వేడుకలు



అమ్మకానికి సిద్ధంగా ఉన్న వివిధ రకాల రంగులు

నేరేడ్‌మెట్/గౌతంనగర్: నూతన సంవత్సరం వేడుకలకు నగర వాసులు ఏర్పాట్లు చేసుకున్నారు. ఎన్నో అనుభూతులు, జ్ఞాపకాలు, అనుభవాలతో 2017 సంవత్సరానికి వీడ్కోలు పలికి...కొంగొత్త ఆశలతో 2018 సంవత్సరానికి స్వాగతం పలికేందుకు ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు.నేరేడ్‌మెట్,గౌతంనగర్,వినాయకనగర్ డివిజన్లలోని కొత్త ఏడాది సంబరాలకు ఏర్పాట్లు చేసుకున్నారు. ఇందులో భాగంగా ఇంటి ముందు ముగ్గులతో 2018ను స్వాగతించేందుకు రంగు రంగుల ముగ్గులతో స్వాగతం పలికేందుకు మహిళలు, యువతులు సన్నద్ధమయ్యారు. ఈమేరకు మార్కెట్‌లో రంగులు కొనుగోలు చేసుకున్నారు. కొత్త ఏడాదిని సంతోషంగా ప్రారంభించేందుకు కేకులకు ఆర్డర్లు ఇచ్చారు. ఇప్పటికే వాట్సాప్, ఫేస్‌బుక్‌లు తదితర మాంధ్యమాలతో స్నేహితులు,సన్నిహితులకు శుభాకాంక్షలు తెలుపుతున్న యువతరం జనవరి 1న మరింత ఉత్సాహంగా నూతన సంవత్సరం వేడుకలు జరుపుకోవాలని ప్రణాళికలు వేసుకుంది.

న్యూస్ బాక్స్

తైబజార్

మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని గాంధీనగర్, దుర్గానగర్, అల్వాల్ సర్కిల్ పరిధిలోని వెస్ట్ వెంకటాపురం ప్రాంతాలలో సోమవారం తైబజార్ (వారాంతపు సంత) జరుగుతుంది. తాజా కూరగాయాలు, గృహోపకరణాలు విక్రయిస్తారు.

వైద్యసేవలు

అల్వాల్, మల్కాజిగిరి, జవహర్‌నగర్, ప్రభుత్వ ఆస్పత్రులలో సోమవారం గర్భిణుల పేర్ల నమోదు, సాధారణ చికిత్సలు, హోమియో వైద్యం నిర్వహిస్తారు.

క్యాలెండర్ ఆవిష్కరణ



నూతన సంవత్సరం క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్సీ రాంచందర్

నేరేడ్‌మెట్: వినాయకనగర్ డివిజన్ దీనదయాళ్‌నగర్‌లోని గణా ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఎమ్మెల్సీ రాంచందర్ నూతన సంవత్సరం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు కిరణ్, శ్రావణ్,నవీన్, నిఖిల్,దీపక్, శ్రీపతి తదితరులు పాల్గొన్నారు.

బీజేవైఎం సమావేశం

అడ్డగుట్ట: ప్రజా సమస్యల పరిష్కారం కోసం బీజేవైఎం నాయకులు కృషి చేయాలని బీజేపీ సికింద్రాబాద్ జాయింట్ కన్వీనర్ సీహెచ్.కన్నాభిరాం సూచించారు. ఆదివారం తుకారాంగేట్ కొండారెడ్డి పార్క్ సమీపంలో బీజేవైఎం నాయకులు సమావేశమయ్యారు. ముఖ్య అతిథిగా హాజరైన కన్నాభిరాం మాట్లాడుతూ డివిజన్ పరిధిలో పేరుకుపోయిన అనేక సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే ప్రయత్నం చేయాలన్నారు. ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలల్లో సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు.

రేపు శృంగేరి శంకరమఠంలో హోమాలు



షణ్ముఖ శర్మ

యాప్రాల్: శృంగేరి జగద్గురు మహాసంస్థానం వారి సైనిక్‌పురి శృంగేరి శంకరమఠం విజయగణపతి దేవాలయ ప్రాంగణంలో కొలువుదీరిన శ్రీ శారదాంబ అమ్మవారికి పుష్య పౌర్ణమి సందర్భంగా మంగళవారం ఉదయం 9.00 గంటలకు జయజయ శంకర టీవీ వారి ఆధ్వర్యంలో మకర శ్రీచక్రానికి విశేష కుంకుమార్చన, మహిళలతో విశేష కుంకుమార్చన ప్రత్యేక పూజలు, వివిధ హోమాలు అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ ధర్మాదికారి పండరినాథ్ తెలిపారు. ఈ సందర్భంగా ఉదయం 9.00 నుంచి సామూహిక లలితా సహస్ర పారాయణలు, కుంకుమార్చనలు బ్రహ్మశ్రీ సామవేదం షణ్ముఖ శర్మ గారిచే ప్రవచన కార్యక్రమం, ఘనంగా నిర్వహించనున్నారు. కుంకుమార్చణలో, లలితా సహస్రనామ పారాయణలో పాల్గొనే భక్తులందరికీ పూజా సామగ్రి ఉచితంగా అందజేస్తామన్నారు. సాయంత్రం 4.00గంటలకు ఛండీ హోమం, ఘనంగా నిర్వహించనున్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మ వారి కృపకు పాత్రులు కాగలరని ఆలయ నిర్వాహకులు కోరుతున్నారు. కార్యక్రమానికి జంట నగరాలతోపాటు ఇతర జిల్లాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరుకానున్నందున నిర్వాహకులు ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు చేస్తున్నారు.

అంబులెన్స్‌లో ప్రసవం

లాలాపేట: మౌలాలికి చెందిన సుజాత పురిటి నొప్పులతో శనివారం రాత్రి ప్రసవానికి 108 అంబులెన్స్‌లో నయాపూల్ ఆస్పత్రికి వెళుతుండగా మార్గమధ్యంలో లాలాపేటకు వచ్చేసరికి ఆమెకు పురిటి నొప్పులు ఎక్కువయ్యాయి. దీంతో అంబులెన్స్‌లో ఉన్న ఎమెర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ శ్రీనివాస్, పైలెట్ కృష్ణమూర్తిలు సుజాతకు ప్రసవం చేశారు. పండటి ఆడబిడ్డకు జన్మనిచ్చింది. తల్లీబిడ్డలు క్షేమంగా ఉన్నారు. అనంతరం వారిని లాలాపేటలోని పట్టణ ఆరోగ్య కేంద్రంలో చేర్పించారు.

గణనీయమైన అభివృద్ధి సాధించాం

- 2018లో భారీ అభివృద్ధి దిశగా అడుగులు
- మంత్రి పద్మారావుగౌడ్ వెల్లడి



సికింద్రాబాద్: సికింద్రాబాద్ నియోజకవర్గంలో 2017లో గణనీయమైన అభివృద్ధి పనులు చేపట్టామని రాష్ట్ర ఎక్సైజ్, క్రీడల శాఖ మంత్రి టి.పద్మారావుగౌడ్ తెలిపారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ ఏడాది రూపొందించిన ప్రతిపాదనలు ఆమోదించి, నిధులు కేటాయించిన భారీ అభివృద్ధి పనులన్నీ 2018లో పూర్తి చేస్తామని చెప్పారు. సికింద్రాబాద్ ప్రజలు ఐదు దశాబ్దాలుగా ఎదురు చూస్తున్న జూనియర్, డిగ్రీ కళాశాలలను గతేడాదే ఏర్పాటు చేశామన్నారు. ఈ రెండు కళాశాలలకు అధునాతన భవనాలు నిర్మించడం కోసం రూ.16.50 కోట్లు మంజూరు చేయించామన్నారు. సీతాఫల్‌మండి టీఆర్‌టీ క్వార్టర్స్‌లో రూ.2.80 కోట్ల వ్యయంతో ప్రారంభించిన బహుళ ప్రయోజన ఫంక్షన్ హాలు నిర్మాణం పనులు చివరి దశకు చేరాయన్నారు. సీతాఫల్‌మండి సుభాష్ చంద్ర బోస్‌నగర్, మెట్టుగూడ ధోబీఘాట్, తార్నాక డివిజన్ సాయినగర్, అడ్డగుట్ట డివిజన్ ఏసీఎస్ నగర్‌లో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణాలు ప్రారంభం కావడం ఈ ఏడాది ప్రత్యేకతగా మంత్రి అభివర్ణించారు. రూ.29.50 కోట్లతో తుకారాంగేట్ రైల్వే వంతెన (ఆర్‌యూబీ) నిర్మాణం పనులు కొద్ది రోజుల్లో ప్రారంభించి కొత్త సంవత్సరంలో ఇక్కడి ప్రజల ట్రాఫిక్ సమస్యలకు తెరదించుతామన్నారు. తార్నాకలో నిర్మించిన మోడల్ మార్కెట్ భవనానికి ప్రారంభోత్సవం త్వరలో ఉంటుందన్నారు. ఈ ఏడాదిలో శాంతినగర్ రిజర్వాయర్ పనులు పూర్తి చేసి ప్రజల దాహార్తి తీర్చమన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ప్రజల ఆరోగ్యానికి పెద్దపీట వేశామన్నారు. 2018 కొత్త సంవత్సరం సికింద్రాబాద్ నియోజకవర్గ ప్రజల్లో శాంతి, సుఖాలను నింపాలని మంత్రి ఆకాంక్షించారు.

సీఐలకు సన్మానం



సీఐలుగా పదోన్నతి పొందిన ఎస్ఐలను సన్మానించిన కమిటీ సభ్యులు

మల్కాజిగిరి: మల్కాజిగిరి పోలీస్‌స్టేషన్‌లో పనిచేస్తూ సీఐలుగా పదోన్నతి పొందిన ఎస్ఐలను ఆదివారం వెస్ట్ మల్కాజిగిరి అభివృద్ధి కమిటీ సభ్యులు సన్మానించారు. పీఎస్‌లో పనిచేస్తున్న ఎస్ఐలు శంకరయ్య, జేమ్స్‌బాబు, మురళీమోహన్‌లు ఇటీవల సీఐలుగా పదోన్నతి పొందారు.ఈ సందర్భంగా ఎ.వి.స్వామి, కందస్వామి, జగన్నాథం, శ్రీనివాస్‌లు వారిని సన్మానించారు. కార్యక్రమంలో ఎస్ఐలు సంజీవరెడ్డి, రమేష్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.





ఆర్‌యూబీ నిర్మాణం కోసం నిరసన


ఆనంద్‌బాగ్ క్రాస్‌రోడ్స్‌లో నిరసన వ్యక్తం చేస్తున్న లోక్‌సత్తాపార్టీ నాయకులు

మల్కాజిగిరి: ఈస్ట్ ఆనంద్‌బాగ్ ఆర్‌యూబీ నిర్మాణానికి తగిన చర్యలు తీసకోవాలని లోక్‌సత్తాపార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి రవికాంత్ డిమాండ్ చేశారు. ఆదివారం ఆనంద్‌బాగ్ క్రాస్‌రోడ్స్‌లో ఆయన ఆధ్వర్యంలో పార్టీ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడుళ్లు పూర్తయినా ఆర్‌యూబీ నిర్మాణం జరగలేదన్నారు. ఆర్‌యూబీ నిర్మాణం జరుగకపోవడంతో ముఖ్యంగా ఆ ప్రాంతంలో ఉన్న వ్యాపారులు జీవనోపాధి కోల్పోయారని, ప్రజలు కూడా ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. కొత్త సంవత్సరంలో నైనా ప్రజాప్రతినిధులు, అధికారులు శ్రద్ధ వహించి ఆర్‌యూబీ నిర్మాణం పూర్తిచేసి ప్రజల ఇబ్బందులు తొలగించాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు గురుసిద్దప్ప, ఆనంద్,వెంకటేష్,మహేందర్‌లు పాల్గొన్నారు.





ఘనంగా పద్మశాలి సంఘం రజతోత్సవం


బీఎస్ రాములును సన్మానిస్తున్న సంఘం నేతలు

లాలాపేట: తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రంలోని బీసీల అభ్యున్నతికి పాటుపడుతున్నారని రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ బి.ఎస్.రాములు పద్మశాలీ అన్నారు. ఈ మేరకు ఆదివారం లాలాపేట లక్ష్మీనగర్‌లో శ్రీ మార్కండేయ పద్మశాలీ సంఘం కమ్యూనిటీ హాల్లో మల్కాజిగిరి సంఘం రజతోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా రాములు పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సరం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. రాష్ట్రంలో సీఎం కేసీఆర్ కులవృత్తులకు జీవం పోస్తున్నారని పేర్కొన్నారు. కార్య క్రమంలో తెలంగాణ పద్మశాలీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గౌశిక యాదగిరి, పద్మశాలీ సేవా సమాజం ట్రస్టు చైర్మన్ గుత్తికొండ పాండు, ఏపీ కాంగ్రెస్ కమిటీ చేనేత విభాగం చైర్మన్ గూడూరి శ్రీనివాస్, పద్మశాలీ సంఘం మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు జెన్ను మన్యం, సంఘం మల్కాజిగిరి అధ్యక్షుడు వల్లకాటి రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.





తిరుపతిరావు నివేదికపై ఏబీవీపీ ఆగ్రహం

ఉస్మానియా యూనివర్సిటీ: ప్రైవేటు పాఠశాలల్లో ఫీజుల అంశంపై పది శాతం పెంచుకోవచ్చునని ఓయూ మాజీ వీసీ ప్రొ. తిరుపతిరావు ఇచ్చిన నివేదికపై ఏబీవీపీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం ఓయూ క్యాంపస్ ఆర్ట్స్ కళాశాల ఎదుట నివేదిక ప్రతుల జిరాక్స్‌లను దహనం చేశారు.











సాక్షి
హైదరాబాద్
సోమవారం | జనవరి | 1 | 2018
6
మేడ్చల్

లక్ష్మీనరసింహస్వామికి విశేష పూజలు

కీసర: చీర్యాల గ్రామంలోని శ్రీ లక్ష్మీనరసింహ స్వామిని ఆదివారం పెద్ద ఎత్తున భక్తులు దర్శించుకున్నారు. సెలవుదినం కావడంతో ఉదయం నుండే పెద్ద ఎత్తున భక్తులు దేవాలయానికి తరలివచ్చారు. స్వామిసన్నిధిలో నిర్వహించిన శ్రీవారి కళ్యాణోత్సం, స్వర్ణపుష్పార్చన తదితర పూజల్లో, సాయంత్రం స్వామివారి పల్లకీసేవలో భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు. ఆలయ చైర్మన్ మల్లారపు లక్ష్మీనారాయణ, ధర్మకర్త శ్రీహరిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.


స్వామివారి పల్లకీ సేవలో పాల్గొన్న భక్తులు



జిల్లాను అగ్రగామిగా నిలుపుదాం

ప్రజలకు న్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలిపిన కలెక్టర్ ఎంవీరెడ్డి



సాక్షి,మేడ్చల్ జిల్లా: నూతన సంవత్సరం సందర్భంగా జిల్లా ప్రజలకు మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ ఎంవీరెడ్డి ఒక ప్రకటనలో శుభాకాంక్షలు తెలిపారు. 2018 సంవత్సరంలో ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉద్యోగులు, సిబ్బందికి మంచి జరగాలనికలెక్టర్ ఆకాంక్షిస్తూ.. శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించేందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజల దరికి చేర్చాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రంలోనే మేడ్చల్–మల్కాజిగిరి జిల్లాను అగ్రగామిగా నిలిపేందుకు ప్రతి ఒక్కరూ నిబద్ధతతో కృషి చేయాలన్నారు. నూతన సంవత్సరంలో అందరూ ఆరోగ్యం, ఐశ్వర్యాలతో సుఖసంపదలు, సంతోషాలతో జీవనం సాగాలని కలెక్టర్ ఎంవీరెడ్డి ఆకాంక్షించారు.

గ్రామాల్లో పన్ను వసూళ్లకు ప్రత్యేక డ్రైవ్


రాంపల్లి గ్రామంలో ప్రత్యేక డ్రైవ్

కీసర: గ్రామాల్లో పన్నుల వసూళ్ల నిమిత్తం ఆదివారం నిర్వహించిన ప్రత్యేక డ్రైవ్‌కు ప్రజల నుండి మంచి స్పందన లభించిందని ఈఓపీఆర్‌డీ తెలిపారు. ఆదివారం నాగారం, దమ్మాయిగూడా, రాంపల్లి తదితర గ్రామాల్లో పంచాయతీ కార్యాలయ సిబ్బంది గ్రామంలో ఆయా కాలనీల్లో పర్యటించి ఇంటి పన్నులు, న ల్లాబిల్లులను వసూలు చేశారు. ప్రతి ఆదివారం ఇదే విధంగా ప్రత్యేక డ్రైవ్ చేపట్టి గ్రామాల్లో నూటికి నూరు శాతం పన్నులను వసూలు చేయనున్నట్లు తెలిపారు.

న్యూ ఇయర్ సందడి...


జోరుగా కేకుల విక్రయాలు

ఘట్‌కేసర్‌టౌన్: న్యూ ఇయర్ వేడుకల సందర్భంగా పట్టణంలోని దుకాణాలు ఆదివారం కిటకిటలాడాయి. బస్‌టెర్మినల్ ఎదురుగా, అంబేద్కర్ కూడలిలో ఉన్న దుకాణాల్లో కేకుల విక్రయాలు జోరుగా సాగాయి.

మరిన్ని జోన్ వార్తలు 14వ పేజీలో

108 వాహనంలో ప్రసవం



శామీర్‌పేట్: 108 వాహనంలో మహిళ ప్రసవించిన సంఘటన శామీర్‌పేట మండల పరిధిలో చోటు చేసుకుంది. కొల్తూర్ గ్రామానికి చెందిన స్వప్నకు శనివారం పురిటి నొప్పులు రావడంతో కుటుంబసభ్యులు 108 వాహనానికి ఫోన్ చేయగా వెంటనే అక్కడికి చేరుకున్న సిబ్బంది స్వప్నను ఆస్పత్రికి తరలిస్తుండగా నొప్పులు ఎక్కువ కావడంతో వాహనంలోనే బిడ్డకు జన్మనిచ్చింది. 108 సిబ్బంది రాజశేఖర్, మోహన్‌రెడ్డిలకు స్వప్న కృతజ్ఞతలు తెలిపారు.

గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

శామీర్‌పేట్: గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టడంతో వ్యక్తి మరణించిన సంఘటన శామీర్‌పేట ఠాణా పరిధిలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం... అలియాబాద్ గ్రామానికి చెందిన పెంజర్ల యాదయ్య(45) ఆదివారం ఉదయం అలియాబాద్ చౌరస్తా వద్ద గల శివం గార్డెన్ సమీపంలోని తన గొర్రెల మంద వద్దకు వెళుతుండగా గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకొని ప్రమాదానికి కారణమైన వాహణ వివరాల కోసం సీసీటీవీ కెమరా వీడియోలను పరిశిలిస్తున్నట్లు ఎస్ఐ గజేందర్ తెలిపారు.

కొండిన్య గౌడ యువజన సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంపీపీ, ప్రభాకర్‌గౌడ్

ఘట్‌కేసర్‌టౌన్: పట్టణంలోని గౌడసంఘం భవనంలో కొండిన్య గౌడ యువజన సంఘం క్యాలెండర్‌ను ఎంపీపీ శ్రీనివాస్‌గౌడ్, టీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి నక్క ప్రభాకర్‌గౌడ్ ఆవిష్కరించారు. సింగిల్‌విండో మాజీ చైర్మన్ సార శ్రీనివాస్‌గౌడ్, కల్లుగీత సంఘం స్థానిక అధ్యక్షుడు సురేష్‌గౌడ్, వేముల మహేష్‌గౌడ్, కొండిన్య సంఘం అధ్యక్షుడు కిశోర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

శబరిమలకు బయలుదేరిన స్వాములు



శామీర్‌పేట్: అలియాబాద్ గ్రామానికి చెందిన పలువురు అయ్యప్ప మాలధారులు ఆదివారం ఇరుముడి కట్టుకుని శబరిమలకు బయలుదేరారు. 41 రోజులు నియమనిష్టలతో మాలధారణ దరించి అయ్యప్ప స్వామిని కొలిచి ఆదివారం శబరిమలకు బయలుదేరిన భక్తులకు టీఆర్ఎస్ జిల్లా నాయకులు తాళ్ళ జగదీష్‌గౌడ్ వీడ్కోలు పలికారు. వారి ప్రయాణం సజావుగా సాగాలని కోరుకున్నారు.

బీజేపీ మైనారిటీ మోర్చా మండల అధ్యక్షుడిగా జీత్‌సింగ్

ఘట్‌కేసర్‌టౌన్: బీజేపీ మైనారిటీ మోర్చా మండల అధ్యక్షుడిగా జీత్‌సింగ్‌ను నియమించారు. పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో ఆదివారం జరిగిన సమావేశంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు కంభం లక్ష్మారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు బాల్‌రాజ్‌ముదిరాజ్ ఈ మేరకు నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జీత్‌సింగ్ మాట్లాడుతూ మైనారిటీల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో సంషర్‌సింగ్, శంకర్‌సింగ్, దేవేందర్‌సింగ్, తపన్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

గుంతల రోడ్డుతో ఇబ్బందులు

ఘట్‌కేసర్: మండలంలోని నారపల్లి నుంచి కొర్రెముల గ్రామానికి వెళ్లే రహదారిపై చాల చోట్ల గుంతలు పడటంతో ద్విచక్రవాహనదారులు ఇబ్బందులకు గురవుతున్నారు. దారిలో స్టేట్‌బ్యాంకు వద్ద, బాలజీనగర్ చౌరస్తా, మక్తా పలు చోట్ల గుంతలు పడ్డాయి.రాత్రి వేళల్లో వాటిని చూడకుండా ద్విచక్రవాహనాలు ఆ గుంతల నుంచి పయణాలు చేస్తూ ప్రమాదాలకు గురవుతున్నారు. ఆ రోడ్డును బాగు చేయాలని అధికారులకు అనేకసార్లు తెలిపినా వారు పట్టించుకోవడం లేదని స్థానికులు వాపోతున్నారు. రోడ్డును రెండు సంవత్సరాల క్రితమే వేశారని అప్పుడే రోడ్డు గుంతల మయంగా మారిందని పలువురు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు దారిని బాగుచేయాలని కోరుతున్నారు.

మైనింగ్ సెక్టార్లలో స్వచ్ఛత పక్వాడో



ప్రమాణం చేయిస్తున్న సంజయ్‌కుమార్

కీసర: స్వచ్ఛ భారత్ మిషన్‌లో భాగంగా మైనింగ్ సెక్టార్లలో స్వచ్ఛత పక్వాడో కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని జిల్లా మైన్స్ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ జి. సంజయ్‌కుమార్ అన్నారు. ఆదివారం మండలంలోని అంకిరెడ్డిపల్లి గ్రామంలో గల మహాలక్ష్మీ రాక్‌మెటల్ ఇండస్ట్రీ వద్ద నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ క్వారీలలో పరిశుభ్రత, పచ్చదనం పెంపొందించడం, నీటిని పొదుపుగా వాడుకోవడం, కార్మికులకు వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకునేలా చూడటం తదితర అంశాలపై క్రషర్‌మిషన్ యాజమాన్యాలు శ్రద్ద వహించాలన్నారు. కార్యక్రమంలో రాయల్టీ ఇన్స్‌పెక్టర్ శ్రీనివాస్, మైనింగ్‌సర్వేయర్ వెంకటేశ్వర్లు, టెక్నికల్ అసిస్టెంట్ సుజాత, క్రషర్ మిషన్ ఇంచార్జ్ సాయినాథ్‌గౌడ్ పాల్గొన్నారు.

రెడ్డి సంక్షేమ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

కీసర: కీసర రెడ్డి సంక్షేమ సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆదివారం ఆవిష్కరించారు. ఈసందర్భంగా రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షుడు రామిడి విజయ్‌రెడ్డి మాట్లాడుతూ రెడ్డి కులస్తులంతా సంఘటితంగా ముందుకొచ్చి సమస్యలను పరిష్కరించుకునేందుకు ముందుకెళ్లాలన్నారు. రెడ్డి కులస్తుల సంక్షేమానికి ప్రభుత్వం ముందుకొచ్చిచొరవ చూపాలన్నారు. కార్యక్రమంలో సంక్షేమ సంఘ ప్రధాన కార్యదర్శి బండారి శ్రీనివాస్‌రెడ్డి, ట్రేజరర్ సుధాకర్‌రెడ్డి,రెడ్డిసంఘం నేతలు రామిడి ప్రభాకర్‌రెడ్డి,గుర్రం జంగారెడ్డి, నల్లకృష్ణారెడ్డి , రామిడి బాల్‌రెడ్డి, రామిడి రాంరెడ్డి, గుర్రం లక్ష్మారెడ్డి, నల్లసత్తిరెడ్డి, బలిజోని బావి బాల్‌రెడ్డి, సంతోష్‌రెడ్డి, ముత్యంరెడ్డి, సుధాకర్‌రెడ్డి, రాంరెడ్డి, పినింటి కృష్ణారెడ్డి, ముత్యంరెడ్డి, చెర్లపల్లి కృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఘట్‌కేసర్ పంచాయతీకి లెడ్ బల్బులు అందజేత



సర్పంచ్‌కు లెడ్ బల్బులను అందజేస్తున్న ప్రశోభ్

ఘట్‌కేసర్‌టౌన్: ఘట్‌కేసర్ పట్టణంలోని టీచర్స్ కాలనీకి చెందిన శోభన కమ్యూనికేషన్ యజమాని ప్రశోభ్ ఘట్‌కేసర్ పంచాయతీకి 15 లెడ్ బల్బులను ఆదివారం విరాళమిచ్చారు. ఈ మేరకు కాలనీలో సర్పంచ్ అబ్బసాని యాదగిరియాదవ్, ఎంపీటీసీ బేతాల నర్సింగ్‌రావ్, పంచాయతీ సభ్యురాలు పల్లె అరుణకు అందజేశారు. కార్యక్రమంలో అబ్దుల్ ఖయ్యూమ్, సురేష్, దామోదర్, అబ్దుల్ ఖదీర్, సత్యనారాయణ, ప్రవీణ్, చందు, శ్రీధర్, చందు పాల్గొన్నారు.

'రోడ్డు భూదాతను కబ్జాదారుడనడం అన్యాయం'



తన భూమిలోనే ప్రహారిగోడను నిర్మిస్తున్నానని చూపిస్తున్న రామరాజుగౌడ్

ఘట్‌కేసర్‌టౌన్: ఘట్‌కేసర్ పట్టణంలోని మైసమ్మగుట్టకు వెళ్లే దారికి భూమిని దానమిచ్చిన తనను కొందరు కబ్జాదారుడనడం అన్యాయమని భూయజమాని రామరాజుగౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మైసమ్మగుట్టలో ఆదివారం ఆయన మాట్లాడుతూ 506లో తనకున్న ఎకరంలో భూమిలో 24 గుంటల భూమి బైపాస్ రోడ్డు నిర్మాణంలో పోగా మిగిలిన భూమిలో స్థానికుల విన్నపం మేరకు ప్రస్తుతం నిర్మిస్తున్న సీసీ రోడ్డుకు 300 గజాల భూమిని విరాళమిచ్చానన్నారు. విషయం తెలుసుకోకుండా కొందరు తనపై అభాండాలు వేయడం మానుకోవాలని, తన భూమిలోనే ప్రహారీ గోడను నిర్మించుకుంటున్నానన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

దుండిగల్: తమ కళాశాలకు చెందిన విద్యార్థులు విదేశాల్లో స్థిర పడడం ఆనందంగా ఉందని మర్రి లక్ష్మణ్‌రెడ్డి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల చైర్మన్ మర్రి లక్ష్మణ్‌రెడ్డి అన్నారు. దుండిగల్‌లోని ఎంఎల్ఆర్ఐటీ కళాశాలలో ఆదివారం అలుమ్ని–2కె17 పేరిట పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన లక్ష్మణ్‌రెడ్డి మాట్లాడుతూ తమ కళాశాల అటానమస్ హోదా, న్యాక్–ఏ గ్రేడ్ సాధించడంతో పాటు తెలంగాణ రాష్ట్రంలో టాప్–10లో స్థానం దక్కించుకుందని పేర్కొన్నారు. దాదాపు వెయ్యి మంది పూర్వ విద్యార్థులు హాజరయ్యారు. కళాశాల సెక్రటరీ మర్రి రాజశేఖర్‌రెడ్డి, ప్రిన్సిపాల్స్ శ్రీనివాస్‌రావు, వెంకటేశ్వర రెడ్డి, హెచ్ఓడీలు రవిచంద్ర, అధ్యాపకులు పాల్గొన్నారు.

'జిల్లాల బస్సులు ఆపాలి'

ఘట్‌కేసర్: మండలంలోని కొర్రెముల చౌరస్తా, జోడిమెట్ల వద్ద జిల్లాలకు చెందిన బస్సులను నిలపాలని ప్రయాణికులు కోరుతున్నారు. జోడిమెట్ల, కొర్రెముల చౌరస్తా సమీపంలోని కాలనీల్లోని వరంగల్, నల్లగొండ జిల్లాలు, తదితర జిల్లాలకు చెందిన వారు నివాసం ఉంటున్నారు. కొంతమంది ఇక్కడ పనిచేసే ఉద్యోగులు, ఇక్కడి విద్యాసంస్థల్లో చదువుకునేవారు ఆయా జిల్లాలకు చెందినవారు ఉన్నారు. వారు ప్రతి రోజు తమ గ్రామాల నుంచి ఇక్కడికి జిల్లా బస్సులను ఎక్కి వస్తూ రాకపోకలు సాగిస్తున్నారు. జోడిమెట్ల , కొర్రెముల చౌరస్తా వద్దల జిల్లాల బస్సులు నిలపకపోవడంతో వారు ఇబ్బందులకు గురవుతున్నారు. దీంతో వారు మండల కే ంద్రంలో జిల్లాల బస్సులు దిగి అక్కడి నుంచి ప్రమాదమని తెలిసి నా ఆటోలను ఎక్కి తమ చదువుకుంటున్న, ఉద్యోగాలు చేస్తున్న చో టికి వెళుతున్నారు. అనేక మార్లు ఆర్టీసీ అధికారులకు వినతిపత్రాలు అందచేసిన జిల్లాల బస్సులు ఆపడం లేదని పలువురు తెలిపారు.

ఎస్ఎఫ్ఐ జెండా ఆవిష్కరణ



జెండా ఆవిష్కరించిన ఎస్ఎఫ్ఐ నాయకులు

మేడ్చల్: ఎస్ఎఫ్ఐ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండల ఎస్ఎఫ్ఐ నాయకులు మేడ్చల్ ఆర్టీసీ డిపో వద్ద ఆదివారం జెండా ఆవిష్కరించారు. 48 ఏళ్ళుగా ఎస్ఎఫ్ఐ దేశ వ్యాప్తంగా విద్యార్థుల సమస్యలపై అలుపెరుగని పోరాటం చేస్తుందని ఎస్ఎఫ్ఐ నాయకులు అన్నారు.కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నరేష్, మండల అధ్యక్షురాలు శ్రావణి,నాయకులుసద్దాం, సాయినాథ్, నర్సింగ్‌రావు ,ప్రశాంత్, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్ ఆవిష్కరణలో పాల్గొన్న రేసు లక్ష్మారెడ్డి తదితరులు

ఘట్‌కేసర్: మండలంలోని కొండాపూర్ గ్రామంలో శ్రీభవానీ యూత్ అసోసియేషన్‌కు చెందిన క్యాలెండర్ రాష్ట్ర విత్తన నిర్ధారణ అప్పిలేట్ కమిటీ సభ్యుడు రేసు లక్ష్మారెడ్డి ఆదివారం అవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువజన సంఘాలు సమాజసేవ కార్యక్రమాలు చేపట్టాలన్నారు. యచగ్రామాభివృద్ధికి పాడుపడాలన్నారు.కార్యక్రమంలో సర్పంచ్ ఉట్కూరి శ్రీహరి, ఉపసర్పంచ్ మశ్చేందర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ చిలుగూరి గోపాల్‌రెడ్డి, వార్డుసభ్యులు షౌకత్ అలీ, నర్సింహరెడ్డి పాల్గొన్నారు.

హైదరాబాద్ । సోమవారం । జనవరి । 1 । 2018 సాక్షి



ప్రజా సమస్యలపై త్వరలో పాదయాత్ర

కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్



కుత్బుల్లాపూర్: ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నామని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్ అన్నారు. ఆదివారం ఆయన 'సాక్షి'తో మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ అభివృద్ధికి తాము ఎప్పుడు కట్టుబడి ఉన్నామని, తన హయాంలో రూ.190 కోట్లతో మౌలిక వసతులు కల్పించానని తెలిపారు. పేద, బడుగు వర్గాల ప్రజలకు నిజాంపేట, బౌరంపేట, బహదూర్‌పల్లి, సూరారం, జగద్గిరి గుట్ట ప్రాంతాల్లో 20 వేల కుటుంబాలకు రాజీవ్ గృహకల్ప, ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇచ్చామని, వారికి కనీస సౌకర్యాలు కల్పించడంలో టీఆర్ఎస్ ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. ఇటీవల ఇంటింటి సర్వే పేరిట అనేక మంది ఓటర్లను ఏకపక్షంగా తొలగించారని, ఈ విషయంపై ఇప్పటికే కేంద్ర, రాష్ట్ర ఎన్నికల అధికారులకు విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశామన్నారు. త్వరలోనే కార్యచరణ రూపొందించి బస్తీ బాట పేరుతో పాదయాత్ర చేపడతానని స్పష్టం చేశారు.

పడిపూజకు హాజరైన కూన

సుభాష్‌నగర్: సాయిబాబానగర్‌లో విజయ్ గురుస్వామి ఆధ్వర్యంలో ఆదివారం అయ్యప్ప మహాపడి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన భజనలు, భక్తి గీతాలు పరవశింపజేశాయి. మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్ హాజరై పూజలు చేశారు. పూజల్లో ఓమ్‌ప్రకాశ్, సంజీవ్‌కుమార్, సూర్యకాంతం, గజానంద్, సంతోష్, విశ్వనాథ్‌లు పాల్గొన్నారు. భిక్షలో పెద్ద ఎత్తున స్వాములు పాల్గొన్నారు.

మరిన్న జోన్ వార్తలు 3,4,6, 7,8,13,14,18,19 పేజీల్లో





























కష్టపడే ప్రతి వ్యక్తికి కాంగ్రెస్‌లో గుర్తింపు

సూరారం: కష్టపడే ప్రతి వ్యక్తికి కాంగ్రెస్ పార్టీలో గుర్తింపు ఉంటుందని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్ అన్నారు. జగద్గిరిగుట్ట డివిజన్‌కు చెందిన టీడీపీ నేత ఒరుగంటి నరేష్‌గౌడ్ తన అనుచరులతో కలిసి కృష్ణగౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆదివారం షాపూర్‌నగర్‌లో జరిగిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే శ్రీశైలంగౌడ్ పార్టీలో చేరిన వారికి కండువాలు వేసి ఆహ్వానించారు. 2019 ఎన్నికలే లక్ష్యంగా ప్రతి కార్యకర్త గడప, గడపకు తిరగాలని పిలుపునిచ్చారు. రాబోయే రోజుల్లో జంట సర్కిళ్లలో చురుగ్గా పాల్గొంటున్న కార్యకర్తలను గుర్తించి పదవులను కట్టబెడతామన్నారు. సాయికిరణ్, రవీందర్‌గౌడ్, సాయితేజ, విశాల్, భాను, ప్రశాంత్, మల్లికార్జున్, నేతలు గడ్డం రాజేందర్‌రెడ్డి, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.


కాంగ్రెస్‌లో చేరిన వారికి పార్టీ కండువా కప్పుతున్న శ్రీశైలంగౌడ్













నూతన సంవత్సరంలో అంతా మంచే జరగాలి

కుత్బుల్లాపూర్: నూతన సంవత్సరం శుభప్రదంగా జరగాలని ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌లు సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. 2017 సంవత్సరంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేశామని, రాబోయే రోజుల్లో సైతం ఇదే విధంగా ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఆశీస్సులు, మంత్రి కేటీఆర్ అండదండలతో నియోజకవర్గాన్ని సర్వతోముఖాభివృద్ధి దిశగా పయనింపజేస్తామని తెలిపారు. నూతన సంవత్సరంలో అందికి మంచి జరగాలని ఆకాంక్షించారు.


శంభీపూర్‌రాజు


వివేకానంద్

భక్తిశ్రద్ధలతో అయ్యప్ప పడిపూజ

కుత్బుల్లాపూర్: అయ్యప్ప మహా పడి పూజ సుభాష్‌నగర్ డివిజన్ సంతోష్‌నగర్‌లో ఘనంగా నిర్వహించారు. బొంబాయి వెంకటేష్, విష్ణు కన్నె స్వాముల ఆధ్వర్యంలో జరిగిన పూజల్లో టీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు దేవగారి రాజేందర్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.























కబడ్డీ అభివృద్ధికి 'కాసాని' కృషి అభినందనీయం

అంతర్జాతీయ కబడ్డీ ఫెడరేషన్ అధ్యక్షుడు జనార్దన్ సింగ్ గెహ్లాట్





జగద్గిరిగుట్ట: తెలంగాణాలో కబడ్డీ క్రీడ అభివృద్ధికి కాసాని జ్ఞానేశ్వర్ ముందుకు రావడం అభినందనీయమని అంతర్జాతీయ కబడ్డీ ఫెడరేషన్ అధ్యక్షుడు జనార్దన్ సింగ్ గెహ్లాట్ అన్నారు. ఆదివారం బాచుపల్లిలో మాజీ ఎమ్మెల్సీ కాసాని జ్ఞానేశ్వర్ సోదరుడు కాసాని కృష్ణ జ్ఞాపకార్థం జె.ఎస్. గెహ్లాట్ కబడ్డీ అకాడమీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో జాతీయ కబడ్డీ టోర్నీ ఏర్పాటు సందర్భంగా అకాడమీని ఏర్పాటు చేస్తున్నట్లు జ్ఞానేశ్వర్ చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. నేటి నుంచి జనవరి 5వ తేదీ వరకు గచ్చిబౌలి స్టేడియంలో జాతీయ కబడ్డీ టోర్నీని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రపంచ స్థాయిలో కబడ్డీ క్రీడకు ప్రాధాన్యం పెరుగుతోందని, దేశంలోనే రెండవ స్థాయిలో ఈ అకాడమీ నిలుస్తుందని స్పష్టం చేశారు. అనంతరం తెలంగాణ, హైదరాబాద్ పురుషులు జట్లు, తెలంగాణ, పశ్చిమ బెంగాల్ జట్ల మధ్య పోటీలు నిర్వహించారు. జాతీయ కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షురాలు మృదుల్ బాదురియా, తెలంగాణ కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్, కాసాని వీరేశ్, మాజీ సర్పంచ్ కాసాని సుధాకర్, సీ.హెచ్. వెంకటేశం, ఉప సర్పంచ్ సలీం, వివిధ రాష్ట్రాల క్రీడాకారులు పాల్గొన్నారు.


క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న దృశ్యం



మాట్లాడుతున్న జనార్దన్ సింగ్ గెహ్లాట్


















Wish you a Happy New Year
2018
PRANAV
INTERNATIONAL SCHOOL
Way up and Beyond
Bigger Today
Better Tomorrow
Brighter Future
A Sprawling New Campus !
PRANAV
INTERNATIONAL SCHOOL
Stress-Free Quality Education
New School Campus, Maruthi Nagar, Opp : Vasanthi Housing, Gandhi Nagar,
Chintal. Ph : 040-2308 7475, 040 6463 7475,7093904002


SANSKAR
THE SCHOOL
Values | Education | Traditions
❖ SSC Curriculum
❖ Yoga
❖ Meditation
❖ Computer Lab
❖ Inculcating Values and Ethics
❖ Affordable Fee
Integrating ancient Indian values to modern life
Rajalingam Goud Complex, 06-281/d/1,Mallikarjuna Nagar,
CHINTAL. HMT Road, Ph : 7093 903 002, 040-23084444



ఎస్‌ఐలకు పదోన్నతులు


నాగేంద్రబాబు


ప్రేమ్‌కుమార్

జగద్గిరిగుట్ట: బాచుపల్లి పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌ఐగా విధుల నిర్వహిస్తున్న నాగేంద్ర బాబు సీఐగా పదోన్నతి పొందారు. అదేవిధంగా పేట్‌బషీరాబాద్ పీఎస్ పరిధిలో ఎస్‌ఐ పనిచేస్తున్న ప్రేమ కుమార్, జగద్గిరి గుట్ట పీఎస్ పరిధిలో ఎస్‌ఐగా విధులు నిర్వహిస్తున్న గణేశ్ పాటేల్‌లు కూడా సీఐలుగా పదోన్నతి పొందారు.





జన్మదిన వేడుక



జగద్గిరిగుట్ట: ప్రణీత్ గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ నరేందర్‌కుమార్ కామరాజు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రణవ్ అంటిలియా బాచుపల్లి, ప్రణీత్ ప్రణవ్ పనోరమ బీరంగూడ వెంచర్లలో రక్తదాన శిబిరాలు నిర్వహించగా 150 మంది ఉద్యోగులు, కస్టమర్లు రక్తదానం చేశారు. సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పాఠశాల విద్యార్థులకు బహుమతులు, పండ్లు, చాకెట్లు అందజేశారు. ప్రణీత్ డైరెక్టర్లు నర్సింగరావు కామరాజు, డైరెక్టర్ పాతపాటి రామాంజనేయులు, సప్పిడి నర్సిరెడ్డి పాల్గొన్నారు.





ఎస్‌ఎఫ్‌ఐ ఆవిర్భావ దినోత్సవం

సూరారం: ఎస్‌ఎఫ్‌ఐ 48వ ఆవిర్భావ వేడుకలను ఆదివారం షాపూర్‌నగర్ ఎస్‌ఎఫ్‌ఐ కార్యాలయంలో కీలుకాని లక్ష్మణ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మేడ్చల్ జిల్లా కార్యదర్శి నరేష్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ విద్యార్థుల సమస్యలపై ఎస్‌ఎఫ్‌ఐ నిరంతర పోరాటం సాగిస్తోందని, వారిని మెరుగైన విద్యను అందించేందుక కృషి చేస్తున్నట్లు తెలిపారు. కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి ఎం.బసవేశ్వర్, పవన్, నరేష, చందు, ప్రసాద్, శ్రావణ్, శేఖర్, శివ లు ఉన్నారు.







క్యాలెండర్ ఆవిష్కరణలు

జగద్గిరిగుట్ట: జగద్గిరిగుట్ట డివిజన్ వార్డు కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆదివారం ఆవిష్కరించారు. ఆర్యవైశ్య సంఘం భవనంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ముఖ్య అతిథిగా హాజరై క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ జగన్, మాజీ కార్పొరేటర్ సురేశ్‌రెడ్డి, జైహింద్, వార్డు కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

31క్యూబిఆర్26పి: క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న వార్డు కమిటీ సభ్యులు

వెలమ సంఘం,,

కుత్బుల్లాపూర్: భాగ్యనగర వెలమ సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆ సంఘం ప్రతినిధులు ఆదివారం ఆవిష్కరించారు. చింతల్‌లో జరిగిన కార్యక్రమంలో అధ్యక్షుడు బి.రామారావు, ప్రధాన కార్యదర్శి వెంకటరమణ, కోశాధికారి ఎం.కిరణ్‌లు కలిసి ఆవిష్కరించారు.


వెలమ సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

దుండిగల్: తమ కళాశాలకు చెందిన విద్యార్థులు విదేశాల్లో స్థిర పడడం ఆనందంగా ఉందని మర్రి లక్ష్మణ్‌రెడ్డి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల చైర్మన్ మర్రి లక్ష్మణ్‌రెడ్డి అన్నారు. దుండిగల్‌లోని ఎంఎల్‌ఆర్ఐటీ కళాశాలలో ఆదివారం అలుమ్ని–2౩17 పేరిట పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన లక్ష్మణ్‌రెడ్డి మాట్లాడుతూ తమ కళాశాల అటానమస్ హోదా, న్యాక్–ఏ గ్రేడ్ సాధించడంతో పాటు తెలంగాణ రాష్ట్రంలో టాప్–10లో స్థానం దక్కించుకుందని పేర్కొన్నారు. దాదాపు వెయ్యి మంది పూర్వ విద్యార్థులు హాజరయ్యారు. కళాశాల సెక్రటరీ మర్రి రాజశేఖర్‌రెడ్డి, ప్రిన్సిపాల్స్ శ్రీనివాస్‌రావు, వెంకటేశ్వర రెడ్డి, హెచ్ఓడీలు రవిచంద్ర, అధ్యాపకులు పాల్గొన్నారు.


మెమొంటోలు అందజేస్తున్న దృశ్యం

ఘనంగా కళాశాల వార్షికోత్సవం


విద్యార్థుల సందడి

కుత్బుల్లాపూర్: కొంపల్లి సెయింట్ ఆంథోనిస్ జూనియర్ కళాశాల మూడవ వార్షికోత్సవం శనివారం రాత్రి ఘనంగా నిర్వహించారు. నల్సర్ వర్సిటీ రిజిస్ట్రార్ బాలకృష్టారెడ్డి, సర్పంచ్ జెమ్మి నాగమణి, రాంబాబు, బాల్‌రెడ్డి, కరస్పాండెంట్ భాస్కర్‌రాజు, ప్రిన్సిపాల్ సుందర్‌రాజు పాల్గొన్నారు. విద్యార్థులు తమ డ్యాన్స్‌లతో అదరగొట్టారు. ఉన్నత లక్ష్యంతో ప్రతి విద్యార్థి ముందుకు సాగితే అనుకున్న వాటిని సాధిస్తారని వక్తలు పేర్కొన్నారు.

న్యూ ఇయర్ వేడుకలు

కుత్బుల్లాపూర్: నూతన సంవత్సర వేడుకలు కుత్బుల్లాపూర్‌లో అంబరాన్ని అంటాయి. పలు బేకరీల్లో కేక్‌లను కొనుగోలు చేసేందుకు ప్రజలు క్యూ కట్టారు.. అదే విధంగా మాంసం, మద్యం దుకాణాల వద్ద విక్రయాలు జోరుగా సాగాయి. పలు ప్రాంతాల్లో కేక్‌లు కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.















ముగిసిన కార్పొరేట్ క్రికెట్ లీగ్ పోటీలు



విజేత జట్టుకు ట్రోఫీ అందజేస్తున్న వేణుగోపాల చారి

దుండిగల్: దుండిగల్‌లోని మర్రి లక్ష్మణ్‌రెడ్డి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాలలో నాలుగు రోజులుగా జరుగుతున్న కార్పొరేట్ క్రికెట్ లీగ్ పోటీలు ముగిశాయి. మొత్తం 16 సాఫ్ట్ వేర్ కంపెనీలకు చెందిన జట్లు ఇందులో పాల్గొన్నాయి. ఫైనల్స్‌లో అసెంచర్ జట్టు విజేతగా నిలవగా క్యాప్ జెమిని జట్టు రన్నర్‌గా నిలిచింది. ముగింపు కార్యక్రమానికి ఢిల్లీలోని తెలంగాణ రాష్ట్ర ప్రత్యేక అధికారి వేణుగోపాలచారి ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు ట్రోఫీ అందజేశారు. కళాశాల చైర్మన్ మర్రి లక్ష్మణ్‌రెడ్డి, సెక్రటరీ రాజశేఖర్‌రెడ్డి, ప్రిన్సిపాల్స్ శ్రీనివాస్‌రావు, వెంకటేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

ఆకట్టుకున్న నృత్యాలు



తత్వ గ్లోబల్ స్కూల్ చిన్నారులు

సుభాష్‌నగర్: చారిత్రక ఘట్టాలను అద్భుతంగా ప్రదర్శించారు విద్యార్థులు. కుత్బుల్లాపూర్ పరిధి గాజులరామారంలో ఉన్న తత్వ గ్లోబల్ హైస్కూల్ మూడవ వార్షికోత్సవం సందర్భంగా ఏకతత్వ–3 కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. బీసీ 600 సంవత్సర కాలం నాటి రాజవంశాల చరిత్ర, రాజ్య వంశాల స్థాపన ఘట్టాలను కళ్ళకుకట్టేలా ప్రదర్శించారు. పల్లవ, శాతవాహన, మౌర్య, వర్ధన, పులకేసి, గుప్త వంటి రాజవంశాల ఘనతను ప్రదర్శించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్లోబల్ మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ డా. కెఎస్ రత్నాకర్, పాఠశాల డైరెక్టర్‌లు ఉష తన్నేరు, విశ్వనాథ్ శివ స్వామి, హెచ్‌ఎం శైలజా రెడ్డి పాల్గొన్నారు.



అంబేడ్కర్ భవనానికి శంకుస్థాపన

కుత్బుల్లాపూర్: పేద ప్రజల జీవితాల్లో తెలంగాణ ప్రభుత్వం వెలుగులు నింపుతోందని ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. సూరారం డివిజన్ న్యూ శివాలయనగర్‌లో రూ.10 లక్షలతో నిర్మిస్తున్న రమాబాయి అంబేడ్కర్ భవన నిర్మాణ పనులకు ఎమ్మెల్యే వివేకానంద్, కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణలు శంకుస్థాపన చేశారు. ఎమ్మార్వో భూపాల్ తదితరులు ఉన్నారు.











కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు





2014 నుండి 2017 వరకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో
1897.76 కోట్ల నిధులతో అభివృద్ధి పనులు చేపట్టారు.










నూతన ఒరవడితో సంక్షేమ అభివృద్ధి ఫథకాలను అందిస్తూ నూతన సంవత్సరంలో అడుగిడుతున్న సందర్భంగా
కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు
- కె.పి.వివేకానంద్ గౌడ్, ఎమ్మెల్యే, కుత్బుల్లాపూర్

చేపట్టిన ముఖ్యమైన అభివృద్ధి పనులు :

- జిహెచ్‌యంసి పరిధి 8 డివిజన్లలో రోడ్లు, భూగర్భ డ్రైనేజీలు, బోర్‌వెల్స్ పైప్‌లైన్లు, నాలాలు, వాటర్ ట్యాంకులు కమ్యూనిటీ హాల్స్ నిర్మాణం మొ॥ పనులు 194.58 కోట్లతో చేపట్టారు.
- మిషన్ కాకతీయ ద్వారా 7 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టారు.
- ఎలక్ట్రికల్ డిపార్ట్‌మెంట్‌కు సంబంధించి నియోజకవర్గంలో 76 కోట్లతో నాలుగు సబ్‌స్టేషన్లు, ట్రాన్స్‌ఫార్మర్స్, 50 కెయంయస్ ఎలక్ట్రికల్ లైన్లు వేయడం చేపట్టారు.
- హెచ్‌యం డబ్ల్యూస్ & యస్‌బి ద్వారా నియోజకవర్గంలోని ప్రాంతాలలో త్రాగునీరు అందించుటకు 20 కోట్ల రూపాయలతో పనులు చేపట్టారు.
- మండల పరిధిలో వివిధ రకాల అభివృద్ధి పనులు 5 కోట్లతో చేపట్టారు.
- మిషన్ భగరీథ ద్వారా జిహెచ్‌యంసి పరిధిలో 6రిజర్వాయర్లు నిర్మించడానికి 220 కోట్లతో పనులు చేపట్టారు.
- మిషన్ భగరీథ ద్వారా గ్రామ పరిధిలో త్రాగునీరు అందించుటకు 20 వాటర్ ట్యాంక్‌లు ఏర్పాటు చేయుటకు 90 కోట్లతో పనులు చేపట్టారు.
- సిడిపి & యస్‌జిఎఫ్ ఎమ్మెల్యే నిధుల ద్వారా 5 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగింది.
- జిల్లా పరిషత్ ఫండ్స్ 17 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులను చేపట్టడం జరిగింది.

సంక్షేమ పథకాల ద్వారా అందించిన నిధులు

- ఏడు రకాలయిన ఫింఛన్ పథకాల కొరకు 73 కోట్ల రూపాయలు కేటాయింపు
- బతుకమ్మ, రంజాన్, బక్రీద్, క్రిస్మస్ బోనాల పండుగల సందర్భంగా 4.3 కోట్ల రూపాయలు బహుమతులు అందజేయడం జరిగింది.
- ఆపద్బాంధు పథకం ద్వారా 7 లక్షల రూపాయలు అందించడం జరిగింది.
- సిఎం రిలీఫ్ ఫండ్ ద్వారా 7.13 కోట్ల రూపాయలు పంపిణీ చేయడం జరిగింది.
- కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాల ద్వారా 4 కోట్ల 50 లక్షల రూపాయలు అందించడం జరిగింది.

మొత్తం 67 కోట్ల 93 లక్షల రూపాయలతో వివిధ పథకాల ద్వారా లబ్దిదారులకు అందించడం జరిగింది.

జరుగుతున్న అభివృద్ధి పనులకు కేటాయించిన నిధులు :

- డబుల్ బెడ్ రూం ఇళ్ళ నిర్మాణానికి 11 ఎకరాలలో నిర్మాణం జరుగుతున్న వాటి కోసం 1172 కోట్లు మంజూరు అయినవి. 13565 ఇళ్ళనిర్మాణం కోసం ప్రతిపాదించడం జరిగింది.
- మిషన్ భగీరథ వాటర్ సప్లయ్ కొరకు 11,000 లక్షల రూపాయలు
- మిషన్ కాకతీయ 3 ఫేజ్ 366.96 లక్షల రూపాయాలు
- గండిమైసమ్మలో జ్యోతిరావు పూలే స్టేడియం కొరకు 130 లక్షల రూపాయలు
- కొంపల్లి నేషనల్ హైవే కొరకు 2140 లక్షల రూపాయలు కేటాయింపు.

2017 నుండి 2019 సంవత్సరం వరకు చేయబోవు అభివృద్ధి పనులకు 588 కోట్లతో ప్రణాళిక సిద్ధం.

- 8 డివిజన్లకు 20 కోట్లు, మిషన్‌కాకతీయ పనులు మండలంలోకి 5 కోట్లు, ఎలక్ట్రికల్ అభివృద్ధి పనులకు 30 కోట్లు, త్రాగునీటి కొరకు 20 కోట్లు, గ్రామ అభివృద్ధికి 5 కోట్లు, పాక్స్‌సాగర్ టూరిస్టు స్పాట్ చేయుటకు 2 కోట్లు, ప్రభుత్వ ఆసుపత్రులకు 1 కోటి, ఫంక్షన్ల హాల్స్ నిర్మాణం కొరకు 4 కోట్లు కెమికల్ నాలా నిర్మాణం కొరకు 14 కోట్లు, రోడ్లు, డివైడర్లు 10 కోట్లు, విద్యాసంస్థలకు 5 కోట్లు, జగద్గిరిగుట్ట బస్‌స్టేషన్ నిర్మాణానికి 5 కోట్లు, క్రీడా మైదానం నిర్మాణానికి 10 కోట్లు, నిజాంపేట్‌లో వరదకాలువ నిర్మాణానికి 5 కోట్లు, కొంపల్లి హైవే నిర్మాణానికి 25 కోట్లు పనుల నిధుల కొరకు ప్రణాళికలు రచించడం జరిగింది. మొత్తం అంచనా 588 కోట్లు.

★ గత కొన్ని దశాబ్దాలుగా మంచినీటి ఎద్దడితో బాధపడుతున్న నిజాంపేట గ్రామ ప్రజలతో పాటు నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు త్రాగునీటి సౌకర్యం అందించడం జరుగుతుంది.

★ హరిత హారం కార్యక్రమం ద్వారా సుమారుగా 60 వేల మొక్కలు నాటించడం జరిగింది. 4 లక్షల మొక్కలు నాటించడానికి ప్రణాళికలు సిద్ధం చేయడం జరిగింది.

★ క్వెస్ట్ స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా సొంత వ్యయంతో స్కూల్ బెంచ్‌లు, స్కాలర్‌షిప్‌లు, పదవతరగతి పిల్లలకు స్పెషల్ క్లాసెస్‌తో పాటు అల్పాహారం, విద్యార్థులకు నోట్ బుక్స్ అందించడం జరిగింది. మసీదులు, షాదిఖానాలు, ఆలయాలు, చర్చిలు, కాలేజీలు, స్కూల్స్, వివాహాలకు, మెడికల్ ట్రీట్‌మెంట్లు మొదలగు సేవా కార్యక్రమాలు చేయడం జరుగుతుంది.



నియోజకవర్గ అభివృద్ధికి సహాయసహకారాలు అందిస్తున్న ప్రజాప్రతినిధులకు, అధికారులు ప్రజలకు నా ధన్యవాదాలు.

కె.పి.వివేకానంద్ గౌడ్,B.E
కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే

ప్రజాసంక్షేమ ప్రభుత్వం - ఈ తెలంగాణ ప్రభుత్వం










వాతావరణం

రానున్న 24 గంటల్లో ఢిల్లీ, వాయవ్య భారతదేశం, ఉత్తరప్రదేశ్, బిహార్, ఉత్తర మధ్యప్రదేశ్, ఉత్తర జార్ఖండ్, అస్సాంలలో దట్టమైన పొగమంచు ఆవరించి ఉంటుంది. అండమాన్, నికోబార్ దీవుల్లో మోస్తరు వర్షాలు, ఆంధ్రప్రదేశ్, ఒడిశా తీరప్రాంతాల్లో తేలికపాటి వర్షం కురిసే అవకాశం ఉంది. పశ్చిమ హరియాణా, ఉత్తర రాజస్తాన్‌లో చలిగాలులు వీచే అవకాశం ఉంది.

హైదరాబాద్ వాతావరణం

గరిష్టం కనిష్టం
30.8°/12.0°

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	23.9	06.4
కోల్‌కతా	27.2	15.3
బెంగళూరు	26.8	16.1
ముంబై	31.7	16.3
చెన్నై	30.5	22.4

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట
ఒంగోలు	33.7/20.9	తాడేపల్లిగూడెం	30.8/19.7
గుంటూరు	32.2/14.2	కర్నూలు	30.8/16.8
ఖమ్మం	31.8/11.0	హైదరాబాద్	30.8/12.0
చిత్తూరు	31.5/18.5	రంగారెడ్డి	30.8/12.0
తిరుపతి	31.5/18.5	కడప	30.7/17.5
విజయవాడ	31.5/18.5	విశాఖపట్నం	30.6/21.8
నెల్లూరు	31.4/22.0	నిజామాబాద్	30.5/13.9
మెదక్	31.2/09.7	ఆదిలాబాద్	30.4/05.7
అనంతపురం	31.1/16.2	కాకినాడ	30.0/19.4
మహబూబ్‌నగర్	31.1/15.0	వరంగల్	29.7/13.5
కరీంనగర్	31.0/12.0	నల్లగొండ	29.1/13.6
ఏలూరు	30.8/19.7	శ్రీకాకుళం	27.9/15.5
రాజమండ్రి	30.8/19.7	విజయనగరం	27.9/15.5

భవిష్యం

మేషం: ఉత్సాహం, పట్టుదలతో ముందుకు సాగుతారు. ఆర్థిక విషయాలు సంతృప్తినిస్తాయి. పనులు విజయవంతంగా పూర్తి. వ్యాపారవృద్ధి. ఉద్యోగులకు అనుకూలం.

వృషభం: సన్నిహితులతో ముఖ్య విషయాలు చర్చిస్తారు. ఆలయాలు సందర్శిస్తారు. పనుల్లో స్వల్ప ఆటంకాలు. వ్యాపారాలు కొద్దిపాటి లాభాలు. ఉద్యోగులకు మార్పులు ఉండవచ్చు.



మిథునం: బంధువుల కలయిక. విందువినోదాలు. పనుల్లో పురోగతి. ఆధ్యాత్మిక చింతన. వాహనయోగం. వ్యాపారాలు లాభసాటిగా ఉంటాయి. ఉద్యోగులకు ప్రోత్సాహం.

కర్కాటకం: శ్రమకు ఫలితం కాస్త కనిపిస్తుంది. పనుల్లో జాప్యం. ఆర్థిక పరిస్థితి మందగిస్తుంది. పుణ్యక్షేత్రాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలు నత్తనడకన సాగుతాయి.

సింహం: దూరపు బంధువుల కలయిక. విందు వినోదాలు. యత్నకార్యసిద్ధి. మీ అంచనాలు నిజమవుతాయి. వ్యవహారాలలో విజయం. వ్యాపార, ఉద్యోగాలలో ముందడుగు వేస్తారు.

కన్య: అనుకున్న పనుల్లో విజయం. ఆప్తుల నుంచి ఆహ్వానాలు అందుతాయి. ఒక సమాచారం ఊరటనిస్తుంది. ఆలయ దర్శనాలు. వృత్తి, వ్యాపారాలు ఉత్సాహవంతంగా ఉంటుంది.

తుల: రుణాలు చేస్తారు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. బంధువులతో తగాదాలు. పనులు నెమ్మదిగా సాగుతాయి. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఒత్తిడులు.

వృశ్చికం: కుటుంబసమస్యలు. ఆర్థిక ఇబ్బందులు. పనులు నిదానంగా సాగుతాయి. ఆలయాలు సందర్శిస్తారు. వ్యాపారాలు స్వల్పంగా లాభిస్తాయి. ఉద్యోగులకు బాధ్యతలు పెరుగుతాయి.

ధనుస్సు: కొత్త కార్యక్రమాలు చేపడతారు. ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి. పలుకుబడి పెరుగుతుంది. బంధువులతో సఖ్యత. వృత్తి, వ్యాపారాలు ఉత్సాహవంతంగా ఉంటాయి.

మకరం: శుభకార్యాలకు హాజరవుతారు. ఆర్థికాభివృద్ధి. కీలక నిర్ణయాలు. వ్యవహారాలలో విజయం. ఆప్తుల నుంచి ఆహ్వానాలు. వృత్తి, వ్యాపారాలు అనుకూలిస్తాయి.

కుంభం: రాబడి కన్నా ఖర్చులు అధికం. పనులు నిదానంగా సాగుతాయి. పుణ్యక్షేత్రాలు సందర్శిస్తారు. బంధువులతో వివాదాలు. వృత్తి, వ్యాపారాలు సాదాసీదాగా ఉంటాయి.

మీనం: మిత్రులతో మాటపట్టింపులు. ధన వ్యయం. ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు. చేపట్టిన పనులు నిదానంగా సాగుతాయి. వృత్తి, వ్యాపారాలలో స్వల్ప మార్పులు.

– సింహంభట్ల సుబ్బారావు

ముగిసిన క్రాఫ్ట్‌మేళా





మాదాపూర్: మాదాపూర్‌లోని శిల్పారామంలో 17 రోజుల పాటు కొనసాగిన ఆలిండియా క్రాఫ్ట్ మేళా ఉత్సవాలు ఆదివారం ముగిశాయి. ఉత్సవాలకు చీఫ్ సెక్రెటరీ ఎస్పీ సింగ్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. వారాంతపు సెలవులు, పండుగ రోజుల్లో ఉత్పత్తులు విరివిగా అమ్ముడుపోవడం పట్ల స్టాళ్ల ఓనర్స్ సంతోషం వ్యక్తం చేశారు.

అఖిల భారత గౌడ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



శ్రీనగర్‌కాలనీ: అఖిల భారత గౌడ సంఘం– 2018 క్యాలెండర్‌ను ఏపీ డిప్యూటీ సీఎం, రెవెన్యూ శాఖ మంత్రి కేఈ కృష్ణమూర్తి ఆవిష్కరించారు. ఆదివారం బంజారాహిల్స్‌లోని ఆయన నివాసంలో అఖిలభారత గౌడ సంఘం చైర్మన్ పేరం శివనాగేశ్వరరావుగౌడ్, సంఘం ప్రతినిధులతో కలిసి నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు వీరంకి శ్రీనివాస్, రంగారావు, పేరం ఉదయ్‌భాస్కర్, శ్రీనివాసరావు, చింతపాడు ఉపేందర్‌గౌడ్, వై గోపీ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల ఆకాంక్షలు తీర్చే వేదిక టీ మాస్



సమావేశంలో మాట్లాడుతున్న విశ్వేశ్వర్‌రావు

చిక్కడపల్లి: తెలంగాణ ప్రజల ఆకాంక్షలను తీర్చేవేదికగా తెలంగాణ సామాజిక, ప్రజా సంఘాల ఐక్య వేదిక (టీ మాస్ ఫోరం) ఏర్పడిందని ప్రొఫెసర్ పి.ఎల్. విశ్వేశ్వర్‌రావు అన్నారు. అరుంధతినగర్‌లో టీ మాస్ ఫోరం ఆధ్వర్యంలో గాంధీనగర్ డివిజన్ నూతన కమిటీ సభలో ఆయన ముఖ్య అతిథిగా మాట్లాడారు. డివిజన్ పరిధిలోని అన్ని సంఘాలను కలుపుకొని సమస్యల పరిష్కారానికి ఐక్యం కావాలని పిలుపునిచ్చారు. గాంధీనగర్‌లో సమగ్రంగా అభివృద్ధి సాధించడానికి టీ మాస్ ఫోరం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో గాంధీనగర్ డివిజన్ టీ మాస్ ఫోరం కన్వీనర్‌గా జి.నరేష్, అధ్యక్షుడిగా మెరుగు శ్రీనివాస్ యాదవ్, కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు.



మీ ప్రాంత సమస్యలపై సమాచారమివ్వండి..

ఉప్పల్:	97053 48172	నాచారం:	97054 44097
ఏఎస్‌రావునగర్:	99511 36595	కుషాయిగూడ:	98482 67088
కాప్రా:	99487 88266	మల్లాపూర్:	90100 15503
బోడుప్పల్:	97053 47203	హబ్సిగూడ:	9849460939
రామంతాపూర్:	90102 00203	మేడిపల్లి:	90100 15963

క్రీడలతో మానసిక ఉల్లాసం

బోడుప్పల్: క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందని ద్రోణాచార్య అవార్డు గ్రహీత నాగపురి రమేష్ అన్నారు. బోడుప్పల్ బచ్‌పన్ అకడమిక్ హైట్స్ పబ్లిక్ స్కూల్‌లో జరిగిన స్పోర్ట్స్ ఫెస్ట్ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..చదువులు మానసిక వికాసాన్ని కలిగిస్తే క్రీడలు శారీరక దృఢత్వాన్ని కలిగిస్తాయన్నారు. నర్సరీ నుంచి 9వ తరగతి విద్యార్థులు సన్ ఫ్లవర్ డిల్, రంగీలా డ్రిల్, హూప్స్ డ్రిల్, ఎరోబిక్స్, పిరమిడ్స్ వంటి విన్యాసాలు చేయగా అవి ఆహూతులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు శ్రీకాంత్‌రెడ్డి, రూపారెడ్డి, ప్రిన్సిపాల్ సునీత, ఫిజికల్ డైరెక్టర్ రవిశంకర్, మంజుల, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న నాగపురి రమేష్

నూతన సంవత్సరంలో రాష్ట్రానికి అన్ని శుభాలే జరగాలి

ఎమ్మెల్యే ప్రభాకర్

రామంతాపూర్: రామంతాపూర్ వెంకట్‌రెడ్డినగర్‌లో శ్రీవిరాట్ విశ్వకర్మ సంఘం రూపొందించిన 2018 క్యాలెండర్‌ను ఆదివారం ఉప్పల్ ఎమ్మెల్యే ప్రభాకర్, రాష్ట్ర తెలుగు యువత అధ్యక్షుడు తూళ్ల వీరేందర్‌గౌడ్‌లు కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రభాకర్ మాట్లాడుతూ..2018 సంవత్సరంలో రాష్ట్ర ప్రజలు సుఖ శాంతులతో అభివృద్ధి పథంలో నడవాలని, రాష్ట్రానికి అన్ని శుభాలే జరగాలని భగవంతుడిని కోరుతున్నారన్నారు. కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర నాయకులు లాలు కోట వెంకటచారి, రాజేశం, మదన్‌మోహన్‌చారి, భాస్కరచారి, రామంతాపూర్ విశ్వకర్మ సంఘం అధ్యక్షుడు చెల్లోజు ఎల్లాచారి, కార్యదర్శి సమ్మయ్యచారి, రాజు చారి, శ్రీరాములు, శేఖర్‌చారి, టీడీపీ నేత బొబ్బాల రమణారెడ్డి పాల్గొన్నారు.

మేరు కుల సంక్షేమానికి కృషి




క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే ప్రభాకర్

హబ్సిగూడ: ఉప్పల్ నియోజకవర్గంలోని మేరు కుల సంక్షేమ సంఘం అభివృద్ధి కి కృషి చేస్తానని ఎమ్మెల్యే ప్రభాకర్ అన్నారు. ఆదివారం ఆయన మేరు కుల సంక్షేమ సంఘం 2018 క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఉప్పల్ నియోజకవర్గంలోని మేరు కుల సంక్షేమ భవన నిర్మాణానికి నిధులు కేటాయిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గం మేరు కుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు సింగ్ విష్ణు, సలహాదారు సతీష్, యూత్ అధ్యక్షుడు నర్సింహ, శ్రీనివాస్, కరుణాకర్, రమేష్, మల్లేష్, హన్మంతు పాల్గొన్నారు.

న్యూస్ బాక్స్

పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

కాప్రా: డివిజన్ పరిధిలోని హరిత ఎన్‌క్లేవ్‌లో ఆదివారం హరిత హారం, స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు పలు సమస్యలను కార్పొరేటర్ దృష్టికి తెచ్చారు. కార్యక్రమంలో ఎంకె. బద్రోద్దీన్, పులిచరాలు, పాండుగౌడ్, గౌస్, పవన్, కొండల్‌గౌడ పాల్గొన్నారు.

మున్నూరు కాపు సంక్షేమాభివృద్ధికి కృషి చేస్తా


ఎమ్మెల్యేను కలిసిన మున్నూరు కాపు సంఘం సభ్యులు

మల్లాపూర్: మల్లాపూర్ మున్నూరు కాపు సంఘం సంక్షేమాభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే ప్రభాకర్ అన్నారు. ఆదివారం మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను కలిసి మున్నూరు కాపు సంఘానికి స్థలాన్ని కేటాయించాలని కోరారు. కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు కటార్ల దామోదర్, ఉపాధ్యక్షులు తోట లక్ష్మీనారాయణ, రేగుళ్ల అంజయ్య, ప్రధాన కార్యదర్శి కటార్ల శేఖర్‌బాబు, సంయుక్త కార్యదర్శి రవిమోహన్, నిర్మల, లక్ష్మణ్, దామోదర్, రాంప్రసాద్ పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

బోడుప్పల్: బోడుప్పల్ భవన నిర్మాణ కార్మిక సంక్షేమ సంఘం నూతన కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. చైర్మన్‌గా నత్తి మైసయ్య, గౌరవ అధ్యక్షుడిగా పైళ్ల నర్సింహారెడ్డి, అధ్యక్షుడిగా ఎంక్కిరాల లక్ష్మినర్సయ్య, ప్రధాన కార్యదర్శిగా హుస్సేన్, ఉపాధ్యక్షులుగా బ్రహ్మయ్య, శ్రీనివాసు, కోశాధికారిగా శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీలుగా వేణుగోపాల్, రాము, చిట్టిబాబు ఎన్నికయ్యారు.

శ్రీ చైతన్య ఐ టెక్నో స్కూల్లో ఫుడ్ ఫెస్ట్


స్టాల్స్‌ను పరిశీలిస్తున్న ఉప్పల్ మండల విద్యాధికారి మధనచారి

మల్లాపూర్: గోకుల్‌నగర్‌లోని శ్రీ చైతన్య ఐ టెక్నో స్కూల్‌లో శనివారం రాత్రి ఫుడ్ ఫెస్ట్ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ ఫెస్ట్‌లో విద్యార్థులు తెలంగాణ, ఆంధ్రా, పంజాబీ, చైనీస్ వంటకాలను, ఉత్తరాది, దక్షిణాది వంటకాలను విద్యార్థులే స్వయంగా తయారు చేసి దాదాపు 45 స్టాల్స్‌ను ప్రదర్శించారు. ఈ ఫెస్ట్ వేడుకలకు ఉప్పల్ మండల విద్యాధికారి మధనచారి హాజరై ఫెస్ట్ స్టాలను పరిశీలించి, రుచులను ఆస్వాదించాడు. అనంతరం పాఠశాల నూతన సంవత్సరం 2018 క్యాలెండర్‌ను కార్పొరేటర్ దేవేందర్‌రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. కార్యక్రమంలో శ్రీ చైతన్య ఐ టెక్నో స్కూల్ డైరెక్టర్ అజిత్‌రెడ్డి, కరస్పాడెంట్ అనీషారెడ్డి, ప్రిన్సిపల్ తులసీ, పాఠశాల అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

రెడ్డి యువజన సంఘం అధ్యక్షుడిగా సంతోష్‌రెడ్డి

ఉప్పల్: తెలంగాణ రాష్ట్ర రెడ్డి యువజన సంఘం అధ్యక్షుడిగా ఉప్పల్‌కు చెందిన వేముల సంతోష్‌రెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు హబ్సిగూడలోని వీధి నంబర్ 8లోని కార్యాలయంలో ఏకగ్రీవంగా సంతోష్‌రెడ్డిని ఎన్నుకున్నారు. ఎన్నికైన సందర్భంగా సంతోష్‌రెడ్డి మాట్లాడుతూ..రెడ్డి సంఘం అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని ఆయన అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు కంసాని సత్తిరెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు సత్యపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

పోషక విలువలున్న ఆహారంతోనే ఆరోగ్యం

రామంతాపూర్: ప్రతి ఒక్కరూ పోషక విలువలున్న ఆహారం తీసుకోవాలని రామంతాపూర్ కార్పొరేటర్ జ్యోత్స్న, అసిస్టెంట్ పోలీస్ కమిషనర్ అశోకచక్రవర్తి అన్నారు. ఆదివారం రామంతాపూర్ అరవింద్‌నగర్‌లోని విశ్వశాంతి హైస్కూల్‌లో నిర్వహించిన ఫుడ్ ఫెస్టివల్‌ను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..పోషక విలువలున్న ఆహారం పిల్లలకు అందిస్తే వారి ఎదుగుదల బాగుంటుందన్నారు. కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యులు డాక్టర్ బీవీ చారి, తెలంగాణ రాష్ట్ర గంగపుత్ర సంఘం అధ్యక్షుడు దీటి మల్లయ్య, టీఆర్‌ఎస్ నేత నాగేశ్వరరావు, ప్రిన్సిపాల్ రూపారాణి, వెంకటేశ్, అధ్యాపకులు సుధాకర్, ధనలక్ష్మి, కరుణాకర్, రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు.




ఫుడ్ ఫెస్టివల్‌ను ప్రారంభిస్తున్న దృశ్యం

17 దొంగతనాల కేసులో పట్టుబడిన పాత నేరస్తులు

రూ.11 లక్షల విలువ గల సొత్తు స్వాధీనం

ఉప్పల్: ఇంటి తాళాలు పగులగొట్టి చోరీ చేసే ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించిన సంఘటన మేడిపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఈ సంఘటనకు సంబంధించిన వివరాలను ఉప్పల్ పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో డీసీపీ ఉమామహేశ్వరశర్మ, ఏసీపీ సందీప్‌రావుతో కలిసి వెల్లడించారు. పర్వతాపురానికి చెందిన బొంతు శేఖర్ (22) కూలీ. ఉప్పల్ బీరప్పగడ్డకు చెందిన సిరిగిరి కవిత (29). ఇద్దరు అక్కాతమ్ముడు ముఠాగా ఏర్పడి తాళం వేసిన ఇళ్లను టార్గెట్ చేస్తూ దొంగతనాలకు పాల్పడుతున్నారు. ఇప్పటివరకు ఘట్‌కేసర్, మేడిపల్లి పోలీస్‌స్టేషన్ల పరిధిలో ఆరు నెలల వ్యవధిలో 17 ఇళ్లను దోచేశారు. 2016లో జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో 10 ఇళ్లను దోచి జైలుకు వెళ్లి వచ్చి మళ్లీ అదే పని ప్రారంభించారు. ఆదివారం ఉదయం మేడిపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో పోలీసులు పెట్రోలింగ్ చేస్తుండగా పీర్జాదిగూడ బాలాజీ ఎన్‌క్లేవ్ వద్ద అనుమానాస్పదంగా తిరుగుతుంటే అదుపులోకి తీసుకున్న పోలీసులు విచారించగా అసలు విషయం బయటపడింది. వీరి వద్ద నుంచి రూ.11 లక్షల విలువ గల నగదు, నగలు, ఇతర వస్తువులను పోలీసులు రికవరీ చేశారు. 32.1 తులాల బంగారం, 86.8 తులాల వెండి, రూ.10 వేల నగదు, నాలుగు పట్టు చీరలు, సెల్‌ఫోన్, కెమెరా, రెండు టీవీలు, సీడీ ప్లేయర్, రైస్ కుక్కర్, సెట్‌టా ప్ బాక్స్, సీలింగ్ ఫ్యాన్, మూడు గ్యాస్ సిలిండర్లు, ఒక్క స్థ లాన్ని రికవరీ చేసి వారిని రిమాండ్‌కు తరలించా రు. చాకచక్యంగా వ్యవహరించి నిందితులను అదుపులోకి తీసుకు న్న డీఐ మున్నీ, మేడిపల్లి క్రై పోలీసులను డీసీపీ అభినందించారు.


రికవరీ చేసిన సొత్తు


నిందితులను చూపిస్తున్న డీసీపీ ఉమామహేశ్వరశర్మ, ఏసీపీ సందీప్‌రావు

'కల్లు గీత పారిశ్రామిక సహకారం సంఘంలో అవకతవకలు లేవు'

ఉప్పల్: కల్లు గీత పారిశ్రామిక సహకారం సంఘంలో ఎలాంటి అవకతవకలు జరగడం లేదని కొందరు కావాలని అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారని సంఘం అధ్యక్షుడు బింగి భిక్షపతిగౌడ్ పేర్కొన్నారు. ఆదివారం ఉప్పల్‌లో ఏర్పాటుచేసిన సమావేశంలో శనివారం కౌండిన్య గౌడ సంఘం అధ్యక్షుడు బజారు రామరాజుగౌడ్‌తో పాటు కొందరు సహకార సంఘంపై చేసిన ఆరోపణలను ఆయన ఖండించారు. సంఘ సభ్యుల ఆమోదం మేరకే వ్యాపారం నిర్వహించడం జరుగుతుందని ఇందులో ఎలాంటి అవకతవకలు లేవన్నారు. ఆరోపించిన వారు గతంలో చేసిన వ్యవహారాలను గుర్తుకు తెచ్చుకోవాలని హితవు పలికారు. ఈ సమావేశంలో కృష్ణగౌడ్, జగదీష్‌గౌడ్, పద్మారావుగౌడ్, శివరాజుగౌడ్, ఈశ్వర్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

అభివృద్ధి పనులకు సహకరిస్తా



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే ప్రభాకర్

మల్లాపూర్: సూర్యనగర్ కాలనీ అభివృద్ధికి సహకరిస్తానని ఎమ్మెల్యే ప్రభాకర్ అన్నారు. ఆదివారం సూర్యనగర్ కాలనీ అధ్యక్షుడు కోతి యాదగిరిగౌడ్ ఆధ్వర్యంలో కమ్యూనిటీహాల్‌లో నూతన సంవత్సరం 2018 క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రభాకర్, కార్పొరేటర్ దేవేందర్‌రెడ్డిలు హాజరై ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ..కాలనీలో కల్యాణ మండపంతో పాటు, ఇతర అనేక అభివృద్ధి కార్యక్రమాలకు సహకరిస్తాన్నారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి పద్మారెడ్డి, కోశాధికారి నర్సింగ్‌రావు, నేతలు కటార్ల భాస్కర్, సాయిలు, భాస్కర్, సంజీవరెడ్డి, రాపోలు సతీష్, నాగరాజు, శ్రీకాంత్‌రెడ్డి, శైలేష్‌రెడ్డి, శశికళ పాల్గొన్నారు.

పద్మశాలి కులస్తులు జాతి అభ్యున్నతికి కృషి చేయాలి



బోడుప్పల్: పద్మశాలి కులస్తులు ఐక్యంగా ఉండి జాతి అభ్యున్నతికి కృషి చేయాలని మాజీ సంచాలకులు మసన చెన్నప్ప అన్నారు. బోడుప్పల్‌లో ఆదివారం పద్మశాలి సంఘం క్యాలెండర్ ఆవిష్కరణకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..గత పుష్కర కాలంగా బోడుప్పల్‌లో పద్మశాలి కులస్తులు ఎంతగానో ఎదిగారన్నారు. కార్యక్రమంలో బోడుప్పల్ అధ్యక్షుడు డోర్నాల విజయకుమార్, ప్రధాన కార్యదర్శి నూగూరి రాంచందర్, జిల్లా అధ్యక్షుడు సాయిని అమృతం, ప్రతినిధులు వెంకటేశం, వడ్డేపల్లి నర్సింగ్‌రావు, గంజి శ్రీనివాస్ పాల్గొన్నారు.

'తిరగబడ్డ జమ్మిగడ్డ'

- స్తంభించిన రాకపోకలు
- రోడ్డుపై బైఠాయించిన ఆందోళనకారులు
- నిందితులను అరెస్టు చేయాలని డిమాండ్

ఏఎస్‌రావునగర్: జమ్మిగడ్డ బీజేఆర్ కాలనీకి చెందిన దళిత యువకుడిపై దాడి చేసి చితకబాదిన జీఆర్‌రెడ్డి నగర్‌లోని బద్రిబార్‌ను ఎత్తి వేయాలని, దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని కోరుతూ ఆదివారం జమ్మిగడ్డ వాసులు పెద్దయెత్తున ఆందోళన నిర్వహించారు. కాలనీ నుంచి బార్ వరకు ర్యాలీ నిర్వహించారు. బార్ ఎదుట రోడ్డుపై బైఠాయించి రాస్తా రోకో, ధర్నా నిర్వహించారు. జవహర్‌నగర్ పోలీసులు బాధితునికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వటంతో ఆందోళనను విరమించారు. బీజేఆర్ కాలనీకి చెందిన చిన్నారావు అనే వ్యక్తి ఈ నెల 27 క్రితం రాత్రి వేళ మద్యం సేవించేందుకు కాలనీ పక్కనే ఉన్న జీఆర్‌రెడ్డి నగర్ కాలనీలోని బద్రిబార్‌కు వెళ్లాడు. అప్పటికే సమయం మించి పోవటంతో ఇప్పుడు మద్యం సరఫరా చేయలేమని బార్ యాజమాన్యం తెల్చి చెప్పింది. ఆ సమయంలో అక్కడ మద్యం తాగుతున్న వారు ఉన్నప్పటికీ తనకు ఎందుకు మద్యం ఇవ్వరని అడగటంతో మాటా మాట పెరిగి ఘర్షణకు దారి తీసింది. దీంతో కొందరు యువకులు చిన్నారావుపై దాడి విచాక్షణ రహితంగా గాయపర్చారు. ఈ మేరకు చిన్నారావు 28న జవహర్‌నగర్‌లో పోలీస్ స్టేషన్ ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేశారు. తానను దళితుడని దూషిస్తూ చితక బాధారని, దాడి చేసిన వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ కింద కేసు నమోదు చేయాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. నిందుతులపై కేసు నమోదు చేసినప్పటికీ అరెస్టు చేయకపోవటం విచారకరమన్నారు. ఈ ఆందోళన కార్యక్రమంలో నాయకులు తాడూరి గగన్‌కుమార్, ఎస్ఏ. రహీమ్, చిత్తారి ముదిరాజ్, పత్తికుమార్, రాజు, గౌలి శ్రీనివాస్, శ్రీహరి నాయుడు, రవి నాయక్, లక్ష్మినారాయణ తదితరులు పాల్గొన్నారు.



బద్రిబార్ ఎదుట ధర్నా చేస్తున్న దృశ్యం



ఆందోళన కారులకు నచ్చ చెబుతున్న సబ్ ఇన్‌స్పెక్టర్

• ముగ్గుల పోటీలు



బోడుప్పల్: బీజేపీ మహిళా మోర్చ ఆధ్వర్యంలో ఆదివారం బోడుప్పల్ వెస్ట్ బాలాజీ హిల్స్ కాలనీలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథులు రాష్ట్ర బీజేపీ ఉపాధ్యక్షుడు కొంపల్లి మోహన్‌రెడ్డి, ఘట్‌కేసర్ మండల అధ్యక్షుడు కంభం లక్ష్మారెడ్డి హాజరై పోటీల్లో గెలుపొందిన మహిళలకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో బోడుప్పల్ బీజేపీ అధ్యక్షుడు గోనె శ్రీనివాస్, మహిళ ప్రధాన కార్యదర్శులు విజయలక్ష్మి, రాధికారెడ్డి, ఉపాధ్యక్షురాలు హరిత, మహాలక్ష్మి, కాలనీ మహిళలు పాల్గొన్నారు.

దేశ ప్రగతిలో భాగస్వాములు కావాలి



వేడుకలలో జబర్దస్త్ టీం



విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న ఎమ్మెల్యే కనకారెడ్డి, చుక్క రామయ్యలు

అల్వాల్: క్రమశిక్షణతో విద్యను అభ్యసించి దేశ ప్రగతిలో విద్యార్థులు భాగస్వామలు కావాలని ఎమ్మెల్యే కనకారెడ్డి, ప్రముఖ విద్యావేత్త చుక్క రామయ్యలు అన్నారు. అల్వాల్‌లోని పల్లవి ప్రోగ్రేసివ్ పాఠశాల వార్షికోత్సవ వేడుకలు శనివారం రాత్రి ఓల్డ్ అల్వాల్‌లో జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన కనకారెడ్డి, చుక్క రామయ్యలు మాట్లాడుతూ అభ్యసించిన విద్య సమాజ పురోగతికి తోడ్పడాలన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. టీవి నటులు, జబర్దస్త్ టీం ప్రదర్శించిన సన్నివేశాలు కడుపుబ్బ నవ్వించాయి. పాఠశాల నిర్వాహకులు మాదవరెడ్డి ఉత్తమ విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

పదవీ విరమణ



మల్లాపూర్: తెలంగాణ రాష్ట్ర ఆహార ప్రయోగశాల నాచారం (తెలంగాణ ఫుడ్ ల్యాబరేటరీ)లో చీఫ్ పబ్లిక్ అనలీస్టుగా పని చేస్తూ వజ్రాల కోటిరెడ్డి శనివారం పదవీ విరమణ పొందారు. తన సహోద్యోగులు కోటిరెడ్డిని నాచారంలోని ఫుడ్ ల్యాబోరేటరీలో ఘనంగా సన్మానించారు.

సీఐలకు సన్మానం



మల్కాజిగిరి: మల్కాజిగిరి పోలీస్‌స్టేషన్‌లో పనిచేస్తూ సీఐలుగా పదోన్నతి పొందిన ఎస్ఐలను ఆదివారం వెస్ట్ మల్కాజిగిరి అభివృద్ధి కమిటీ సభ్యులు సన్మానించారు. పీఎస్‌లో పనిచేస్తున్న ఎస్ఐలు శంకరయ్య, జేమ్స్‌బాబు, మురళీమోహన్‌లు ఇటీవల సీఐలుగా పదోన్నతి పొందారు.ఈ సందర్భంగా ఎ.వి.స్వామి, కందస్వామి, జగన్నాథం, శ్రీనివాస్‌లు వారిని సన్మానించారు. కార్యక్రమంలో ఎస్ఐలు సంజీవరెడ్డి, రమేష్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



Complete Community

ఉప్పల్ | హైదరాబాద్ | సోమవారం | జనవరి | 1 | 2018 | 14

క్యాలెండర్ ఆవిష్కరణలు

భవన నిర్మాణ కార్మికుల సంఘం...



తెలంగాణ రాష్ట్ర భవన నిర్మాణ కార్మిక సంఘం రూపొందిం చిన 2018 క్యాలెండర్‌ను ఆ సంఘం సభ్యులు ఆదివారం రామంతాపూర్‌లోని తమ సంఘం కార్యాలయంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం నేతలు జి.రాజు, ఎం.అల్లోజు, బక్కయ్య, వెంకటయ్య, శ్రీను, పరుశురామ్, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

(రామంతాపూర్ వాట్సప్ గ్రూప్)

గంగపుత్ర సంఘం...



బోడుప్పల్ గంగపుత్ర సంఘం క్యాలెండర్‌ను ఆదివారం మేడ్చల్ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డి ఆవిష్కరించారు. ఘట్‌కేసర్ మండల జెడ్పీటీసీ సభ్యుడు మంద సంజీవ్‌రెడ్డి, అధ్యక్షుడు చర్ల ఆంజనేయులు యాదవ్, గంగపుత్ర సంఘం అధ్యక్షుడు రావమల్ల భిక్షపతి, ప్రధాన కార్యదర్శి బంగారి కొమరయ్య, కోశాధికారి కుర బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

(బోడుప్పల్ మున్సిపల్ వాట్సప్ గ్రూప్)

వాచ్‌మెన్ కార్మిక సంఘం...



తెలంగాణ భవన నిర్మాణ, ఇతర నిర్మాణ రంగాల కార్మిక ట్రేడ్ యూనియన్ ఆధ్వర్యంలో వాచ్‌మెన్ కార్మిక సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర చైర్మన్ చిన్నారావు, ప్రధాన కార్యదర్శి సీహెచ్.మల్లేష్ వంశరాజ్, వాచ్‌మెన్ కార్మిక సంఘం అధ్యక్షుడు అరెకంటి కురుమయ్య, నాయకులు వెంకట్రావు, కృష్ణ, మురళి, సోమయ్య, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

– భద్రగామ ఆంజనేయులు, వైర్మన్, జెపిసి, ఉప్పల్

(ఏఎస్‌రావునగర్ వాట్సప్ గ్రూప్)



కాంగ్రెస్ ఉప్పల్ నియోజకవర్గ ఎస్సీ సెల్ చైర్మన్ ఇంద్రయ్య ఆధ్వర్యంలో 2018 క్యాలెండర్‌ను కాంగ్రెస్ ఉప్పల్ నియోజకవర్గ ఇన్‌చార్జి బండారి లక్ష్మారెడ్డి ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు బీప నవీన్‌గౌడ్, బాలయ్య, మురళి, మల్లేష్, జ్యోతి, స్వామి తదితరులు పాల్గొన్నారు.

(కాప్రా వాట్సప్ గ్రూప్)


సీనియర్ సిటిజన్ ఆరోగ్య శిబిరానికి స్పందన



సీనియర్ సిటిజన్ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం బాలభారతి పాఠశాలలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి స్పందన లభించింది. డాక్టర్ జలరోహిణి, డాక్టర్ అవినాష్, నిలోఫర్ ఆస్పత్రి మాజీ సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాస్, సాదూరామ్ కంటి ఆస్పత్రి డాక్టర్లతో పాటు సీనియర్ సిటిజన్ సంఘం నేతలు హన్మంత్‌రెడ్డి, కపిలేశ్వరరావు, మోహన్‌రెడ్డి, రాజేశ్వర్‌రావు, కృష్ణారెడ్డి, కోటేశ్వర్‌రావు, భారతి, సుశీల తదితరులు పాల్గొన్నారు.

(రామంతాపూర్ వాట్సప్ గ్రూప్)

హరిత హారం నమూనా భేష్..



భరత నగర్‌లోని చైతన్య భారతి స్కూల్‌లో వైజ్ఞానిక ప్రదర్శన మూడవ రోజు స్థానికంగా ఉన్న వివిధ పాఠశాలల విద్యార్థులు ఆదివారం సందర్శిం చారు. ప్రదర్శనలో హరితహారం నమూనా అందరినీ ఆకట్టుకుంది.

(రామంతాపూర్ వాట్సప్ గ్రూప్)

సన్మానం



జీహెచ్ఎంసీ ఈస్ట్ జోనల్ కమిషనర్‌గా బీవీ గంగాధర్ రెడ్డి పదవీ విరమణ చేసిన సందర్భంగా ఆదివారం నాచారం కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ ఘనంగా సన్మానించారు. డివిజన్ అభి వృద్ధికి నిధులు మంజూరు చేశారని ఈ సందర్భంగా ఆమె గుర్తు చేశారు.

(మల్లాపూర్ వాట్సప్ గ్రూప్)

అభినందనలు



నాచారం ఎస్ఐగా బాధ్యతలు నిర్వహి స్తున్న సురేందర్‌కు సీఐగా పదోన్నతి లభించడంతో ఆదివారం మల్లా పూర్ బీజేపీ నేత ఎస్వీ కిట్టు ఆధ్వ ర్యంలో ఆయనను ఘనంగా సన్మానించారు.

(మల్లాపూర్ వాట్సప్ గ్రూప్)

వంగేటి సంజీవరెడ్డి జన్మదిన వేడుకలు



మల్లాపూర్ డివిజన్‌కు చెందిన కాంగ్రెస్ సీని యర్ నాయకులు వంగేటి సంజీవరెడ్డి జన్మదిన వేడుకలను మర్రిగూడలో ఘనంగా నిర్వహించారు. ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్ చార్జి బండారి లక్ష్మారెడ్డి, కటార్ల భాస్కర్, ఎం.శ్రీనివాస్‌రెడ్డి, రాఘవేందర్‌రెడ్డి, రాజేష్, శ్రీశైలం, బాలునాయక్, పోగుల శంకర్ తదితరులు పాల్గొన్నారు. – వంగేటి సంజీవరెడ్డి

(మల్లాపూర్ డివిజన్ వాట్సప్ గ్రూప్)

ఆహారోత్సవం



రామంతాపూర్ శ్రీనగర్‌కాలనీలోని ఎస్‌వీ గ్రామర్ స్కూల్‌లో ఆదివారం ఆహారోత్సవాన్ని ఉప్పల్ ఎమ్మెల్యే ఎన్‌వీఎస్ఎస్ ప్రభాకర్ ప్రారంభించారు. పాఠశాల కరెస్పాండెంట్ పర్యాద రాజు, ప్రిన్సిపల్ వసుంధర, దశరథ్‌గౌడ్, రేవు కృష్ణయ్య, సిద్ధప్ప, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

(రామంతాపూర్ వాట్సప్ గ్రూప్)

ఓటరు లిస్టులో పేర్ల తనిఖీ



ఓటర్ లిస్టులో పేర్ల తనిఖీ చేసే నిమిత్తం డివిజన్ పరిధిలో ఇంటింటికీ తిరిగి పరిశీలిస్తున్నాం. భవానీనగర్ కాలనీలో ఇంటింటి సర్వే నిర్వహించాం. లిస్టులో పేర్లు లేని వారిని మళ్లీ దరఖాస్తు చేసుకోవాలి సూచించాం. కాలనీ అధ్యక్షుడు కొత్త అంజిరెడ్డి, ప్ర.దాన కార్యదర్శి వెంకటరాజు పాల్గొన్నారు.

– విజయ్‌కుమార్, ఎంటామాలజీ ఫీల్డ్ అసిస్టెంట్

(ఏఎస్‌రావునగర్ వాట్సప్ గ్రూప్)

జేజీఆర్ హైస్కూల్‌లో జోష్..



బోడుప్పల్ బృందావన్ కాలనీలోని జేజీఆర్ హైస్కూ ల్‌లో ఆదివారం నూతన సంవత్సర వేడుకలను నిర్వ హించారు. విద్యార్థులు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొని పాత సంవత్సరానికి వీడ్కోలు పలికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. పాఠశాల కరస్పాండెంట్ గంగరాజు, ఇన్‌చార్జి విజయకుమారి, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

(బోడుప్పల్ మున్సిపల్ వాట్సప్ గ్రూప్)

శ్రీనివాస్ గౌడ్ బర్త్‌డే..



ఓల్డ్ మల్లాపూర్‌కు చెందిన సామాజిక వేత్త నెలుట్ల శ్రీనివాస్‌గౌడ్ (లంబూ) జన్మదిన వేడుకలు ఓల్డ్ మల్లాపూర్‌లో ఘనంగా జరుపుకున్నారు. వేడుకల్లో శ్రీకాంత్‌గౌడ్ ఉన్నారు.

(మల్లాపూర్ వాట్సప్ గ్రూప్)

ప్రతీక్ యాదవ్ బర్త్‌డే..



బోడుప్పల్‌కు చెందిన జడిగె మహేందర్‌యాదవ్, స్వాతి యాదవ్ కుమారుడు ప్రతీక్ యాదవ్ 8వ బర్త్‌డే వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి.

(బోడుప్పల్ మున్సిపల్ వాట్సప్ గ్రూప్)